RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బుర్ర వెంకన్న | కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 106 | శుక్రవారం , ఆగష్టు 01 , 2025 , | పేజీలు -20 | వెల : 5/-

# సుంకాలు గమనిస్తున్నాం : భారత్

**న్యూఢిల్లీ,:** అమెరికా సుంకాలపై భారత్ స్పందించింది. అమెరికా విధించిన సుంకాల ప్రభావం ఏ మేరకు ఉంటుందనేదానిపై అధ్యయనం చేస్తున్నట్లు తెలిపింది. ఈ వ్యవహారంలో జాతీయ ప్రయో జనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. రైతులు, వ్యాపారవేత్తలతోపాటు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్రం చెప్పుకొచ్చింది.కొద్దిసేపటికే పాకిస్థాన్‌తో..భారత్‌పై సుంకాలు విధించిన కాసేపటికే డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్‌కు శత్రుదేశామైన పాకిస్థాన్‌తో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ట్రంప్ ప్రకటించారు. పాక్‌లో భారీ చమురు నిల్వల అభివృద్ధికి ఒప్పందం కుదిరినట్టు ప్రకటనలో చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో పాకిస్థాన్ నుంచి కూడా భారత దేశం చమురును కొనుకునే అవకాశం ఉంటుందని ట్రంప్ అభిప్రాయం వ్యక్తం చేశారు.భారత్‌పై మరోసారి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వక్రబుద్ధి





ప్రదర్శించారు. భారత్‌పై 25 శాతం సుంకాలు విధింస్తూ.. ఉత్తర్వులు జారీ చేసిన ట్రంప్ భారత్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. రష్యా నుంచి భారత్ భారీగా ఆయుధాలు కొనుగోలు చేసిందని ఆరోపించారు. ఇరాన్ చమురు ఉత్పత్తులను భారత కంపెనీలు మార్కెటింగ్ చేస్తున్నాయని తెలిపారు.రష్యాతో భారత్ ఏ వ్యాపారం చేసుకున్నా తమకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌పై దాడులు ఆపాలని రష్యాకు అన్ని దేశాలు చెబుతుంటే.. యుద్ధ సమయంలో కూడా భారత్, చైనా మాత్రం రష్యా నుంచి చమురు కొంటున్నాయని విమర్శించారు. భారత్‌పై ప్రకటించిన 25 శాతం సుంకాలు రేపటి(ఆగస్టు 1) నుంచి అమల్లోకి రానున్నాయి అని ట్రూత్ సోషల్ వేదికగా డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

# సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

## న్యాయమూర్తికి కృతజ్ఞతలు : కేటీఆర్

**హైదరాబాద్ :** తెలంగాణలో పార్టీ మారిన ఎమెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్‌ఎస్ పార్టీ స్వాగతిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.ఈ దేశం యొక్క ప్రజాస్వామ్య నిర్మాణం హానికరమైన పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్టం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ రద్దు చేయాలని తన పంచ న్యాయ్‌లో వాదించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. గౌరవనీయులైన స్పీకర్ పదవిని మీరు, మీ పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి



ఉపయోగించుకోరని నేను ఆశిస్తున్నాను. ఈ 10 మంది ఎమ్మెల్యేలు అక్రమంగా కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రతిరోజూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంగీకరించడానికి పెద్దగా పరిశోధన అవసరం లేదు అని కేటీఆర్ తెలిపారు.లీగల్ టీమ్స్, బీఆర్‌ఎస్ సైనికులకు ధన్యవాదాలుకష్టకాలంలో మాకు అండగా నిలిచిన లీగల్ టీమ్స్, బీఆర్‌ఎస్ సైనికులకు ధన్యవాదాలు. నేను అర్థం చేసుకున్నట్లుగా, 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు మాకు మూడు నెలల సమయం ఉంది. పనిలోకి వెళదాం బాయ్స్! అని కేటీఆర్ పిలుపునిచ్చారు. సత్యమేవ జయతే.. జై కేసీఆర్! జై తెలంగాణ! అని కేటీఆర్ నినదించారు.

# భారత ఆర్థిక వ్యవస్థ

## క్షీణించిందని మోదీ, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసు రాహుల్ గాంధీ విమర్శలు

**న్యూఢిల్లీ,:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 25శాతం సుంకాలు విధించడంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై మండిపడ్డారు. ట్రంప్ 30-32 సార్లు కాల్పుల విరమణపై ప్రకటన చేరశారని.. ఐదు భారతీయ జెట్ విమానాలు కూలిపోయాయని వ్యాఖ్యానించార న్నారు. ట్రంప్ తాజాగా సుంకాలు విధిస్తామని చెబుతున్నారని.. అయినా ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు సమాధానం చెప్పలేకపోతు న్నారని ప్రశ్నించారు. దీని వెనుక అసలు కార ణాలు ఏంటీ? ఆయనపై ఎవరి నియంత్రణ ఉంది? విదేశాంత మంత్రి ప్రసంగాలు చేస్తూ.. దేశ విదేశాంగ విధానం ఆకట్టుకుంటుందని చెబుతున్నారని విమర్శించారు. ఓ వైపు అమెరికా.. మరో వైపు చైనా వెంట పడుతోందని.. ప్రతినిధి బృందాలను పంపినా ఓ దేశం పాకిస్తాన్ వైఖరిని ఖండించలేదన్నారు .దేశాన్ని ఎలా పరిపాలిస్తున్నారంటూ నిలదీశారు. పూర్తిగా గందరగోళ పరిస్థితి ఉందని.. మోదీ తన ప్రసంగంలో చైనా, ట్రంప్ పేర్లను



ప్రస్తావించలేదని.. పాకిస్తాన్ సైనిక అధిపతితో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భోజనం చేస్తున్నారని.. తాము గొప్ప విజయం సాధించామని ప్రధాని చెబుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించిందని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు నిజమేనని రాహుల్ గాంధీ అన్నారు. ఈ విషయం ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈ విషయం తెలుసునన్నారు. ఈ విషయంలో ట్రంప్ వాస్తవాలు చెప్పినందుకు సంతోషంగా ఉందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తుందని ప్రపంచమంతా తెలుసునని.. అదానీకి సహాయం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందన్నారు. మోదీ ఒకే వ్యక్తి పని చేస్తారని.. ఆ వ్యక్తి అదానీ మాత్రమేనన్నారు.

## ఆగస్టు 3న నీట్ పీజీ ప్రవేశ పరీక్ష 10 గంటలకు అడ్మిట్ కార్డులు విడుదల





**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీల్లో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు నీట్ పీజీ 2025 పరీక్ష ఆగస్టు 3న జరుగనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఇప్పటికే పూర్తిచేసింది. వచ్చే ఆదివారం (ఆగస్టు 3న) ఉదయం 9 నుంచి 12.30 గంటల వరకు పరీక్షను నిర్వహించనుంది. అయితే పరీక్షకు 4 రోజుల ముందు అంటే జూలై 31న అడ్మిట్ కార్డులను ఎన్‌బీఈఎంఎస్ విడుదల చేయనుంది.

# సిగాచీ' ఘటనపై

## హైకోర్టులో పిటిషన్ తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్ :** సిగాచీ పరిశ్రమలో పేలుడు ఘటనపై హైకో ర్టులో పిల్ దాఖలైంది. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు.. పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. సిగాచీ పరిశ్రమ ప్రమాదంపై పిల్ దాఖలు చేసిన కే బాబు అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు లేకపోవడంతో పేలుడు కారణమని పిటిషనర్ ఆరోపించారు. పేలుడు కారణంగా చనిపోయిన వారిలో ఇంకా ఎనిమిది మంది ఆచూకీ ఇప్పటి వరకు దొరకలేదని ధర్మాసనానికి పిటిషన్ తెలిపారు. బాధితులకు పరిహారం ప్రకటించినా ఇంకా చెల్లించలేదని పిటిషనర్ న్యాయవాది తెలిపారు. సిగాచీ పరిశ్రమ యజమానిని ఇప్పటి వరకు అరెస్టు చేయలేదని, ప్రమాదంపై ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను బయట పెట్టాలన్న న్యాయవాది కోర్టును కోరారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలోని పాశమైలారం వద్ద ఉన్న సిగాచీ ఫ్యాక్టరీలో గత నెల 30న ఉదయం సమయంలో పేలుడు సంభవించింది. ప్రమాదం జరిగిన సమయంలో 143 మంది కార్మికులు ఫ్యాక్టరీలో ఉన్నారు. ఇందులో 61



మంది కార్మికులు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. మరో 40 మంది కార్మికులు మరణించినట్లుగా కంపెనీ ప్రకటించింది. ఎనిమిది మంది మృతదేహాలు ఇప్పటి వరకు ఆచూకీ దొరకలేదు. ప్రమాదంలో 30 మందికిపైగా కార్మికులు గాయపడ్డట్లుగా కంపెనీ తెలిపింది. మృతుల కుటుంబాలకు కంపెనీ రూ.కోటి పరిహారం ప్రకటించింది. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని.. గాయపడ్డ కార్మికులకు వైద్యం అందజేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పటి వరకు ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయపడిన వారికి న్యాయం జరగలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రూ.కోటి పరిహారం విషయంలో స్పష్టత లేదంటూ పిటిషనర్ తెలిపారు. పేలుడు ఘటనపై కేసు విచారణ వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేయాలని ఆయన పిటిషనర్‌ను కోరారు.

# సీఎం రేవంత్ కు బిగ్ రిలీఫ్

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి కి భారీ ఊరట లభించింది. ఆయనపై ఉన్న రెండు కేసుల ను ప్రజాప్రతినిధుల కోర్టు కొట్టివేసిం ది. నల్గొండ 2 టౌన్ పోలీస్ స్టేషన్, కొడప ల్లిపీఎస్‌లో నమోదైన కేసులను కొట్టివేస్తూ తీర్పు నిచ్చింది. రేవంత్ రెడ్డి టీపీసీసీ చీఫ్ గా ఉన్న సమయంలో ఆయనపై రెండు కేసులు నమో దయ్యాయి.2021లో కాంగ్రెస్ చేపట్టిన ఆం దోళనలు, నిరసనల సమయంలో ఈ కేసులు నమోదు చేశారు. ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేస్తూ ర్యాలీలు నిర్వహించగా.. ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించారని, అనుమ తులు లేకుండా బహిరంగ సభలు నిర్వహిం చారని ఫిర్యాదులు అందాయి. ఈ కేసుకు సంబంధించి ఈ నెల 26న నాంపల్లి ప్రజాప్రతి



నిధుల కోర్టులో సీఎం రేవంత్ నేరుగా విచారణకు హాజరయ్యారు. ప్రభుత్వ వాదనలతో పాటు రేవంత్ తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం కోర్టు కేసును 31వ తేదీకి వాయిదా వేయగా తగిన ఆధారాలు రెండు కేసులను న్యాయస్థానం కొట్టివేసింది.

# ట్రంప్ ఒత్తిడికి

## భారత ప్రభుత్వం తలొగ్గద్దు : శశిథరూర్

**న్యూఢిల్లీ, :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య ఒత్తిడికి భారత ప్రభుత్వం తలొగ్గకూడదని కాం గ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్ అన్నారు. ట్రంప్ ఇటీవల అమెరికా దిగుమతులపై 25 శాతం సుంకాలు విధించడంతో పాటు అదనంగా జరిమానాలు కూడా విధించనున్నట్లు ప్రకటి ంచారు. ఈ అంశంపై శశిథరూర్ స్పందిం చారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు కొనసాగుతున్న సమయంలో అమెరికా నుంచి ఇలాంటి ప్రకటనలు సరైంది కాదని అభిప్రాయపడ్డారు. భారత దేశం నుంచి చేసే ఎగుమతులకు అమెరికా అత్యంత ముఖ్యమైన మార్కెట్‌గా ఉన్నట్లు గుర్తుచేశారు. గతంలో భారతదేశం 87 90 బిలియన్ డాలర్ల మేర ఎగుమతులను అమెరికాకు పంపిందని వివరించారు. ట్రంప్, రష్యా నుండి దిగుమతులు చేసే విషయంలో కూడా సుంకాలు విధిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇలాంటి చర్యలు వాణిజ్య చర్చల భాగంగా హెచ్చ రికలుగా ఉండవచ్చని ఆయన అభిప్రాయ పడ్డారు. ఎగుమతులపై విధించబడే టారిఫ్‌లు భారత్‌కు నష్టం కలిగిస్తాయని, తద్వారా మన జీడీపీపై కూడా ప్రతికూల ప్రభావం పడొచ్చని శశిథరూర్ చెప్పారు.



అమెరికా డిమాండ్లపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డిమాండ్లను ప్రతిఘటించే హక్కు భారత్‌కు ఉన్నదని, తమ జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవాలని అన్నారు. వీరి ఒత్తిడికి మన దేశం తలొగ్గడం, మన జీవనోపాధిని పణంగా పెట్టడం తప్పని చెప్పడం ద్వారా, భారత్ తన స్వతంత్ర వాణిజ్య విధానాన్ని అనుసరించాల న్నారు. ట్రంప్ టారిఫ్‌ల విషయంలో, భారత్ ప్రభుత్వ విధానంపై నమ్మకం ఉంచినట్లు శశిథరూర్ చెప్పారు. భవిష్యత్తులో ఈ విషయం చర్చల ఆధారంగా క్లారిటీ వస్తుందని, అమెరికా ఒత్తిడికి భారతదేశం తలొగ్గకుండా సరైన మార్గాన్నిఎంచుకోవాలని ఆయన సూచించారు.

# మూడు నెలల్లో నిర్ణయం తీసుకోండి

## - ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్‌కు సుప్రీంకోర్టు ఆదేశం

**హైదరాబాద్ :** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరిం చింది. తీర్పు వచ్చిన మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించి ంది. అంతకు మించి సమయం తీసుకోవద్దని సుప్రీం సూచిం చింది. అలాగే న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని కోర్టు తోసిపుచ్చింది. 'ఆపరేషన్ సక్సెస్ - పేషెంట్ డెడ్' అన్న సూత్రం వర్తించకూడదని పేర్కొంది. ఈ వ్యవహారంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. పార్టీ మారుతున్న ఎమ్మెల్యేల పట్ల పార్లమెంట్ చట్టం తీసుకురావాలని సుప్రీంకోర్టు అభిప్రాయప డింది.బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీల పిటిషన్లు : బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ బీఆర్‌ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద, జి.జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్ పిటిషన్లు దాఖలు చేశారు. బీజేపీ శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు వేశారు.ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణ జరిగాయి. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం



అన్నిపక్షాల వాదనలు విన్న అనంతరం ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం. సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం గురువారం తీర్పు వెలువడింది. స్పందించిన స్పీకర్ : అత్యున్నత న్యాయస్థానం తీర్పుపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పందించారు. తీర్పు కాపీ అందిన తర్వాత న్యాయ నిపుణులతో చర్చించి ముందుకెళ్లనున్నట్లు వెల్లడించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు ఇప్పటికే నోటీసులు ఇచ్చామని, వివరణ ఇచ్చేందుకు ఎమ్మెల్యేలు సమయం కోరినట్లు స్పీకర్ ప్రసాద్ కుమార్ వివరించారు. రాష్ట్రపతిని, స్పీకర్లను కోర్టులు ప్రశ్నించలేవని మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఇటీవల వ్యాఖ్యానించారని గడ్డం ప్రసాద్ కుమార్ ప్రస్తావించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ తెలిపారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం

## ఎలక్టోరల్ కాలేజ్ సిద్ధం : కేంద్ర ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ, :** ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజ్ ప్రిపరేషన్ పూర్తయ్యిందని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టింది. ఎలక్టోరల్ కాలేజ్ జాబితాలో రాజ్యసభ లోక్‌సభ సభ్యుల స్థానాలు.. వారివారి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆల్ఫబెటికల్ ఆర్డర్‌లో ఉంటాయని ఈసీ తెలిపింది.ఉపరాష్ట్రపతి ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనుంది. అదేరోజు నుంచి ఈసీ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేయబోయే కౌంటర్‌లో ఎలక్టోరల్ కాలేజ్‌కు సంబంధించిన జాబితా కొనుగోలుకు అందుబాటులో ఉంటుంది. ఈ విషయాన్ని ఈసీ తన పోస్టులో వెల్లడించింది

# ఉపరాష్ట్రపతి ఎన్నిక

## ఎలక్టోరల్ కాలేజీ జాబితా ఖరారు- త్వరలోనే ప్రకటన

**న్యూఢిల్లీ,:** జగ్‌దీప్ ధనఖడ్ అనూహ్య రాజీనామా తర్వాత ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన ఎలకో ్టరల్ కాలేజీ జాబితా ఖరారైనట్టు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. లోక్‌సభ, రాజ్యసభకు ఎన్నికైన సభ్యులతో పాటు నామినేటెడ్ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటుందని తెలిపింది. త్వరలోనే ఎలక్టోరల్ కాలేజీ జాబితా ప్రకటిస్తామని ఎన్నికల సంఘం వెల్ ్లడించింది.నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో ఎలక్టోరల్ కాలేజీ జాబితా కొనుగోలుకు అందుబాటులో ఉంటుందని ఈసీ పేర్కొంది. ఇది త్వరలో ప్రకటించే అవకాశం ఉందని



తెలిపింది. ధన్?ఖడ్ తన పదవీ కాలం ముగియడానికి రెండు సంవత్సరాల కంటే ముందు జులై 21న ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఆయన పదవీకాలం 2027 ఆగస్టు 10న ముగియనుంది.

### మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా రాహుల్‌కు

# హరీశ్‌రావు సూటి ప్రశ్న

**హైదరాబాద్ :** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశి ంచిన సంగతి తెలిసిందే.ఈ అంశాన్ని హరీశ్ రావు ప్రస్తావిస్తూ.. మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. మీ తండ్రి దివంగత రాజీవ్ గాంధీ 52వ రాజ్యంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌ను మీరు కోరుతారా..? అని ప్రశ్నించారు. లేదా రాజ్యాంగాన్ని చేతిలో మోసుకెళ్లడం కేవలం ఎన్నికల మోసమా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు నిలదీశారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కాలనీలలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.అనంతరం పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాలు, వేడుకలు, బోనాల ఉత్సవాలలో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## .స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కేంద్ర బృందం సందర్శన



**తెలంగాణ పత్రిక దమ్మపేట, జూలై 31 :** స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే %-% 2025 లో భాగంగా దమ్మపేట మండలం, నాగుపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఎం.రేవతి ఆధ్వర్యంలో కేంద్ర బృందం సందర్శించారు. గ్రామాల స్వచ్ఛత మెరుగుపరిచేందుకు ఈ సర్వే చేపట్టనున్నట్లు బృందం సభ్యులు తెలియజేశారు. మరుగుదొడ్ల వినియోగం, విద్యార్థులు చేతుల పరిశుభ్రత పాటించటం, ఇంకుడు గుంతల నిర్మాణం, తడి చెత్త - పొడి చెత్త వేరు ఎలా చేయడం, స్కూలు పరిసరాలు పరిశుభ్రత గురించి, గ్రామపంచాయతీ ట్రాక్టర్ ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చెత్తను సేకరిస్తున్న తీరు, కంపోస్ట్ ఎరువు తడి చెత్తను పొరల వారిగా ఇంకుడు గుంతలో వేసి కూరగాయల చెత్తను, కోడిగుడ్ల పెంకులను, పేడను ఏర్పాటు చేసి కంపోస్ట్ తయారు చేసే విధానం మొదలగు అంశాలను ప్రధానోపాధ్యాయురాలు బజ్జూరి సరళ ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల యందు గల స్వచ్ఛత, పచ్చదనం, ఇంకుడు గుంతల నిర్వహణను చూసిన కేంద్ర బృందం సభ్యురాలు ఎం.రేవతి పాఠశాల సిబ్బందిని మెచ్చుకోవడం జరిగింది.

## రాయికల్ దొంగల బీభత్సం

**రాయికల్ జూలై 31(తెలంగాణ పత్రిక ):**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో బుధవారం రాత్రి చోరీ ఘటన కలకలం రేపింది. పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు సమీపంలో నివాసం ఉండే మోర శంకర్ బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో సహా మండలంలోని కిష్టంపేట గ్రామానికి ఓ శుభకార్యానికి వెళ్లారు.రాత్రి ఒంటి గంట సమయంలో తిరిగి ఇంటికి వచ్చిన శంకర్, తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించి, తక్షణమే పోలీసులకు సమాచారం అందించారు. ఇంటిలో సుమారు తులంనర బంగారు నెక్లెస్, రూ.4 లక్షల నగదు దొంగలు అపహరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న సీఐ సుధాకర్ , ఎస్ఐ సుధీర్ రావు సంఘటనాస్థలానికి చేరుకుని డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం సహాయంతో విచారణ ప్రారంభించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు వెల్లడించారు. పట్టణంలోని ప్రజల్లో భయాందోళన సృష్టించిన ఈ చోరీపై అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సిపిఐ పార్టీ నుండి కిన్నెర మల్లవ్వ సస్పెండ్



**సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.**

**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 31:**
కరీంనగర్ నగరంలోని పద్మ నగర్ కు చెందిన కిన్నెర మల్లవ్వ ను సంవత్సరం పాటు సిపిఐ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో బుధవారం రోజున పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథులుగా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామిలు హాజరైనారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా ఆహ్వానిత కార్యవర్గ సభ్యురాలుగా, భారత జాతీయ మహిళా సమాఖ్య. ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ.జిల్లా అధ్యక్షురాలుగా పనిచేస్తున్న కిన్నెర మల్లవ్వ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి,పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుందనే ఆరోపణలు రావడంతో విచారణ కమిటీ వేయడం జరిగిందని,కమిటీ విచారణ చేసి జిల్లా పార్టీకి అందించడంతో రిపోర్ట్ ను కార్యవర్గ సమావేశంలో చర్చించి సభ్యుల ఏకాభిప్రాయం మేరకు మల్లవ్వ ను సంవత్సరం పాటు సిపిఐ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటి నుండి పార్టీ కార్యకర్తలు,నాయకులు మల్లవ్వ ను పార్టీ నాయకురాలిగా గుర్తించ వద్దని పార్టీ శ్రేణులకు శ్రీనివాస్ సూచించారు.

## సాయి ఎక్స్ లెంట్ ఆధ్వర్యంలో నవోదయ శిక్షణ



**నవోదయ శిక్షణ ఇంచార్జ్ గా**

**ఎస్,అశోక్ కుమార్ నియామకం**

**కొత్తగూడెం ఆర్ సి జూలై 31 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.జూలూరుపాడు మండల కేంద్రంలో ఉన్న సాయి ఎక్సలెంట్ స్కూల్ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నవోదయ ఎంట్రెన్స్ పరీక్షకు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్కూలు నవోదయ శిక్షణ ఇంచార్జ్ ఎస్. అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-2026 విద్య సంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయి ఎక్సలెంట్ స్కూల్లో శిక్షణ ఇచ్చేందుకు మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. గతంలో సాయి ఎక్స్ లెంట్ స్కూల్ శిక్షణ ద్వారా 2024-2025 విద్యా సంవత్సరంలో ఆరుగురు విద్యార్థులు నవోదయ సీటు సాధించడం జరిగిందని, ఇంకా సీట్లు సాధించేందుకు అదే స్ఫూర్తితో శిక్షణ ఇస్తున్నట్లు ఆయన వివరించారు. విద్యార్థులను నవోదయ పాఠశాలలకు పంపి ఎన్నో విజయాలు సాధించామని అన్నారు. నవోదయలో ఆరవ తరగతి పరీక్షల ప్రవేశానికై పరీక్షలో పాల్గొనే విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఆన్లైన్ దరఖాస్తు ఆఖరి తేదీ : 13-08-2013 అని 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. నవోదయ ఎంట్రన్స్ పరీక్ష తేదీ :13-12-2025 న ఉంటుందని తెలిపారు. ది:02-08-2025వ తేదీ నుంచి విద్యార్థులకు సాయి ఎక్స్ లెంట్ స్కూల్లో నవోదయ శిక్షణ క్లాసులు ప్రారంభమవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రవేశ పరీక్షల్లో సీట్లు సాధించిన వారికి కార్పొరేట్ స్థాయిలో విద్య ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం సాయి ఎక్సలెంట్ స్కూల్ 9441700094, 9440296832 కు కాల్ చేసి మరిన్ని వివరాలను తెలుసుకోవచ్చు అన్నారు.

## పర్మిషన్స్ లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాల

**శ్రీచైతన్య పాఠశాల కాదు... కేవలం ట్యూషన్ సెంటర్ మాత్రమే.**
**పాఠశాల ఇంచార్జ్ అశ్విని వివరణ.**
**పర్మిషన్స్ ఇవ్వని డిఇఓ**
**గందరగోళంలో విద్యార్థులు,తల్లితండ్రులు**
**ఏదో ఒక నిర్ణయం తీసుకొని స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్**
**విద్యార్థి సంఘాలు టి ఎన్ ఎస్ ఎఫ్, పి డి ఎస్ యు (ఎస్), టి ఎస్ పి**






**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 31.** బాన్సువాడ పట్టణంలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థను రద్దు చేయాలి. ఈ సందర్భంగా పిడిఎస్యు (ఎస్ ), జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్ మాట్లాడుతూ.. విద్యాశాఖ నుండి అనుమతులు పొందకుండా బాన్సువాడలో శ్రీ చైతన్య పాఠశాల నడిపిస్తుండడంతో.....ఈరోజు విద్యార్థి సంఘాల తరుపున పాఠశాలకి వెళ్లి ధర్నా చేయడం జరిగింది..ఇదే సందర్భంలో పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయురాలకు ప్రశ్నించగా ఇది శ్రీచైతన్య పాఠశాల కాదు కేవలం ట్యూషన్ సెంటర్ అని అర్థరహితమైన సమాధానాలు ఇస్తున్నారు కావున ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా నడుస్తున్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలును తక్షణమే విద్యాశాఖ అధికారులు సీజ్ చేయవలసిందిగా డీఈఓ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరుగుతుంది...!మళ్లీ ఒక్కసారి బ్యాన్స్ వాడాలో విద్యార్థులను, తల్లిదండ్రులను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు శ్రీ చైతన్య విద్యాసంస్థ వారు....! ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలకు పూనుకొని పాఠశాలలను మూసివేయకుంటే....! ఎలాంటి అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాలతో విద్యాశాఖ అధికారులు మమేకమైనరాని అనుకోవాల్సి ఉంటుంది. దీనివల్ల విద్యార్థుల ఒక్క సంవత్సరాకాల భవిష్యత్ వ్యర్థం అవుతుందని ఇది ఇలాగే కొనసాగితే విద్యార్థి సంఘలు విద్యాశాఖ అధికారుల యొక్క కార్యాలయాలను ముట్టడి చేయవలసి ఉంటుందని, ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం... ఈ కార్యక్రమంలో టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు పుట్ట భాస్కర్, టి ఎస్ పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్, పి డి ఎస్ యు ఎస్ బాన్సువాడ డివిజన్ నాయకులు ఎన్. సాయిబాబా, శివకుమార్,. ఫాజల్, అబ్దుల్ హాకిమ్, ప్రశాంత్, నిఖిల్, మేఘనత్, నవీన్ టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు గణేష్, వేణు గౌడ్, టి ఎస్ పి నాయకులు రవీందర్ గౌడ్, మహేష్, జీవన్ లు తదితరులు పాల్గొన్నారు

## సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన అధికారులకు ఘన సత్కారం.

**పదవీ విరమణ పొందిన ఏఆర్ఎస్ఐ జి సంతోష్ రెడ్డి, కానిస్టేబుల్ రాథోడ్ గణపతి**
**కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువా పూలమాలలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి సన్మానం.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**
**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 31 :-**





పోలీసు వ్యవస్థలో సుదీర్ఘకాలం పాటు సేవలందించి గురువారం రోజు పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ స్వయంగా తన కార్యాలయానికి ఆహ్వానించి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువా పూలమాలలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి సన్మానించడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులు సాయుధ దళంలో చురుకుగా విధులు నిర్వర్తిస్తూ అధికారుల మరియు పలువురు ఎస్పీలచే ప్రశంసలు పొందిన ఎఆర్ఎస్ఐ జి సంతోష్ రెడ్డి మరియు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తున్న రాథోడ్ గణపతి లు పదవీ విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం ఇద్దరు అధికారులు కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని కోరుకున్నారు. వీలైనంతవరకు వ్యాయామం చాతనైన పనులు చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉండాలని తెలిపారు. ఎలాంటి సహాయ సహకారాలైన జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. ఇద్దరు అధికారుల వివరాలు జి సంతోష్ రెడ్డి - ఆర్మర్డ్ రిజర్వ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్.1989 బ్యాచ్ లో ఆదిలాబాద్ జిల్లా నందు పోలీసు కానిస్టేబుల్ గా వ్యవస్థలోకి అడుగుపెట్టి బెల్లంపల్లి, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలలో చురుకుగా విధుల నిర్వర్తిస్తూ అధికారుల ప్రశంసలనందుకున్నారు. 2013 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, 2020 సంవత్సరంలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందడం జరిగింది. సాయుధ పోలీసు దళంలో కమ్యూనికేషన్ వ్యవస్థ నందు ఎక్కువ కాలం విధులు నిర్వహించడం జరిగింది. సర్వీసులో తన సేవలను గుర్తించిన అధికారులు సేవా పథకం మరియు ఉత్కృష్ట సేవా పథకాలను అందజేసి గౌరవించింది. 36 సంవత్సరముల పాటు పోలీసు వ్యవస్థలో వివిధ స్థాయిలో వివిధ ప్రాంతాల్లో వివిధ అధికారుల వద్ద విధులు నిర్వర్తించి ఎలాంటి రిమార్కులు లేకుండా ఈరోజు పదవీ విరమణ పొందినందుకు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ఇరువురు అధికారులకు అభినందనలు తెలియజేశారు. రాథోడ్ గణపతి 1989 బ్యాచ్ నందు కానిస్టేబుల్ గా పోలీస్ వ్యవస్థలోకి అడుగుపెట్టి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు అన్ని పోలీస్ స్టేషన్ల నందు విధులు నిర్వర్తించి ఈరోజు పదవి విరమణ పొందడం జరిగింది. ప్రస్తుతం ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు నిధులు నిర్వర్తిస్తున్న రాథోడ్ గణపతి కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానం జరిపి సాదరంగా సాగనంపడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, ఏఆర్ డిఎస్పి కమతం ఇంద్ర వర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సిసి కొండ రాజు, సిబ్బంది వామన్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్‌కు వినతి

**మణుగూరు జులై31, తెలంగాణ పత్రిక.**



మణుగూరు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ కోర్టులో అదనపు కోర్టు ఏర్పాటు అవసరమని కోరుతూ మణుగూరు బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు గోకుల రామారావులను కలసి కోరారు. గురువారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాస్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. మణుగూరు బార్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లోని బార్ కౌన్సిల్ చైర్మన్ తో పాటు కౌన్సిల్ సభ్యులను కలిసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మణుగూరు న్యాయస్థానం పరిధిలో పెరుగుతున్న కేసుల నిబద్ధతను దృష్టిలో ఉంచుకొని అదనపు కోర్టు ఏర్పాటు అవసరం ఉందని బార్ కౌన్సిల్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన బార్ కౌన్సిల్ నాయకులు, సమస్యను త్వరలోనే హైకోర్టు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారన్నారు. జూనియర్ న్యాయవాదుల సమస్యలను తెలపగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నేతలు హామీ ఇచ్చారన్నారు. చైర్మన్ ను మణుగూరు బార్ అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలిపారు. కమిటీకి చైర్మన్ నరసింహారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎస్.వి. రమణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిర్రా రవికుమార్, లైబ్రరీ సెక్రటరీ గురు కృష్ణ, స్పోర్ట్స్ సెక్రటరీ కామసాని వీర మధుసూదన్, కమిటీ సభ్యులు రుద్ర వెంకట్, న్యాయవాదులు అంకం సర్వేశ్వరరావు, వాగబోయిన రమేష్ పాల్గొన్నార

## ఆర్టీసీ సిబ్బంది తమ సేవలను సంతృప్తిగా అందించాలి



**కామారెడ్డి ,జూలై 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
తెలంగాణ ఆర్టీసీ ఎస్సీ ,ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డి డిపో మేనేజర్ కరుణ శ్రీ తో నూతన కమిటీ పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి డి%ఎ%పో మేనేజర్ కరుణా శ్రీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా నూతన కమిటీకి అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ కామారెడ్డి డిపోకు మంచి పేరు ప్రఖ్యాత ఆర్టీసీకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ మధుకర్, రీజినల్ అసిస్టెంట్ సెక్రటరీ మోహన్, రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపాల్, ప్రచార కార్యదర్శి దత్తాద్రి, జిల్లా అధ్యక్షులు మధు, సెక్రటరీ బాలయ్య, ప్రచార కార్యదర్శి లింగం, లీగల్ అడ్వైజర్ ప్రముఖ న్యాయవాది ఆజాద్, సభ్యులు తిరుపతి, మొగులయ్య, రాజమణి, లావణ్య, పద్మ, రాజి, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు.

**ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారీ తనంగా అధికారులు ఉండాలి.**

**సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి.**

**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్30జూలై ( తెలంగాణ పత్రిక** సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని, ప్రజల హక్కును కాపాడటానికి అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారితనంగా వారధిలా నిలువాలని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం ( ఆర్టిఐ ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ప్రధాన కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి, సహ కమిషనర్లు దేశాల భూపాల్ మరియు పి.వి. శ్రీనివాస్ రావు గురువారం జిల్లాకు విచ్చేశారు. జిల్లాకు విచ్చేసిన కమిషనర్లకు ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ పూల మొక్కలు ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం ప్రధాన కమిషనర్ బోరేటి అయోధ్య రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఐ డి ఓ సి కార్యాలయం ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమిషనర్లు మొక్కలు నాటారు. జిల్లాలో సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన నేపథ్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం లో ఆర్.టి.ఐ యాక్ట్ అమలు చేయు విధివిధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్టనిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి మరియు ఇతర కమిషనర్లు పి.వి శ్రీనివాసరావు, దేశాల భూపాల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ మరియు వివిధ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అని అన్నారు. సమాచార హక్కు చట్టం 136 దేశాల్లో అమలు అవుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్టిఐ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం,




అవినీతి నిర్మూలన లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది అన్నారు. ఈ చట్టంలోని సెక్షన్లు, సబ్ సెక్షన్ లపై పౌర సమాచార అధికారులు చదివి సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న 29 ప్రభుత్వ శాఖల్లో 15 శాఖల్లో ఎటువంటి కేసులు లేకపోవడం హర్షించదగ్గ విషయంగా ఆయన పేర్కొన్నారు. 136 దేశాల్లో ఆర్టిఐ యాక్ట్ అమల్లో ఉందన్నారు. ప్రపంచంలోనే భారతదేశం 8వ స్థానంలో ఉందని, రాబోయే రోజుల్లో మొదటి స్థానానికి రావాలని అదేవిధంగా దేశంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబు గారితనం ఎంత అవసరమో పారదర్శకత కూడా అంతే అవసరమని ఆర్టిఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారీతనం మరియు పారదర్శకతకు సార్ధకత చేకూరుతుందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషనర్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషనర్ దగ్గర పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తుల ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రెండు నెలల్లో 30 శాఖల కేసులు పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలు సమాచారం కోసం సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద సిటిజన్ షార్ట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సరైన కారణాలు చూపించకుండా ఆర్టిఐ యాక్ట్ ద్వారా చేసుకున్న దరఖాస్తులను తిరస్కరించకూడదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అధికారులందరూ బాధ్యతగా తీసుకొని త్వరితగతిన తగిన సమాచారం ప్రజలకు అందించాలన్నారు. సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించే విధంగా రాష్ట్రంలో 11 జిల్లాలు ఎంపిక చేసుకుని చట్టంలోని సెక్షన్ల పై పూర్తి అవగాహన కల్పిస్తున్నామన్నారు. దీని ద్వారా ఆర్టిఐ కేసులను త్వరితగతిన పరిష్కరించవచ్చు అన్నారు. అధికారులందరూ ప్రజలకి తగిన సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో 17 శాఖల్లో వచ్చే మార్చి లోపు అన్ని కేసులు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు ఖచ్చితమైన సమాచారం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ. జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించే విధంగా సమావేశాలు మరియు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి పరిస్థితుల్లో నైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా పౌర సమాచార అధికారులకు సమాచార హక్కు చట్టంపై ఉన్న సందేహాలను కమిషనర్లు నివృత్తి చేశారు. జిల్లాకు మొదటి సారిగా విచ్చేసిన సమాచార హక్కు కమిషనర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శాలువా మరియు మెమొంటోతో సత్కరించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవోలు మధు, దామోదర్, అన్ని శాఖల పౌర సమాచార అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాస ప్రవచనాలు ప్రతి శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు అన్నారు పరమ






**తెలంగాణ పత్రిక జూలై 31** జహీరాబాద్ శ్రావణ మాస ప్రవచనాలు ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నెల రోజులు కర్ణాటక రాష్ట్రంలో ఉన్న బసవేశ్వరుని భక్తులు శరణుల పిలిపించి మంచి ప్రవచనాలు చెప్పే వారితో ప్రవచనాలు చెప్పించి విన్నవారికి రోజు అన్న ప్రసాదం కూడా ఏర్పాటు చేయడం గొప్ప విషయమని శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు అన్నారు పరమ పూజ శ్రీ బసవేశ్వర మాతాజీ బసవ ధామ అత్తివేరి కారవార జిల్లా కర్ణాటక రాష్ట్రం గారు మహాత్మా బసవేశ్వరులు విశ్వగురు లో కోట్ల మందిని భక్తి పరవశులుగా చేశారు రాజులు సైతం అతని మార్గాలలో నడిచారు అని చెప్పారు వందల శరణులను తయారు చేశారు 12,000 మంది వేశ్యలను భక్తి మార్గంలో నడిపి పెళ్లిళ్లు చేశారు రోజు లక్ష 96 వేల మంది కి అన్నదానం చేసేవారని బసవ కళ్యాణం కైలాసం అయిందని చెప్పారు కార్యక్రమంలో లింగాయత్ అధ్యక్షులు రాజశేఖర్ ప్రధాన కార్యదర్శి సుభాష్ కమిటీ సభ్యులు లింగాయతులు స్త్రీలు పురుషులు ఎక్కువ పాల్గొన్నారు

## పలు గ్రామాలకు నూతన ఆర్టీసీ బస్సును ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**గొల్లపల్లి జూలై 31తెలంగాణ పత్రిక** గొల్లపల్లి మండలం లోని మల్లన్న పేట్ శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం మల్లన్న పేట శంకర్రావుపేట్ నంది పల్లె వెంగలాపూర్ గ్రామాలకు ఆర్టీసీ బస్సును జండా ఊపి ప్రారంభించారు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమసంతోష్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఈర్నెల రాజేశ్వర్, రంగు శ్రీనివాస్ గౌడ్, మహిళలు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్య అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**40 కోట్ల రూ.. వ్యయంతో నర్సింగ్ కళాశాల భవనానికి భూమి పూజ కార్యక్రమం**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి**

**తెలంగాణ పత్రిక, నల్లగొండ జూలై 31:**
మంచి విద్యనందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో 40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, అందువల్ల విద్యార్థులు బాగా చదువుకోవాలని అన్నారు. ప్రస్తుతం మహిళా ప్రాంగణంలో నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాలలో రెండు రోజుల్లో తాగునీటి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ,నెల రోజుల్లో ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో బాత్రూంలు, ఇతర సౌకర్యాలన్నీ కల్పిస్తామని తెలిపారు. కేరళలో 99.9% అక్షరాస్యత ఉండగా, మన రాష్ట్రంలో 60 శాతం ఉందని , విద్య, నైపుణ్యాలు పెంపొందింపజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీతో పాటు, అన్ని రకాల విద్యా సదుపాయాలు కల్పిస్తున్నదని అన్నారు. నర్సింగ్ విద్యార్థులు చదువు పైన దృష్టి సారించాలని, సెల్ ఫోన్ జోలికి వెళ్ళవద్దని, ప్రజలకు మంచి సేవలు అందించాలని, సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నెల 4 న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కనే 150 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల






పనులకు భూమి పూజ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని, ముఖ్యంగా 20 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మించనున్నదని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో 100 కోట్ల రూపాయలతో భవనాలు నిర్మించామని, ఫ్యాకల్టీ, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎల్ఎల్ఎం, ఎం ఫార్మసీ, కోర్సులు,భవనాలు మంజూరు చేశారని ,2026-27 సంవత్సరంలో అడ్మిషన్లు సైతం ప్రారంభం కానున్నాయని, లా, ఫార్మసీకి మంచి డిమాండ్ ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో విద్యాభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని అంతేకాక గత ప్రభుత్వం తొమ్మిది వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు పెట్టినప్పటికీ గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెల 6000 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నప్పటికీ మంచి విద్యను అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నర్సింగ్ కోర్స్ చాలా ఉత్తమమైనదని, వైద్యరంగంలో నర్సింగ్ అనేది మొదటి అడుగు అని అన్నారు. రోగులు ముందుగా స్టాఫ్ నర్స్ ని సంప్రదిస్తారని, డాక్టర్ కన్నా స్టాఫ్ నర్స్ ముఖ్యమని, రోగి ప్రాణాలు కాపాడటంలో స్టాఫ్ నర్స్ పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో మెడికల్ టూరిజం లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, అందువల్ల నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకోవాలని ,ప్రస్తుతం నిర్మించనున్న నర్సింగ్ కళాశాల భవనంలో స్టాఫ్ క్వార్టర్స్ ను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి తదితరులు ఉన్నారు.

## శ్రీరామ్ నగర్ లో తొట్టెల ఫంక్షన్ కార్యక్రమంలో సొంటిరెడ్డి పున్నారెడ్డి.



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం శ్రీరామ్ నగర్ లో నాని, రంజిత్ ఏర్పాటు చేసిన తొట్టెల ఫంక్షన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాన్ని, సంస్కృతి సంప్రదాయాలను, మహిళల శక్తిని ప్రతిబింబించే పవిత్రమైన పండుగ బోనాల పండుగ అని అన్నారు. ఈ పండుగలో భక్తి, ఉత్సాహం, ఐక్యత, పుణ్యం అన్నీ కలగలసిన పండుగగా ప్రసిద్ధి చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, ఆరోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, శ్రీనివాస్, పవన్ గౌడ్, హర్భజన్ సింగ్, మరలింగ, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# నల్గొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్రానికే ఆదర్శం




**200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నల్గొండ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి ఆగస్టు 4 న భూమి పూజ**

**అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో పాఠశాల నిర్మాణం**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 31:**
నల్గొండ జిల్లా కేంద్రంలోని జివి గూడెం వద్ద 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ఈ నెల 4 న భూమి పూజ నిర్వహించనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండ రెసిడెన్షియల్ పాఠశాలను రాష్ట్రానికే ఆదర్శంగా ఉండేలా నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు. గురువారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నమూనా,నిర్మాణ పనుల పై జిల్లా



కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి సమీక్షించారు. 5 లక్షల 58 వేల అడుగుల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ పాఠశాలలో 9 వసతి గృహాలు, సిబ్బంది క్వార్టర్స్, 3000 మందికి ఒకేసారి భోజనాన్ని వండేలా వంటగది, 1280 మంది ఒకేసారి భోజనం చేసే విధంగా డైనింగ్ హాల్ వంటి వాటితో నిర్మాణాన్ని చేపట్టనున్నారు. అంతేకాక వాలీబాల్, సెటిల్, ఫుట్బాల్ తదితర కోర్టుల నిర్మాణంతో పాటు, ఓపెన్ఎయిర్ థియేటర్, ల్యాబులు, లైబ్రరీ స్టాఫ్ రూములు, క్వార్టర్స్ ను నిర్మించనున్నారు. ఈ విషయాలన్నింటినీ టి జి ఈ డబ్ల్యు ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర మంత్రికి ,జిల్లా కలెక్టర్ కు వివరించారు. 22 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న నల్గొండ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో ,హంగులతో కూడుకొని ఉండాలని మంత్రి తెలిపారు. 4 వ తేదీన నిర్వహించనున్న భూమిపూజ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పాఠశాల మొత్తానికి విద్యుత్ సరఫరా చేసే విధంగా సోలార్ ప్యానళ్ళు ఏర్పాటు చేయాలని, పాఠశాల నిర్మాణానికి అవసరమైన ఇసుక, స్టీల్, సిమెంటు అన్ని ముందే సమకూర్చుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు ,కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు. భవన నిర్మాణాలలో ఏవైనా మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే ముందే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కోరారు .పనులు మొదలుపెట్టిన తర్వాత ఎట్టి పరిస్థితులలో ఆపకుండా నిరంతరం పనులను కొనసాగి ంచి సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి అప్పగించాలని చెప్పారు. పాఠశాల పూర్తి నాణ్యతతో ఉండాలని ,పాఠశాల ఆవరణలో ఎక్కడ వర్షం నీరు, ఇతర నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు . బోధనేతర సిబ్బందికి ముందుగా వసతి సౌకర్యం కల్పించేలా ఉండాలని, ఒక్కసారి విద్యార్థి పాఠశాలలో అడుగుపెట్టిన తర్వాత మళ్లీ బయటికి వెళ్లకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, టీజీ ఈ డబ్ల్యు ఐడిసి డిప్యూటీ ఇంజనీర్ శైలజ, తదితరులు ఈ. సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## ఉట్నూర్ ఐటీడీఏ పిఓ కి స్వర్గీయ కనక లకే రావ్ మాజీ ఐటీడీఏ చైర్మన్ ద్వితీయ వర్ధంతి ఆహ్వాన పత్రిక




**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 31 :-**
ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం లోని తుమ్మ గూడ స్వగ్రామంలో శుక్రవారం ఉదయం 11:30 గంటలకు ద్వితీయ వర్ధంతి కార్యక్రమం కు ఉట్నూర్ ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తాను ఆహ్వానించిన వారు స్వర్గీయ కనక లక్కేరావ్ తనయుడు కనక వెంకటరమణ గోండ్వాణ పంచాయతీ రాజ్ సెంటర్ జిల్లా మెడి మెస్రం దుర్గు, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు గోడం గనేష్, తోటి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మర్సుకోల తిరుపతి ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఉమ్మడి అధ్యక్షులుపుర్క బాపురావ్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పెందోర్ దాదిరావ్, జిల్లా ఉపాధ్యక్షులు మేస్రం మానిక్ రావ్ ,గేడం బారత్ ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక ,సోయం లలితబాయి ఉట్నూర్ డివిజన్ అధ్యక్షులు కనక ప్రభాకర్ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్,కనక గనేష్ , ఇంద్రవెల్లి మండల తుడుందెబ్బ అధ్యక్షులు జుగ్నాక్ భారత్,సోయం మురారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్రకు భారీగా తరలి వెళ్లిన
## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేత్రుత్వంలో రంగారెడ్డి జిల్లా, పరిగి నియోజకవర్గం నుండి వర్ధన్నపేట్ వరకు గురువారం జనహిత పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మరియు మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాదయత్రకి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యువజన నాయకులు , మైనారిటీ నాయకులు కాంగ్రెస్ అభిమానులు భారీఎత్తున తరలి వెళ్లారు.

## మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని ప్రారంభించిన-
## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 31:**



జిల్లా క్లూస్ టీమ్ కి కేటాయించిన నూతన మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో అనంతరం వారు మాట్లాడుతూ ఇక నుంచి నేరం జరిగిన ప్రదేశానికి క్లూస్ టీం త్వరితగతిన చేరుకొని,నేర నమూనాలను సేకరించుటకు నూతన సాంకేతిక టెక్నాలజీతో డి.ఎన్.ఎ.శాంపిల్ కలెక్షన్ కిట్, రక్త నమూనా , సేమన్ కలెక్షన్ కిట్, నార్కోటిక్ డిటెక్షన్ కిట్, పేలుడు పదార్థాల డిటెక్షన్ కిట్, ఎల్.ఈ.డీ. సెర్చ్ లైట్, గ్యాస్ డిటెక్టర్, నేర ఆధారాలను భద్ర పరచి ఫోరెన్సిక్ సేఫ్ డ్రాయింగ్ క్యాబినెట్ లాంటి అన్ని సదుపాయాలు ఈ వాహనంలో కలిగి ఉంటాయని అన్నారు. ఎప్పుడైన హత్యలు,మానభంగాలు, అనుమానస్పద మరణాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు ఈ పరికరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ నేర దర్యాప్తు విషయంలో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు.అన్ని సదుపాయాలు ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనం లో ఉండడం వలన నేర పరిశోధన సులభతరం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్ ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు డిసిఆర్బి సీఐ శ్రీను నాయక్,ఆర్.ఐ లు సూరప్ప నాయుడు,సంతోష్,నరసింహ క్లూస్ టీమ్ ఇంచార్జి ఎస్.ఐ శివ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం

**మెదక్ జిల్లా పత్రిక ప్రకటన 31.07.2025**

**ఎంపీ నిధుల ద్వారా రెండు బోర్లు మోటార్లు మంజూరు చేసిన బండి సంజయ్ కుమార్**

**కృతజ్ఞతలు తెలిపిన మండల బిజెపి నాయకులు**



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 31**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని తాగునీటి సమస్య కోసం ఇటీవల భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి లకు మండల అధ్యక్షులు కోడె రమేష్ తాగునీటి సమస్య గురించి తెలుపగా వెంటనే స్పందించి పట్టణ కేంద్రానికి ఎంపీ నిధుల నుండి రెండు బోర్ల తోపాటు మోటార్లను అనుమతి ఇచ్చారు గురువారం రోజున భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని బీసీ డబుల్ బెడ్ రూమ్ వద్ద ఒక బోరును పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద గల గ్రామపంచాయతీ ట్యాంకు వద్ద రెండవ బోరును వేయడం జరిగింది రెండు బోర్లను మోటార్లను అందించారు మండలానికి మరిన్ని అభివృద్ధి నిధులు కేటాయిస్తానని సంజయ్ కుమార్ తెలియజేశారని మండల అధ్యక్షులు కోడె రమేష్ తెలిపారు పట్టణ కేంద్రంలోని ప్రజల దాహార్తిని తీర్చినందున భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున గ్రామ ప్రజల తరపున పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, గడ్డమీది ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విగ్నేష్ గౌడ్, కోశాధికారి నాగరాజు గౌడ్, ఉపాధ్యక్షులు నర్సింలు, సీనియర్ నాయకులు గంట అశోక్, పత్తి స్వామి, లక్ష్మీపురం రాజుగౌడ్, డాక్టర్ సత్యనారాయణ, దేవేందర్ యాదవ్,కృష్ణ కాంత్ యాదవ్, పుల్యానాయక్, నర్సింలు, రాజిరెడ్డి, బాలరాజు, నరేష్, నవీన్, రాజు, నరేష్, మంద శ్రీనివాస్, రొడ్డ రాజు తోపాటు నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## దమ్మపేట మండలం లో పలు ప్రైవేట్
## కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**తెలంగాణ పత్రిక దమ్మపేట , జులై 31:**



మల్కారం మరియు లచ్చాపురం పరిసర ప్రాంతాల ప్రజలకు వైద్య పరీక్షల నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరాన్ని తీరుస్తూ, అన్ని ఆధునిక సదుపాయాలతో కూడిన శ్రీ హను కంప్యూటరైజ్డ్ డయాగ్నోస్టిక్స్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. మల్కారం - లచ్చాపురం మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ నూతన డయాగ్నోస్టిక్స్ సెంటర్ ను అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ తమ చేతుల మీదుగా ప్రారంభించి ప్రొప్రైటర్ రావూరి వంశీ కృష్ణ, నల్లాంటి సాయికుమార్ లకు శు భాకాంక్షలు తెలిపారు. గ్రామీణప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం మందలపల్లి గ్రామంలో దారా రంగారావు మనవడు మేఘన బాబు అనారోగ్యంతో మరణించగా వారి భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంకంపాలెం గ్రామంలో బైట కన్నమ్మ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ దమ్మపేట మండల అధ్యక్షులు కాకా రమేష్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు సొంగ ఏసుమణి, మండల నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఇళ్లల్లో పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన

**పూర్తి చేయాలిలి**
**మౌలిక సౌకర్యాలన్నీ కల్పించాలి..**
**విధుల్లో అధికారులు**
**అలసత్వం వహించవద్దు..**
**పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి..**
**డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను**
**అన్ని హంగులతో రెడీ చేయండి..**
**ఇందుకు తగిన సహకారం అందిస్తాం..**
**అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి..**





**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..**

**తెలంగాణ పత్రిక కరీంనగర్ జులై 31 :**

అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తో కలిసి చింతకుంట డబుల్ బెడ్రూం ఇళ్ల పరిశీలనకొత్తపల్లి మండలం చింతకుంట లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు.. అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. వాటిని అన్ని విధాలుగా రెడీ చేయాలని పేర్కొన్నారు. గురువారం కొత్తపల్లి మండలం చింతకుంటలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఇందుకు గల కారణాలపై ఆరా తీశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇంకా ఏమేమి పనులు పెండింగ్లో ఉన్నాయని వాకబు చేశారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వాటికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే పూర్తి చేయాలనీ, డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లకు అన్ని హంగులు కల్పించి రెడీ చేయాలని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ లకు ఎక్కడా ఏమి అవసరం ఉన్నా వాటి పనులు చేపట్టాలనీ, ఇందులో ఉదాసీనంగా ఉండవద్దని అధికారులకు సూచించారు. ఇందుకు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి అధికారులకు అందించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దాదాపు 660 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందనీ, ఇందులో పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఏర్పాటు చేయని చోట తలుపులు..ఫ్లోరింగ్ నిర్మాణం.. విద్యుత్ వైరింగ్.. గ్రిల్స్ ఏర్పాటు చేయాలనీ, ఇంకేమైనా పనులు ఉన్నా వాటిని చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పనులకు సంబంధించిన అంశంపై తాము సహకరిస్తామనీ, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సకల వసతులు కల్పించి, అన్ని హంగులతో రెడీ చేయాలని ఆదేశించారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన పనులపై మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పనులు పెండింగ్లో పెట్టడానికి గల కారణాలు.. ఏమేం పనులు చేపట్టాలి.. ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుంది. ఎంత నిధుల అవసరమవుతాయి.. అనే అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను అధి కారులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దనీ, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలనీ అలసత్వం వహించవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్. ఆర్ అండ్ బి ఈఈ నరసింహా చారి పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని
## కాపాడుకుంటూ గడపాలి : జిల్లా ఎస్పీ. శ్రీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

**శాలువా, పూలమాలతో సత్కరించి సాదరంగా సాగనంపిన జిల్లా ఎస్పీ. . శ్రీనివాస రావు ఐపీఎస్ .**






**తెలంగాణ పత్రిక**/కుల్చారం/సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఎసై. శ్రీ. మహ్మద్ గౌస్ గారిని జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన్నారు.మొదటగా మహ్మద్ గౌస్ గారిని జిల్లా ఎస్పీ గారు పూలమాల శాలువా తో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1983వ సంవత్సరంలో మహ్మద్ గౌస్ గారు పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి 42 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించారు.మహ్మద్ గౌస్ గారు 2014లో ఎసై గా ప్రమోషన్ పొందడం జరిగింది.ఉమ్మడి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లో %ంప్త్రశీ% గా బాధ్యత్తులు నిర్వహించడం జరిగింది. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవాలాంధించి ప్రజల మన్ననలను పొందరు. ఈరోజు ఎసై గా పదవి విరమణ పొందడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం జరిగింది.ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి సేవ, ఉత్తమ సేవా పథకాలతో గౌరవించింది. ఎస్సై శ్రీ. మహ్మద్ గౌస్ ని చివరగా జిల్లా ఎస్పీ మరియు సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్ మహేందర్ గారు మరియు మెదక్ డియస్పి శ్రీ. ప్రసన్న కుమార్ గారు మరియు తూప్రాన్ డియస్పి శ్రీ నరేందర్ గౌడ్ గారు మరియు సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్ గారు మరియు ఏ ఆర్ డియస్పి రంగా నాయక్ గారు మరియు జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్ సస్పెన్షన్

**- గంగాధర సిడిపిఓకు షోకాజ్ నోటీస్ జారీ**

**తెలంగాణ పత్రిక చొప్పదండి నియోజకవర్గం జులై 31**

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. గంగాధర సిడిపిఓ నర్సింగారాణికి షోకాజ్ నోటీస్ ఇచ్చారు. ఈనెల 30వ తేదీ బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చొప్పదండి మండలం రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా నిరుపయోగంగా ఉన్న అంగన్వాడీ కేంద్రం గదిలో ఆట వస్తువులు ఉంచి తాళం వేయడం, పిల్లలు ఉపయోగించే వాష్ రూములకు అంగన్వాడీ పనివేళల్లో తాళం వేసి ఉంచడం, పిల్లల హాజరు తక్కువగా నమోదవడం, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి కారణాలవల్ల రుక్మాపూర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న వి. స్వరూపను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించాల్సిన సూపర్వైజర్ కే.శశికుమారిని విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, పర్యవేక్షణ లోపం కారణంగా సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. అదేవిధంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ లోపం కారణంగా గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ నర్సింగారాణికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే, పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అంగన్వాడీ టీచర్లు, పర్యవేక్షకులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

## విద్యార్థులకు వినికిడి పరికరాలను అందించిన జిల్లా వైద్య
## ఆరోగ్య శాఖాధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి

**ఎద్దపల్లి, ప్రతినిధి జూలై 31 ( తెలంగాణ పత్రిక )** ప్రా థ  మి క విద్యను అభ్యసించుచున్న 10 మంది వినికిడి లోపం గల విద్యార్థులకు వినికిడి పరికరాలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి అందచేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్,కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమము లో ఆరోగ్య శాఖ గుర్తించిన వినికిడి లోపం గల విద్యార్థులను జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని అలీమ్ కో ట్రస్ట్ నందు వినికిడి పరీక్షలు నిర్వహించి , వినికిడి పరికరాలను అలీమ్ కో ట్రస్ట్ వారు పంపని చేసారని తెలిపారు. తదనంతరం ఆర్.బి.ఎస్.కె. వైద్యాధికారులకు సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి, డా. అన్నా ప్రసన్న కుమారి మాట్లాడుతూ సమయపాలన పాటించాలి, మీ టూర్ షెడ్యూల్డ్ ప్రకారంగా అంగన్ వాడి పాఠశాలలకు వచ్చే తేదిలను నెల రోజుల ముందు వారికి తేలియచేయాలి ఉదయం పాఠశాలలో విద్యార్థులతో సీజనల్ లో వచ్చే వ్యాధుల గురించి వాటి జాగ్రత్తల గురించి అవగాహాన కల్పించాలని, సాయంత్రం వరకు ఉండి హాజరును నమోదు చేయాలన్నారు. పాఠశాలల్లో వంటగదిని పరిశిలించి, పరిశుభ్రత పాటించాలని, వంటగది లో పనిచేసే సిబ్బందికి పరిశుభ్రత పాటించే విదంగా తగు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి వంటగది సమీపంలో ఒక మునగ చెట్టు కరివేపాకు చెట్టును పెంచి వాటి ఆకులను వండే కూరలలో



వేయాలని, దాని వలన పిల్లలలో విటమిన్ %-% ఏ అందుతుందని వంట వండే వారికి తేలియచేయాలన్నారు. గుర్తించబడిన పుట్టుకతో వచ్చే లోపాలు, ఎదుగుదల లోపాలు, విటమిన్ లోపాల వ్యాదులతో బాదపడుతున్న పిల్లలకు ట్రీట్ మెంట్ సమయానుసారంగా ఫాలో అప్ చేసుకోవాలని ఆదేశించారు. డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వేన్షన్ సిబ్బంది కూడా సాయంత్రం వరకు ఉండి రిఫరల్ వచ్చినటువంటి కేసులకు ట్రీట్ మంట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రామ్ అధికారి డా. బి. కిరణ్ కుమార్, ఆర్.బి.ఎస్.కె వైద్యాధికారులు, సిబ్బంది మరియు శ్రీమతి స్వర్ణలత, ఫీల్డ్ రిలేషన్ ఆఫీసర్, జిల్లా సంక్షేమశాఖ తదితరులు పాల్లోన్నారు.

# అనుమతులు ఓ చోట తవ్వకాలు మరోచోట

**- అంతా ఆ వెంకటేశ్వరుడి మాయాజాలం.**
**- అక్రమ మట్టి వ్యాపారంపై ఎక్కువ మక్కువ చూపుతున్న వ్యాపారులు.**

**తెలంగాణ పత్రికబీ జులై 31 ఖమ్మం స్టాపర్/ వైరా:**
మట్టి మాఫియా అడ్డూ అదుపూ లేకుండా కార్యకలాపాలు సాగిస్తోంది. మట్టి అక్రమ తవ్వకాలతో రూ.లక్షల్లో దండుకుంటున్నారు.తల్లాడ,ఏనుకూరు మండల పరిధిలో కొద్ది నెలలుగా మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కొందరు మట్టి వ్యాపారులు అధికారులను, రాజకీయ నాయకులకు దగ్గరగా ఉంటూ తమకు ఎదురే లేదన్న అని తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.మట్టి అక్రమ తవ్వకాల పై పత్రికల్లో కథనాలు వస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు.అక్రమ వ్యాపార సామ్రాజ్యాన్ని ఎవరు ఏమి చేయలేరు అని మట్టి వ్యాపారం మూడు పువ్వులు..ఆరు కాయలుగా సాగుతుండటంతో ఆ వ్యాపారం వైపు ఇటీవల చాలా మంది మక్కువ చూపుతున్నారు.మండల తహసిల్దార్, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాల్లో ఇందిరమ్మ ఇల్లు భూభారతి చట్టాలపై వారి పనుల్లో నిమగ్నమయ్యారు. ఇదే అదునుగా తీసుకున్న అక్రమ వ్యాపారులు మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నారుగుట్టలపై మట్టి తవ్వకాలు సాగించాలంటే కచ్చితంగా ప్రభుత్వ అనుమతి ఉండాల్సిందే.అంతేకాదు.. సొంత భూముల్లో మట్టిని తరలించేందుకు సైతం రెవెన్యూ,గనుల శాఖల అనుమతి తప్పనిసరిగా ఉండాలి. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లోనైతే 1/70 చట్టం ప్రకారం గిరిజనులకు మాత్రమే అనుమతి ఉంటుంది.అది కూడా ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా ఉండాలి.మట్టి తవ్వకాల కోసం ముందుగా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలి.ఆ తర్వాత మైనింగ్, రెవెన్యూ శాఖలు సర్వేచేయాలి. ఎన్ని క్యూబిక్ మీటర్ల మట్టి తీసుకోవాలి.ఎక్కడి నుంచి ఎక్కడి వరకు మట్టి తీయొచ్చు అన్నది హద్దులు నిర్ణయించాలి.సర్వే నెంబర్ల ఆధారంగా హద్దులు నిర్ణయించాలి.లీజు గడువు ముగిసిన తర్వాత తవ్వకాలు నిలిపివేయాలి. కానీ..ఎక్కడా ఈ నిబంధనలు పాటించడం లేదు.ఎక్కడో ఓ సర్వే నెంబర్లో తవ్వకాలకు అనుమతి తీసుకుంటున్న మట్టి వ్యాపారులు..ముందు అనుమతి లేని ప్రాంతాల్లో మట్టిని తోడేస్తున్నారు.ఆ తర్వాత నింపాదిగా అనుమతి తీసుకున్న ప్రాంతంలో తవ్వకాలు చేపడుతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా గుట్టలను భారీ యంత్రాలతో తొలిచేస్తున్నారు. గుట్టలన్నింటిని త్రవ్వుతున్నారు చట్టాలకు తూట్లు పొడుస్తూ గుట్టలు ధ్వంసం చేస్తున్నారు.అక్రమ తవ్వకాలు,అమ్మకాలు కళ్లెదుటే సాగుతున్నా ఎవరికీ పట్టడం లేదు.ఈ ప్రాంతాల్లో మట్టిదందా..కొన్ని ప్రాంతాలైన ఈ అక్రమ దందా ఏన్కూరు మండలం గార్ల ఒడ్డు, హిమాంనగర్, జన్నారం,తిమ్మారావుపేట, లచ్చగూడెం, రాజులపాలెం, మున్యాతండా,భద్రుతండా, ఒంటిగుడిసె గ్రామాల్లో గుట్టల నుంచి మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గార్ల ఒడ్డు,జన్నారం ప్రాంతాల నుంచి రెండు తెలుగు రాష్ట్రాలకు మట్టిని తరలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.






## నూతన క్యాటరర్స్ హెూటల్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



**రామాయంపేట జులై 31 తెలంగాణ పత్రిక** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా నస్కల్ గ్రామానికి చెందిన లాలా గౌడ్ ఏర్పాటు చేసిన వర్ష రుద్ర క్యాటర్స్ హెూటల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన వర్షా రుద్ర బిర్యాని క్యాటర్స్ హెూటల్లో నాణ్యమైన భోజనాన్ని ప్రజలకు అందిస్తూ ధరలను అందుబాటులో ఉంచుతూ దిన దినాభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు.ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులను లాలగౌడ్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బాదే చంద్రం,మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,నిజాంపేట మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు పబ్బా సత్యం,మల్లేష్,బిజెపి నాయకుడు శంకర్ గౌడ్,పుట్టి అక్షయ్, నిజాంపేట మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,హాస్నుద్దీన్, శ్రీనివాస్,ఎల్లా గపాల్గొన్నారు.

## బైకు ఆటో ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు



**చిన్నశంకరంపేట, జూలై 31, (తెలంగాణ పత్రిక)** బైకు ఆటో ను ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు అయినా సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నశంకరంపేట ఖాజాపూర్ గ్రామ శివారులో ట్రాలీ ఆటో ఖాజాపూర్ నుండి మెదక్ వెళ్లే క్రమంలో ఖాజాపూర్ శివారులో కూల్ డ్రింక్ బాటిల్స్ తో వెళుతున్న ఆటో ట్రాలీ ని వెనుక నుంచి బైక్ ఢీకొనడంతో బైక్ పై ఉన్న ముగ్గురు వ్యక్తులకు ఒకరికి కాలు విరుగగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షత గాత్రులను ఒకరిని రామాయంపేట ఇద్దరినీ హైదరాబాద్ తరలించినట్లు స్థానికులు తెలిపా రు.క్షతగాత్రులు ఖాజాపూర్ తాండాకు చెందిన లంబాడి రమేష్ విక్రమ్ సుధాకర్ గా గుర్తించారు.

# సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిద్దాం, క్యూబాకు అండగా నిలబడదాం

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 31 ( తెలంగాణ పత్రిక )**
సిఐటియు జిల్లా కమిటీ సమావేశం వేల్పుల కుమారస్వామి ఆధ్వర్యంలో గురువారం పెద్దపల్లి శాంతినగర్ లోని ఆఫీసులో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ అడుగడుగునా నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, క్యూబాను ఆర్థిక దిగ్బంధనంలోకి నెట్టిన అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, క్యూబాకు సంఘీభావంగా ఆగస్టు 1 నుండి 10 వరకు జరిగే సంఘీభావ కార్యక్రమాల్లో జిల్లాలోని అన్ని రంగాల ఉద్యోగ, కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. క్యూబా దేశం పై అమెరికా విధిస్తున్న ఆంక్షలు ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి చేసిన 31 తీర్మానాలను అమెరికా తిరస్కరించింది, క్యూబా వ్యతిరేక శక్తులకు, టెర్రరిస్టులకు మిలియన్ డాలర్లను ఖర్చు చేస్తూ క్యూబాను అస్థిరపరిచేందుకు అమెరికా నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నది, వీటికి అదనంగా దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు క్యూబా పై ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశంగా ముద్ర వేసి,




ఆంక్షలు మరింత పెంచి, క్యూబాను లొంగ తీసుకోవాలని చూస్తున్నది, సామ్రాజ్యవాద అమెరికా విధిస్తున్న దిగ్బంధనం వల్ల విద్యుత్తు ఉత్పత్తిలో పంపిణీలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, విద్యుత్తు లేకుండానే చీకటిలోనే క్యూబా ప్రజలు మగ్గుతున్నారు, విద్యుత్తు సరఫరా లేక పరిశ్రమలు నడపగలిగే స్థితిలో లేనందున ఉత్పత్తి చేయలేని పరిస్థితిలో ఉన్నది క్యూబా దేశం,మరోవైపు మందుల తయారీకి అవసరమైన ముడి సరుకులు కొరత వల్ల అవసరమైన మందులు ఉత్పత్తి లేక చేయలేకపోతున్నారు, ఫలితంగా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతున్నది, ఆహారం, ఇంధనం, ముడి సరుకులు తదితరం అనేకం క్యూబాకు అందకుండా ఆర్థిక దిగ్బంధనాన్ని విధిస్తున్నారు, అంతేకాకుండా క్యూబా పై వ్యాపార ఆంక్షలు, ట్రావెల్ ఆంక్షలు, ఆర్థిక ఆంక్షలు, పెట్టుబడుల ఆంక్షలు విధించి ఇతర దేశాల నుండి సహాయం పొందకుండా వీలులేని పరిస్థితిని అమెరికా సృష్టిస్తున్నది. ఈ నేపథ్యంలో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో భాగంగా క్యూబాకు సంఘీభావంగా ఆగస్టు 1 నుండి 10 వరకు జరిగే క్యాంపెయిన్ లో పెద్దపల్లి జిల్లాలోని కార్మిక వర్గం పాల్గొని క్యూబాకు సంఘీభావం తెలపాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ బిక్షపతి ఎం రామాచారి, సహాయ కార్యదర్శిలు జి జ్యోతి సిపెల్లి రవీందర్ సిహెచ్, అరవింద్ నాయకులు వినాగమణి ఎస్ వెంకటస్వామి, ఉల్లి మొగిలిభూమయ్య జి లక్ష్మారెడ్డి బూడిద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలని వినతిపత్రం

**ప్రభుత్వ జీవో నెంబర్ 76 ప్రకారం సింగరేణి స్థలాలు క్రమబద్ధీకరణ చేయాలి**
**తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర కార్యదర్శి అనుముల కళావతి**



**పెద్దపల్లి, ప్రతినిధి జులై 31 ( తెలంగాణ పత్రిక)** అనుముల కళావతి భర్త రాజారాం ఇంటి నెంబర్ 14-1-87/12. పరుశురాం నగర్ గోదావరిఖని కి చెందిన కొన్ని కుటుంబాలు గత 20 సంవత్సరాల క్రితం నుండి గోదావరిఖని పరుశురాం నగర్ లో గల సింగరేణి కి సంబంధించిన నివేశక స్థలంలో రేకుల కప్పుతో ఇండ్లు నిర్మించుకొని చాలా కుటుంబాలు నివాస%శీ% ఉంటున్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ జీవో నెంబర్ 76 ప్రకారం సింగరేణి స్థలంలో ఇండ్ల స్థలాలను క్రమబద్ధీకరించి మాకు పట్టాలు ఇవ్వాలని పత్రిక ముఖంగా గత ప్రభుత్వంలో తెలియజేశామని. అనుముల కళావతి భర్త రాజారాం కు సంబంధించిన ఇల్లును జీవో నెంబర్ 76 ప్రకారం క్రమబద్ధీకరించి పట్టాలు మంజూరు చేయాలని అభ్యర్థిస్తూ ఆన్లైన్ ద్వారా తేదీ 13-4- 2023 రోజున దరఖాస్తు చేసుకున్నామని దరఖాస్తు తో పాటు డిడిద్వారా 3,125/ రుసుం కూడా చెల్లించాము మా దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని సంబంధిత రామగుండంతహసీల్దార్ మండల కార్యాలయం నుండి సంబంధిత రెవెన్యూ అధికారులు వచ్చి ఎంక్వయిరీ చేసి మా ఇంటి స్థలాలను కొలతలు తీసుకొని వెళ్ళిపోయారు. కానీ ఇంతవరకు మాకు ఎలాంటి పట్టాలు మంజూరు చేయలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గత 20 సంవత్సరాలుగా నివాసముంటున్న మాకు ఇంటి పట్టాలు మంజూరు చేసి తగు న్యాయం చేయాలని అదనపు కలెక్టర్ డి వేణు ని కోరారు.ం

# మైనర్ బాలిక పై అత్యాచారం కేసులో నిందితునికి 21 సంవత్సరాల జైలు శిక్ష ,30 వేలు జరిమాన

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 31:**
నార్కట్పల్లి మండల పరిధికి చెందిన వలిగొండ వెంకన్న తండ్రి నర్సింహ, కట్టంగూర్ మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతి చేసి మోసం చేసిన కేసులో నిందితుడుకి గౌరవనీయ ఏడీజే -%××% కమ్ ఎస్సీ ఎస్టీ కోర్టు,అత్యాచారం ఫోక్స్ కేసుల ఫాస్ట్ ట్రాక్ కోర్టు 420,376 పలు సెక్షన్లపై కేసు నమోదు ప్రకారం నిందితునికి 21 సంవత్సరాల జైలు జరిమాన విధించడం జరిగిందని జిల్లా ఎస్పి ప్రకటనలో తెలిపారు.కేసు వివరాలు:2018 వ సంవత్సరంలో నిందితుడు నార్కట్పల్లి మండలానికి చెందిన వాడపల్లి వెంకన్న,కట్టంగూర్ మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను పరిచయం చేసుకొని మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకొని గర్భవతి చేసిన తర్వాత పెళ్ళి చేసుకొననీ మోసం చేయడంతో బాధితురాలు



పిర్యాదు మేరకు కట్టంగూర్ పోలీస్ స్టేషన్ లో 2018 ఏప్రిల్ 20 తేదీన నిందితుని పై క్రైమ్ నెంబర్ 64/2018 యు/ఎస్ 376,420, ఐపిసి సెక్షన్ 12 పోక్స్ చట్టం 2012.క్రింద కేసు నమోదు చేసి కోర్ట్ లో ఛార్జ్ సీట్ దాఖలు సమర్పించగా వాదోపవాదల అనంతరం నేడు నిందితునికి 21 సంవత్సరాలు జైలు శిక్ష 30000/- జరిమాన , బాధితురాలికి 10,00,000/-(పది లక్షల రూపాయలు)పోక్సో చట్టం-2012 సెక్షన్ 3 ద్వారా పరిహారం త్వరితగతిన చెల్లింపును చేయాలని డి.ఎల్.ఎస్.ఏ ఆదేశించింది.ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్,యస్.ఐ బి.రంజిత్, సీఐ క్యాస్ట్రో, ప్రస్తుతం శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి,యస్. ఐ రవీందర్ కట్టింగూర్ పీఎస్,వేముల రంజిత్ కుమార్, సిడిఓ రువ్వా నాగరాజు, భరోసా లీగల్ ఆఫీసర్ కల్పన, లైజన్ అధికారులు, నరేందర్, మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## రాజన్న ఆలయం లో విధులు నిర్వహిస్తున్న ఇరువురు సిబ్బంది పదవీ విరమణ



**వేములవాడ జులై 31 తెలంగాణ దినపత్రిక** శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడలో సహాయక ఇంజనీర్ (సివిల్) గా పని చేస్తున్న ఆర్. లక్ష్మణ్ రావు మరియు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నుండి బదిలీ పై వేములవాడ లో పని చేస్తున్న జి. లక్ష్మణ్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆలయ ఈ ఓ రాధా బాయి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చిరు సత్కారం అందజేశారు. అనంతరం ఆలయ యూనియన్ ఆధ్వర్యం లో శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్ర పటం మరియు ప్రసాదము అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ ఈ ఓ తో పాటు, యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్, ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఈ ఈ, డి ఈ ఈ లు, ఏ ఈ లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల సముదాయ (స్కూల్ కాంప్లెక్స్) సమావేశం పరిశీలన

**-ఎన్.శంకర్, మండల విద్యాధికారి,**
**సదాశివపేట, జూలై 31,(తెలంగాణ పత్రిక )**
గురువారం సదాశివపేట మండలంలోని నిజాంపూర్ మరియు ఆత్మాకూర్ ఉన్నత పాఠశాలలో జరిగిన పాఠశాలల సముదాయ సమావేశం పరిశీలించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.పాఠశాలల సందర్శన ఎజెండా మరియు పరిశీలన అంశాలపై సంక్షిప్త వివరించడం జరిగిందని,లర్నింగ్ ఇంప్లిమెంటేషన్ ప్రోగ్రాం లో భాగంగా 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన బేస్లైన్ అసెస్మెంట్ పరీక్షల ఫలితాలపై పాఠశాల వారీగా సమీక్షించి,తదుపరి తీసుకోవాల్సిన చర్యలను వివరించడం జరిగిందని,తక్కువగా చదివే విద్యార్థులను గుర్తించి బోధన పద్ధతులను మార్చి, నీవు బాగా చదువుతావు అని ప్రోత్సహించాలని,ఎవరిని అధైర్యపరచకూడదు అని తెలుపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్ శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ హెచ్.ఎం స్వరూపరాణి, సిఆర్పిలు రాజేశ్వర్, మల్లేశం,నాగేష్ మరియు వివిధ పాఠశాలల టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి.గితే ఐపీఎస్




**వేములవాడ, జులై 31 తెలంగాణ దినపత్రిక** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి.గితే,ఐపీఎస్ వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారురాజన్న సన్నిధిలోకి రాగానే ఆలయ అర్చకులు,వేద పండితులు ఎస్పీ కి వేదమంత్రాలతో స్వాగతం పలికారు. దర్శనం తర్వాత ఆలయ కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనాలు అందించారుఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని ఎస్పీ కి అందజేశారుఈ కార్యక్రమంలో వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాలువ మధ్యలో విద్యుత్ స్తంభం






**రామకృష్ణాపూర్, తెలంగాణ పత్రిక, జూలై 31:** క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని విఠల్ నగర్‌లో ఓ కాంట్రాక్టర్ చేసిన కాలువ నిర్మాణం విడ్డూరంగా ఉంది.ఎందుకు అంటే అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తప్పించకుండా దానిని డ్రైనేజీ మధ్యలో వేసి మరీ నిర్మాణం చేశాడు. ఈ వర్షాకాలంలో ఓ కాంట్రాక్టర్ అత్యుత్సాహంతో నిర్మించి నందున అందులో చెత్త చేరి మురికి నీరు రోడ్లపై పారే అవకాశాలు లేకపోలేదు. ఆ డ్రైనేజీ పక్కన నడిచిన, విద్యుత్ స్తంభానికి తాకిన విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం కూడా ఉంది. మున్సిపల్ అధికారులు పర్మిషన్ ఎలా ఇచ్చారో అని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని పక్కన వేయగలరని కోరుతున్నారు.

## కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యాలి.





**సంగారెడ్డి 31 జులై తెలంగాణ పత్రిక టీ .మాణిక్యం.** సంగారెడ్డి జిల్లా కంది మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్నాథ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. వర్షాకాలం కాబట్టి జాగ్రత్తగా ఉండాలని ఎవరు కూడా డుమ్మలు కొట్టకుండా విధి నిర్వహణలో జాఫర్ లేకుండా వైద్య సేవలు అందించే విధంగా ఉండాలని ఆమె తెలిపారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఆరోగ్య కేంద్రం చుట్టూ పరిశుభ్రత పాటించాలని. అలాగని పల్లెటూర్లలో పరిశుభ్రత గురించి అవగాహన సదస్సులు పెట్టాలని అలాంటప్పుడు వైద్య సేవలు గురించి వారికి తెలియజేయాలని ఆమె తెలిపారు. అంటువ్యాధులు ప్రబలకుండా డెంగు, మలేరియా, జ్వరము, దగ్గు వంటి సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రతి ఊర్లో సదస్సులు పెట్టి అవగాహన సదస్సులు చేయాలని ఆమె తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## పాఠశాల సముదాయ (స్కూల్ కాంప్లెక్స్) సమావేశం పరిశీలన






**-ఎన్.శంకర్, మండల విద్యాధికారి,**

**సదాశివపేట, జూలై 31,(తెలంగాణ పత్రిక )**గురువారం సదాశివపేట మండలంలోని నిజాంపూర్ మరియు ఆత్మాకూర్ ఉన్నత పాఠశాలలో జరిగిన పాఠశాలల సముదాయ సమావేశం పరిశీలించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.పాఠశాలల సందర్శన ఎజెండా మరియు పరిశీలన అంశాలపై సంక్షిప్త వివరించడం జరిగిందని,లర్నింగ్ ఇంప్లిమెంటేషన్ ప్రోగ్రాం లో భాగంగా 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన బేస్‌లైన్ అసెస్‌మెంట్ పరీక్షల ఫలితాలపై పాఠశాల వారీగా సమీక్షించి,తదుపరి తీసుకోవాల్సిన చర్యలను వివరించడం జరిగిందని,తక్కువగా చదివే విద్యార్థులను గుర్తించి బోధన పద్ధతులను మార్చి, నీవు బాగా చదువుతావు అని ప్రోత్సహించాలని,ఎవరిని అధైర్యపరచకూడదు అని తెలుపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్ శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్.ఎం స్వరూపరాణి, సిఆర్పిలు రాజేశ్వర్, మల్లేశం,నాగేష్ మరియు వివిధ పాఠశాలల టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు





**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 31 ( తెలంగాణ పత్రిక )** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లోని చామనపల్లి గ్రామములో శ్రీ వేల్పుల కొమురయ్య వ్యవసాయ క్షేత్రములో మేఘ ప్లాంటేషన్ లో భాగంగా 4 ఎకరాలలో, పత్తిపాక గ్రామములోని గంగమ్ రాజేశ్వర్ రెడ్డి పొలంలో 3 ఎకరాలలో అయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగిందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సీ జగన్మోహన్ రెడ్డి అన్నారు అనంతరం వారు మాట్లాడుతు.ఆయిల్‌పామ్ మొక్కలు నాటినప్పుడు గుంతలలో 250 గ్రా డిఎపి,వేప పిండి, వర్మి కంపోస్ట్ 50 గ్రా పోరెట్ గుళికలు వేసి మొక్కను నాటు కావాలి.ఎట్టి పరిస్తితులోనూ ఆకులను కత్తిరించరాదు మొక్కను దగ్గరకి కట్టరాదు.మొక్కలకు కాలానుగుణంగా ఎంత మోతాదు నీరు ఇవ్వలో అంతే పరిమాణంలో ఇవ్వాలి. మోతాదుకు మించి ఎరువులను వాడరాదు.ఇది వారానికి రెండు సార్లు ఆదాయాన్ని ఇచ్చే పంట..మార్కెట్ సమాస్య లేని పంట. దేశంలో ఆయిల్ పామ్ పంట కున్నా డిమాండ్ మారే ఇతర పంటలకు లేదు.జనుము, జిలుగ,వంటి మొక్కలు నాటినట్లయితే ఉష్ణోగ్రత తగ్గించిమొక్క ఆరోగ్యంగా పెరుగుతోందన్నారు. మూడు సంవత్సరాల వరకు వివిధ అంతర పంటలు వేసినప్పటికీ నాలుగు సంవత్సరాల పైబడిన ఆయిల్ మామ్ తోటలో కూడా వివిధ పంటలైన బొప్పాయి, కోకో, మునగ, అల్లం, పెప్పర్ వంటి పంటలను అంతర పంటగా వేసి అధిక ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు.కోతులు,పందుల బెడద ఉండదు.ఒక ఎకరానికి సంవత్సరానికి 4200 రూపాయల సబ్సిడీ వస్తుందని. ఈ సబ్సిడీ నాలుగు సంవత్సరాలు వస్తుందని..రెండున్నర సంవత్సరాలు దాటిన తోటల్లో వివిల్స్ విడుదల చేయాలని సూచించారు.ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్‌పామ్ సాగు మొక్కలకు, బిందు సేద్యానికి సబ్సిడీ కలదు మరియు బిందు సేద్య పరికరాల ద్వారా తక్కువ సమయంలో ఎక్కువసార్లు నీటిని మొక్కలకు అందించాలని సూచించారు నీటితోపాటు ఎరువులను కూడా బిందు సేద్య పరికరాలతో ఇవ్వాలని వివరించారు, ఈ విధానాన్ని ఫర్టిగేషన్ అంటారని తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 2025 -26 సంవత్సరానికి గాను 2500 ఎకరాలు జిల్లాకు లక్ష్యంగా ప్రభుత్వం కేటాయించిందన్నారు అందువలన రైతులందరూ ఆయిల్ ఫామ్ మొక్కలు నాటుకోవడానికి ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి సీ జగన్మోహన్ రెడ్డి తిరుమల ఆయిల్ కెమ్ ఇండియా ప్రైవేట్ కంపెనీ సీఈవో శ్రీ కేశు కళ్యాణ్‌కర్, ఫీల్డ్ ఆఫీసర్ మహేష్,రైతులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ.




**జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి**

**రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా పంపిణీ...**



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై31తెలంగాణ పత్రిక : జిల్లాలో నూతన ఫుడ్ సెక్యూరిటీ కార్డులు (రేషన్ కార్డులు) మొదటగా తేదీ 1.8.2025 నుండి 3.8.2025 వరకు లబ్ధిదారులకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ముందుగా ఖైరతాబాద్, కంటోన్మెంట్ అలాగే జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గాలలో చేపట్టామని తెలిపారు. ముందుగా సిద్ధంగా ఉన్న నూతన ఆహార భద్రత కార్డులు 55378 కార్డులతో 2,01,116 మంది లబ్ధిదారులకు లబ్ది చేకూరుతుందని తెలిపారు.అదేవిదంగా 1,37,947 పాత కార్డులలో అర్హులను చేర్చడంతో 2,32,297 మంది లబ్ధిదారులకు లబ్ది కలుగుతుందని ఆమె తెలిపారు. జిల్లాలోని ముందుగా తేదీ. 1.8.2025 న బంజారా భవన్ బంజారాహిల్స్ ఖైరతాబాద్ ఏరియాలో ఉదయం 10.00 గంటలకు అలాగే మధ్యాహ్నం12.00 గంటలకు లీ ప్యాలెస్ బలంరాయి జింఖానా గ్రౌండ్ ఎదురుగా, మధ్యాహ్నం 3.00 గంటలకు హబీబ్ ఫాతిమా నగర్ కమ్యూనిటీ హాల్, రహమత్ నగర్ జూబ్లీహిల్స్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమాలకు జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర ప్రజాప్రతి నిధులు పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేయడం జరుగుత ుందని కలెక్టర్ హరిచంద్ర దాసరి పేర్కొన్నారు.అదేవిదంగా తేదీ 2.8.2025 న ఉదయం 10.00 గంటలకు అంబర్పేట్ నియోజకవర్గం,మధ్యాహ్నం 12 గంటలకు ముషీరాబాద్ నియోజకవర్గం, అలాగే 3.00 గంటలకు సికింద్రాబాద్ నియోజకవర్గంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా తేదీ. 3.8.2025 న ఉదయం చార్మినార్ నియోజకవర్గం,మధ్యాహ్నం 12 గంటలకు కార్వాన్ అలాగే మూడు గంటలకు చంద్రాయనగుట్ట నియోజకవర్గం లలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.కావున ఆయా ప్రాంతాల లబ్ధిదారులు, ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు..

## నేరాలను నియంత్రించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**పుల్గర్ చర్ల గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు**

**గ్రామ రైతు సమన్వయ కమిటీ నిధుల నుంచి సీసీ కెమెరాలు ఏర్పాటు**

**గ్రామాల్లో మేనరికపు వివాహాలు బాల్య వివాహాలు అరికట్టాలి**

**వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**







**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా వీపనగండ్ల జులై 31:** వీపనగండ్ల మండలం పులగర్ చర్ల గ్రామంలో గ్రామ రైతు సమన్వయ కమిటీ సంఘం సహకారంతో ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన 10 అధునాతన సీసీ కెమెరాలను వీపనగండ్ల మండలం పుల్గర్ చర్ల గ్రామంలో మహిళా సమాఖ్య భవనంలో సీసీ కెమెరాలను వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతో పాటు ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, గ్రామ రైతు కమిటీలు భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పోలీసుల సహకారంతో పుల్గర్ చర్ల గ్రామంలోనే కాకుండా ఈ వీపనగండ్ల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో నేరాలు నిర్మూలించడానికి, ఎలాంటి అల్లర్లు జరగిన సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితులను అరెస్టు చేయడం జరుగుతుందని పుల్గర్ చర్ల నుండి కాకుండా వనపర్తి కమాండ్ కంట్రోల్ నుండి వీక్షించడం జరుగుతుంది అని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో అధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన గ్రామస్తులను ఎస్పీ అభినందించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తమ నివాస ప్రదేశాల్లో అర్ధరాత్రి వేళల్లో ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. గ్రామాల్లో యువత మత్తు బానిసలు కావద్దని అలాంటి యువతను మా పోలీసు బృందం వారు కచ్చితంగా పట్టుకుంటారు వారిపై కఠిన చర్యలు తప్పవని సూచించారు, యువత రాత్రివేళలో రోడ్లపై తిరగరాదు, బర్త్ డే పార్టీలు రోడ్లమీదకు వచ్చి పార్టీలు చేసుకోరాదు అని చెప్పారు. రోజు వారి దినచర్యలో భాగంగా ఇండ్ల ముందు వాకిలి శుభ్రం చేసేటప్పుడు, రోడ్లపై వాకింగ్ చేసే సమయాల్లో బంగారు ఆభరణాలను ధరించరాదని సూచించారు. సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు పోలీసు వారికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, వీపనగండ్ల ఎస్సై, రాణి, సీసీఎస్ ఎస్సై, మంజునాథ్ రెడ్డి, గ్రామ రైతు కమిటీ సంఘులు, మహిళా సంఘం నాయకురాలు, మహిళలు గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువు గోదాముల తనిఖీ - వరి, మొక్కజొన్న పంటల పరిశీలన





**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 31. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని అప్పరాజుపల్లి , గోవిందాపురం గ్రామలలో వ్యవసాయ శాఖ ఇన్‌ఛార్జ్, జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాస్, గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ మలిక్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. మొదటగా గ్రామం లోని ఎరువుల గోదాములను తనిఖీ చేసి, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, ప్రతి సెంటర్ కు సరిపడ యూరియా వస్తుందని, యూరియాను ఎవరు కృత్రిమ కొరత సృష్టించవద్దని అన్నారు. అనంతరం వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. వరి నాటు పెట్టిన తర్వాత ప్రతి రెండు మీటర్లకు కాలిబాటను ఏర్పాటు చేయడం వలన, గాలి వెలుతురు బాగా ప్రసరించడంతో పాటు సుడిదోమ ఉధృతిని నివారించవచ్చని, అదేవిధంగా రైతులు ఎరువులు, పురుగు మందులు పంటకు అందించడానికి సులువుగా ఉంటుందని అన్నారు. నీటి ముంపునకు గురైన పొలాలలో సల్ఫైడ్ దుష్ప్రభావం ఆశించుటకు అనుకూలం. ఈ దుష్ప్రభావం గమనించి వరి పంటలో మొక్క వేర్లకు తగినంత గాలి తగిలే విధంగా మురుగునీటిని తీసివేయాలి. అదేవిధంగా పొలాన్ని సన్ననెర్రలు వచ్చేవరకు ఆరబెట్టి మళ్లీ నీరు అందించాలని అన్నారు. మొక్కజొన్న పంట ప్రస్తుతం మొలక దశ నుండి కంకి ఏర్పడే దశలో ఉన్నది, మొక్కజొన్న షాకీయ దశలో ఎక్కువ నీటిని తట్టుకోలేదు. కాబట్టి వీటిని వెంటనే తీసివేయాలి. లేనట్లయితే మొక్కలు పసుపు వర్ణంలోకి మారుతాయి. కత్తెర పురుగు నివారణకు విత్తిన 14 రోజులకు వేప కషాయాన్ని ముందు నివారణ చర్యలలో భాగంగా వేప నూనెను పిచికారి చేయాలని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మనోజ్, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటిఐ కళాశాల కి సొంత భవనం మంజూరు చేయాలి

**మంచిర్యాల జిల్లా, ప్రతినిధి, తుడుం జితేందర్ "తెలంగాణ పత్రిక" జూలై 31** జన్నారం మండలంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల కి సొంత భవనం మంజూరు చేయాలి.పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి ప్రభంజనం డిమాండ్ చేశారు..జన్నారం లో ప్రభుత్వ ఐటిఐ కళాశాలకి సొంత భవనాన్ని మంజూరు చేయాలని అలాగేప్రస్తుతం నడుస్తున్న ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే సమస్యలను పరిష్కరించాలని పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి ప్రభంజనం కోరారు... ఐటిఐ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించిన అనంతరం ..ప్రభంజనం మాట్లాడుతూ




ప్రస్తుతం నడుస్తున్న కళాశాలలో చుట్టు ప్రహరీ గోడ లేక పాములు, తిరుగుతున్నాయని, అలాగే విద్యార్థులకు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని అధికారులు వెంటనే ఐటిఐ కాలేజీలో మౌలిక వసతులు కల్పించి సొంత భవనాన్ని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్ అండగా ఉంటుంది

**చట్టాలపై భరోసా టీం ద్వారా జిల్లాలో అవగాహన సదస్సుల నిర్వహణ**
**జిల్లా ఎస్పీ శాంతి లాల్ పాటిల్**

**తెలంగాణ పత్రిక/: ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి** జిల్లాలోని మహిళలు, యువతులు ఎవరైనా హింసకు, లైంగిక వేధింపులకు గురి అయినట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని , షీ టీం భరోసా సెంటర్ అండగా ఉంటుంది అని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీ టీజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం , భరోసా టీం మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి




అయినట్లయితే పోలీస్ స్టేషన్ ని సంప్రదించాలని తెలియజేశారు. తదుపరి భరోసా టీం ద్వారా, కౌన్సిలింగ్, స్టేట్మెంట్ రికార్డింగ్, మెడికల్, రెహబిలిటేషన్ సదుపాయాలు కల్పిస్తున్నామని అని, విద్యార్థిని, విద్యార్థులకు మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిస అవ్వడం వల్ల కలిగే నష్టాలు, శిక్షలు, వాటి సమాచారం తెల్సిన పోలీస్లకు పిర్యాదు చేయాలనీ,బాల్య వివాహాలపై అవగాహనా, ముఖ్యంగా, మైనర్ పిల్లల పై అత్యాచారం, వేధింపులు, ప్రేమల వల్ల జరిగే అనర్ధాలు మరియు శిక్షల గురించి అవగాహనా,ఎవరైనా మహిళలు ,పిల్లలు హరాష్మెంట్ గురి అయినట్లు గమనిస్తే, పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు భరోసా ని సంప్రదించాలని తెలియజేశారు. ఆసిఫాబాద్ జిల్లా భరోసా నెంబర్ 8712670561, లేదా డయల్ 100,112 కు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా వీపనగండ్ల పోలీస్టేషన్

# తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

- **రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి ఒక్కరు పూర్తి సంసిద్ధంగా ఉండాలి.**
- **ప్రతి వార్డుకు పోలీసు అధికారిని కేటాయించి విపిఓ విధానాన్ని అమలు చేయాలి.**
- **రాత్రి సమయాలలో మరింత పటిష్టంగా గస్తీ నిర్వహిస్తూ నేరాల నియంత్రణ చేయాలి.**
- **బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి.**
- **రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలి.**

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా వీపనగండ్ల జులై 31:** వనపర్తి జిల్లా పరిధిలోని వీపనగండ్ల పోలీస్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్టేషన్లో రికార్డ్స్'ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్'లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను వీపనగండ్ల ఎస్సై రాణిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్టేషన్కు వచ్చి బాధితుల




పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా త్వరితగతిన సిబ్బందిని కేటాయించి బాధితులకు తగ న్యాయం చేయాలని సూచించారు. పోలీస్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలని సూచించారు. పోలీస్టేషన్ రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా మహిళల పట్ల వారి ఫిర్యాదుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మహిళా ఫిర్యాదుదారులకు న్యాయం జరిగే విధంగా సున్నితమైన అంశాలను జాగ్రత్తగా వ్యవహరిస్తూ ఉండాలని సూచించారు. మహిళల పట్ల ప్రత్యేకంగా ఎలాంటి భార్యాభర్తల సమస్యలు ఉన్న వారిని పరిష్కరించే దిశగా బాధితులకు న్యాయం చేసే దిశగా తగు చర్యలను చేపట్టాలన్నారు. త్వరలో రానున్న ఎన్నికలకు ప్రతి ఒక్కరు పూర్తి సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామంలో వార్డుకు పోలీసు అధికారిని కేటాయించి విపియో విధానాన్ని అమలు చేయాలన్నారు. ముఖ్యంగా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా గస్తీ నిర్వహించాలన్నారు. పోలీస్టేషన్'లో ఉన్న బ్లూ కోర్ట్, డయల్ 112, స్టేషన్ రైటర్స్, సెక్షన్ ఇంచార్జ్, పెట్రో కార్, రిసెప్షన్ లాంటి వర్టికల్స్ను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. వీపనగండ్ల మండలంలో గంజాయి, మట్కా, పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి అన్నారు. రాత్రి సమయాలలో మరింత పటిష్టంగా గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరాల అదుపునకు కృషి చేయాలన్నారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. ముఖ్యంగా కేసుల దర్యాప్తునందు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరైన సమయంలో దర్యాప్తు చేసి కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేసినప్పుడు బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వీపనగండ్ల ఎస్సై, రాణి, డిసిఆర్బి ఎస్సై, మంజునాథ్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వన క్షేమమే మన క్షేమం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి, జులై 31,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
వన క్షేమమే మన క్షేమం అని,అందుకే ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటి క్షేమానికి కృషి చెయ్యాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. గురువారం సౌత్ క్యాంపస్ లో వనమహోత్సవం సందర్భంగా సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ,గ్రామీణ ఉపాధి హామీ సంస్థల ఆధ్వర్యంలో దక్షిణ ప్రాంగణంలో 30 వేల మొక్కలు నాటాలని సంకల్పించారు.అందులో భాగంగా ఇప్పటికే 15 వేల మొక్కలు నాటడం పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా ఒకే రోజు సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హాజరై మొక్కలు నాటి,మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని రక్షిస్తే అవి ఆక్సిజన్ ఇస్తూ మనకు రక్షణ కల్పిస్తాయి అన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని అన్నారు. సౌత్ క్యాంపస్ లో వనమహోత్సవం జరపడం అభినందనీయం అన్నారు.




ఇలాంటి అభివృద్ధి కార్యక్రమం చెయ్యాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వన మహోత్సవాన్ని భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడేలా చెయ్యాలని భావించింది తెలిపారు. అందుకే విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. మొక్కలు నాటడమే కాదు వాటిని రక్షించాలని పిలుపునిచ్చారు. అమ్మ పేరుపై ఒక మొక్క నాటి రక్షించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.మొక్కలు స్పాన్సర్ చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ప్రతిజ్ఞ, డా.యాలాద్రి లను సన్మానించారు. ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ క్యాంపస్ లో పండ్ల మొక్కలు, ఔషధ మొక్కలు,పూల మొక్కలు నాటుతున్నామని, అవి భవిష్యత్ తరాలకు ఉపయోగపడతాయని తెలిపారు. సౌత్ క్యాంపస్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణాభివృద్ధి సంస్థ, గ్రామీణ ఉపాధి హామీ పథకం సంస్థ లకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సురేందర్, బిక్కనూర్ రాజ్ కిరణ్ రెడ్డి సునీత,రాధిక ,సౌత్ క్యాంపస్ వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి, డా. మోహన్ బాబు,డా.లలిత,డా.హరిత, డా.అంజయ్య,డా. నాగరాజు,డా.ప్రతిజ్ఞ, డా.%ం%.నారాయణ , డా.రమాదేవి, డా.నర్సయ్య, ఏపీ ఆర్వో డా.సరిత, డా.శర్మ, శ్రీకాంత్,దిలీప్,డా.శ్రీకాంత్, డా.సంతోష్ గౌడ్,పోతన్న మరియు విద్యార్థులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 31**
అశ్వారావుపేట రైతు వేదికలో ఐదు రోజులపాటు నిర్వహించే సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ ఆకాంక్షమేళ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం వేదాంతపురం పంచాయతీ తిమ్మాపురం గ్రామంలో పోడుపట్టాలు పొందిన రైతుల ప్లాంటేషన్లను సందర్శించి ప్రభుత్వం ద్వారా మంజూరు కాబడ్డ బోరు మోటర్లు విద్యుత్తు లైన్ల వివరాలు పరిశీలించి స్థానిక రైతులతో ప్రభుత్వం అందించే కార్యక్రమాలను సక్రమంగా వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఆర్ పద్మావతి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు అదే గ్రామంలో మిండా



చిన్న దుర్గయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆకుల నాగమణి చిత్రపటానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు వినాయకపురం కళ్యాణమండపం నందు తిరుమల కుంట గ్రామానికి చెందిన చీమకుర్తి శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు తిరుమలకుంట గ్రామంలో పల్లేల తరుణ్తేజ చెల్లెలి నిశ్చయ తాంబూలాల వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు దమ్మపేట మండలం అంకంపాలెం ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఐటీడీఏ భద్రాచలం ఆశ్రమ పాఠశాల నందు 35 సంవత్సరాలు విధులు నిర్వహించి ఉత్తమ వంట మనిషిగా అవార్డు అందుకున్న సోయం రాములమ్మ పదవీ విరమణ వేడుకలో పాల్గొని అభినందించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత కు సంబంధించి ప్రమాదాలు జరుగుతున్న స్థలాలను గుర్తిస్తున్నఅధికారులు.



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 31)** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్,ఎస్పీ, ఆదేశాల మేరకు సిరిసిల్ల నుండి కరీంనగర్ కు వెళ్లే దారిలో వేములవాడ మండలం నాంపెల్లి కూడలి రుద్రవరం బోయినిపల్లి మండలం ఆరేపెల్లి, కొదురుపాక, కూడలి ఆరేపెల్లి వంతెన వెంకట్రావు పల్లె వరకు ప్రమాదలు సంబవించే రోడ్డును తనిఖీ చేసి ప్రమాదలు జరిగే రోడ్డుపైన రంబుల్ స్ట్రిప్, స్టడ్స్ లైట్స్ మరియూ సోలార్ లైట్లు అజార్డ్ మార్కర్స్ వేగనియంత్రణ కోసం అమర్చుటకై స్థలాలను ఎంపిక చేశారు. ఇందులో జిల్లా రవాణాశాఖ అధికారి లక్ష్మణ్, మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్, జిల్లా రవాణా శాఖ సభ్యులు సంగీతం శ్రీనాథ్, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రాజు,సిరిసిల్ల వేములవాడ రహదారి భవనాల అధికారులు డిప్యూటీ ఇంజనీరు శాంతయ్య, వరప్రసాద్ ఏ ఈ ఈ నవ్య, అలాగే సిబ్బంది పాలుగోన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులు

# వ్యవసాయం చేసి లాభాలు పొందాలి

**పాల్వంచ సొసైటీ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్**
**కొత్వాల**



**చుంచుపల్లి మండల్ రిపోర్టర్. జులై 31 (తెలంగాణ పత్రిక )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,
రైతులు మునగ, ఆయిల్ ఫామ్, పత్తిలో అంతర పంటగా మునగ మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేసి అధిక లాభాలు పొందాలని, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. చుంచుపల్లి మండలం పరిధిలోని ప్రశాంతి నగర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన,సంపూర్ణత అభియాన్ సమరోహ్ ఆకాంక్ష మేల కార్యక్రమం,ఏర్పాటు చేశారు.



కార్యక్రమానికి ఏ డి ఏ యు.నరసింహారావు అధ్యక్షత వహించారు.ఈ సమావేశం లో,కొత్వాల,మాట్లాడుతూ రైతులందరూ నేరుగా వెదజల్లే వరి విధానాన్ని అవలంబించాలని నానో యూరియా వాడాలన్నారు. రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టే విధానాలను సద్వినియోగం చేసుకోవాలని,కొత్వాల, అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి బాబురావు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, ఆత్మ డి పి డి సరిత, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త భరత్, ఏ డి ఏ యు.నరసింహారావు,డివిజన్ కు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు శంభో శంకర్, రాకేష్, రాజేశ్వరి,కరుణ,నర్మదా,దీపక్ ఆనంద్,పాల్వంచ,జూలూరుపాడు సుజాతనగర్,లక్ష్మీదేవిపల్లి చుంచుపల్లి,కొత్తగూడెం మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# దశదిన కర్మలకు హాజరైన కుంజా సూర్య



**మంగపేట,జులై 31(తెలంగాణ పత్రిక)** మండలంలో చింతకుంట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మద్దెల ప్రవీణ్ తల్లి లక్ష్మి కొద్దీ రోజుల క్రితం వరంగల్ హాస్పిటల్ నందు తీవ్ర జ్వరం తో బాధపడుతూ స్వర్గస్థులు అవ్వగా గురువారం వారి నివాసం వద్ద దశదిన కర్మలకు హాజరై వారి చిత్ర పఠనికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తనయుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువ నాయకుడు కుంజా సూర్య మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని వేళల అండగా ఉంటుంది అని హామీనిచ్చారు ఈ కార్యక్రమం లో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ అయ్యోరి యాణయ్య భగవాన్ రెడ్డి జగన్ మోహన్ రెడ్డి యర్రంగారి సురేష్ ఎడ్ల నరేష్ పాల్గొన్నారు.

# ప్రధాన కూడలిలో వృధాగా పోతున్న మంచినీరు.

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 31**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద రోడ్డుపై మంచినీరు వృధాగా పోతున్న పట్టించుకున్న నాధుడు లేదంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు అక్కడ పట్టణానికి ముఖ్య కూడలిగా పిలవబడే ప్రాంతం ప్రయాణికులు బస్సుల కోసం వేచి చూసే స్థలం అటు కూరగాయల మార్కెట్ తోపాటు గాంధీ చౌక్ గా పిలవబడి ప్రతిరోజు రద్దీగా ఉండే ప్రధాన కూడలిలో గత కొన్ని రోజులుగా



త్రాగునీటి పైప్ లైన్ లీకేజీ అవుతూ త్రాగునీరు వృధాగా మురికి కాలువలో కలిసిపోతున్నాయి త్రాగునీరు అందక పట్టణ ప్రజలు అల్లాడుతుంటే మరోపక్క లీకేజీ కారణంగా మురికి కాల్వల్లోకి మంచినీరు వెళ్తున్నాయి పట్టించుకోవాల్సిన అధికారులే చోద్యం చూస్తు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారంటూ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లీకేజీ మరమ్మత్తులు చేపట్టి త్రాగునీరూ వృధా పోకుండా చర్యలుతీసుకోవాలనిస్థానికప్రజలు కోరుతున్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# ' సదాశివనగర్ ఐకెపి ఎపిఎంగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ'

**ఎల్లారెడ్డి, జులై31(తెలంగాణ పత్రిక):**సదాశివనగర్ మండల ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏపీఎం రాజారెడ్డి రాజంపేట మండలానికి బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏపీఎంను సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీసీలు అంజయ్య, రాములు, లింగం, నరేందర్ రెడ్డి, సౌజన్య, అకౌంటెంట్ రమేష్ ఉన్నారు.



# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ జన్మదినం సందర్భంగా

**నేడు సదాశివనగర్ లో రక్తదాన శిబిరం**

**రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**



**కామారెడ్డి జులై 31,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి శాసనసభ సభ్యులు మదన్ మోహన్ రావ్ జన్మదినం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో సదాశివనగర్ మండల కేంద్రంలోని వైశ్య ఫంక్షన్ హాల్ లో ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రక్తదాన శిబిరాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ శిబిరంలో రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో రక్తనిల్వలు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.

# కబడ్డీ క్రీడాకారులకు శుభవార్త

**తెలంగాణ పత్రిక జులై 31 పెద్దపెల్లి** తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువ తెలంగాణ చాంపియన్షిప్ నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క యువ తెలంగాణ చాంపియన్షిప్ ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 8 2025 వరకు హైదరాబాదులో లో ఉంటుంది అని గౌరవనీయులు అధ్యక్షులు కాసాని వీరేశం మరియు కార్యదర్శి మహేందర్ రెడ్డి గార్లు తెలిపారు ఈ యొక్క ఛాంపియన్షిప్లో పాల్గొని జిల్లా క్రీడాకారులు 1- 8 -2025 శుక్రవారం రోజున స్థానిక ట్రినిటీ ప్రైమరీ స్కూల్లో ఎంపిక పోటీలు ఉంటాయి ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు మధ్యాహ్నం 2 గంటలకు ఒరిజినల్ ఆధార్ కార్డుతో స్థానిక పెద్దపెల్లి లోని ట్రినిటీ ప్రైమరీ స్కూల్లో రిపోర్ట్ చేయాలి అని పెద్దపెల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మయ్య గారు మరియు కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి గారు తెలిపారు ఇందులో పాల్గొన్న క్రీడాకారులు 9908133143 కరుణాకర్ రెడ్డి గారిని సంప్రదించగలరు



TELANGANA KABADDI ASSOCIATION
Regd. No. 340/2014
(Affiliated to Amateur Kabaddi Federation of India, Telangana Olympic Association & Sports Authority of Telangana)
Office : Room No. 8, L.B. Stadium, Hyderabad - 500 001.

President
Kasani Veeresh Mudiraj
Cell : 98499 83333
e-mail : veerukasani288@gmail.com

General Secretary
M. Mahender Reddy
Cell : 98499 75555
e-mail : mahis8730@gmail.com

TKA/YTKC/2025 Date : 28/07/2025

To
All Affiliated Units of
Telangana Kabaddi Association

Sub : Organization of *"Yuva Telangana Kabaddi Championship"* – Reg.

*****

Respected Sir/Madam,

We are pleased to inform you that the *Yuva Telangana Kabaddi Championship* is proposed to be conducted from **27th August to 8th September 2025**. The venue will be communicated shortly. This tournament aims to provide a valuable platform for talented Kabaddi players across Telangana to showcase their skills.

To ensure transparency and equal opportunity, **open selection trials** will be held for players from all affiliated districts. Based on these trials, **8 final teams** will be selected to participate in the championship.

**Participation Guidelines:**

1. **Category:** Open
   - Each team must include:
     - 4 players under 23 years of age (born on or after 27.08.2003)
     - 3 players age between 23 years to 25 years
     - 7 Players – No Age Limit
2. **Weight Limit:** All players must be under **85 kg**.
3. **Team Composition:**
   - 14 players
   - 5 reserve players (No Age Limit)
4. **Tournament Format:**
   - The 8 selected teams will be divided into two groups (Group A & B).
   - Double round-robin matches will be played within each group.
   - This will be followed by inter-group single round-robin matches.
   - The top 2 teams from each group will advance to a final single round-robin stage to determine the winners.

(Cont Page 2)

# బదిలీపై వెళ్తున్న ఏపీఎంకు సన్మానం

**మేడిపల్లి,భీమారం(తెలంగాణ పత్రిక) జూలై 31** మేడిపల్లి మండలంలో గత పది సంవత్సరాలుగా సెర్ప్ డి ఆర్ డి ఏ లో ఐకెపి ఎపిఎం గా ఇప్పటివరకు విధులు నిర్వహించిన గట్ల అశోక్ ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఏపీఎం ల బదిలీలోభాగంగా మెట్పల్లి మండలానికి బదిలీ కావటం జరిగింది. గురువారం మేడిపల్లి మండలం నుండి రిలీవ్ అవుతున్న సందర్భంగా మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో మండల సమైక్య పాలకవర్గ సభ్యులు. సీసీలు .అన్ని గ్రామ సంఘాల వివోఏలు హాజరయ్యారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఏపీఎం అశోక్ ని మరియు బదిలీపై వచ్చిన శంకర్ ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ . డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ మరియు చేపూరి నాగరాజులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి .భీమారం మండలాల ఎంపీడీవోలు పద్మావతి. నీరజ . మండల పరిషత్ సూపరిండెంట్ కయ్యేం . ఉపాధి హామీ ఎపిఓ నవీన్ . జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజ. మండల సమైక్య కార్యదర్శి మాలతి .కోశాధికారి వనజ. భీమారం మండల ఇన్చార్జి ఎపిఎం రత్నాకర్. సీసీలు శ్రీనివాస్. రాజు .రాజేశ్వరి. అకౌంటెంట్ రాధా. ఆపరేటర్ అక్షయ్ మరియు అన్ని గ్రామ సంఘాల విపాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ అధికారులు సిబ్బంది కృషి చేయాలి

**-జిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్**

**కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ**

**తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ను సందర్శించి పలు విభాగాలను సమీక్షించారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులు, ఎఫ్ ఐ ఆర్ రిజిస్టర్లు, జి డి, చార్జ్ షీట్లు, కేస్ డైరీలు, మరియు ఇతర అధికారపత్రాలను పరిశీలించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రత మరియు భద్రత పరంగా అవసరమైన సూచనలు అందించారు. పెండింగ్ లో ఉన్న కేసుల గురించి ఎస్హెచ్ఓ నుంచి వివరాలు తీసుకుని త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలో స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై వారి విధి నిర్వహణ, ప్రజలపై దృష్టి, నైతిక బాధ్యతలపై మార్గనిర్దేశనం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు నేరాల నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్ డ్యూటీలో ఉన్నప్పుడు డయాల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటన స్థలానికి చేరుకునేలా ఉండాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిష్టతో పని చేయాలని, పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంచే విధంగా ప్రజలతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజం, కాగజ్ నగర్ రూరల్ సీఐ కుమార స్వామి, కాగజ్ నగర్ రూరల్ ఎస్.ఐ సందీప్ లు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి.**

**శివ్వంపేట/తెలంగాణ పత్రిక 32** సమానత్వం, సౌభాతృత్వం, అందరికి సమాన హక్కులు ఉండాలని రాజ్యాంగాన్ని రచించిన, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు, బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తన చేతులమీదుగా ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఉసిరికపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గురువారం ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు తూము కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ సభలో ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ భోదించు, సమీకరించు, సాధించు అనే నినాదంతో, చదువులతోనే సమాజంలో మార్పు తీసుకురావొచ్చనే గొప్ప సంకల్పంతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విదేశాల్లో ఉన్నత చదువులు చదివి,30 డిగ్రీ పట్టాలను అందుకుని, దేశానికి కావలసిన పరిపాలన, ప్రజల హక్కులు, విధులను కలిపి ఒక రాజ్యాంగంగా మలిచి నేడు పేద ప్రజలకు సైతం ప్రభుత్వ ఫలాలు, రాజ్యాంగం ద్వారా పదవులు అందేలా చేసిన మహనీయులు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచంలోనే ఊరురా ఎక్కువ విగ్రహాలను కలిగిన గొప్ప మేధావి డాక్టర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. మారుమూల గ్రామంలో కూడ మహనీయుడు అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయడం పట్ల ఉసిరికపల్లి అంబేద్కర్ సంఘం సభ్యులను, అందుకు సహకరించిన దాతలను అభినందిస్తున్నానని ఆమె అన్నారు. గ్రామస్థులు విన్నపం మేరకు కొట్టాల రైస్ మిల్ నుండి గ్రామంలోకి బీటి రోడ్డు మంజూరుకు నిధులు చేయిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు కిషన్, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ అజీజ్, తూము కృష్ణారావు, శ్యామ్ రావు, సురేందర్ రెడ్డి, జయంత్, వీరేశం, ఆంజనేయులు, నీరుడి కృష్ణ, సుధాకర్, బాలేష్, అశోక్ సాదుల, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు

**ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారీ తనంగా అధికారులు ఉండాలి..**
**సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి.**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 31 (తెలంగాణ పత్రిక)**
కొత్తగూడెం : సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని, ప్రజల హక్కును కాపాడటానికి అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారితనంగా వారధిలా నిలువాలని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం ( ఆర్టిఐ ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ప్రధాన కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి, సహ కమిషనర్లు దేశాల భూపాల్ మరియు పి.వి. శ్రీనివాస్ రావు గురువారం జిల్లాకు విచ్చేశారు. జిల్లాకు విచ్చేసిన కమిషనర్లకు ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ పూల మొక్కలు ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం ప్రధాన కమిషనర్ బోరేటి అయోధ్య రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఐ డి ఓ సి కార్యాలయం ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమిషనర్లు మొక్కలు నాటారు. జిల్లాలో సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన నేపథ్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం లో ఆర్.టి.ఐ యాక్ట్ అమలు చేయు విధివిధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్టనిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి మరియు ఇతర కమిషనర్లు పి.వి శ్రీనివాసరావు, దేశాల భూపాల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ మరియు వివిధ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అని అన్నారు. సమాచార హక్కు చట్టం 136 దేశాల్లో అమలు అవుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్టిఐ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అవినీతి నిర్మూలన లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది అన్నారు. ఈ చట్టంలోని సెక్షన్లు, సబ్ సెక్షన్ లపై పౌర సమాచార అధికారులు చదివి సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న 29 ప్రభుత్వ శాఖల్లో 15 శాఖల్లో ఎటువంటి కేసులు లేకపోవడం హర్షించదగ్గ విషయంగా ఆయన పేర్కొన్నారు. 136 దేశాల్లో ఆర్టిఐ యాక్ట్ అమల్లో ఉందన్నారు. ప్రపంచంలోనే భారతదేశం 8వ స్థానంలో ఉందని, రాబోయే రోజుల్లో మొదటి స్థానానికి రావాలని అదేవిధంగా దేశంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబు గారితనం ఎంత అవసరమో పారదర్శకత కూడా అంతే అవసరమని ఆర్టిఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారీతనం మరియు పారదర్శకతకు సార్ధకత చేకూరుతుందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషనర్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషనర్ దగ్గర పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తుల ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రెండు నెలల్లో 30 శాఖల కేసులు పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలు సమాచారం కోసం సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద సిటిజన్ షార్ట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సరైన కారణాలు చూపించకుండా ఆర్టిఐ యాక్ట్ ద్వారా చేసుకున్న దరఖాస్తులను తిరస్కరించకూడదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అధికారులందరూ బాధ్యతగా తీసుకొని త్వరితగతిన తగిన సమాచారం ప్రజలకు అందించాలన్నారు. సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించే విధంగా రాష్ట్రంలో 11 జిల్లాలు ఎంపిక చేసుకుని చట్టంలోని సెక్షన్ల పై పూర్తి అవగాహన కల్పిస్తున్నామన్నారు. దీని ద్వారా ఆర్టిఐ కేసులను త్వరితగతిన పరిష్కరించవచ్చు అన్నారు. అధికారులందరూ ప్రజలకి తగిన సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో 17 శాఖల్లో వచ్చే మార్చి లోపు అన్ని కేసులు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు ఖచ్చితమైన సమాచారం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ...జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించే విధంగా సమావేశాలు మరియు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి పరిస్థితుల్లో నైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా పౌర సమాచార అధికారులకు సమాచార హక్కు చట్టంపై ఉన్న సందేహాలను కమిషనర్లు నివృత్తి చేశారు.

జిల్లాకు మొదటి సారిగా విచ్చేసిన సమాచార హక్కు కమిషనర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శాలువా మరియు మెమొంటోతో సత్కరించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవోలు మధు, దామోదర్, అన్ని శాఖల పౌర సమాచార అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు




# కామారెడ్డి పట్టణ సిపిఐ నూతన కార్యవర్గం ఎన్నిక

**కామారెడ్డి, జిల్లా 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో గురువారం కామారెడ్డి పట్టణ సిపిఐ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి ముఖ్య అతిథిగా కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ హాజరై మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో వర్షాకాలం వల్ల పేద మధ్య తరగతి ప్రజలకు అనేక ఇబ్బందులతో రోడ్లు సరిగలేక మౌలిక వసతులు నీటి సౌకర్యం లేక విష జ్వరాలతో అనేక ఇబ్బందులకు గురయ్యారని అధికార యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరించాలని ఆయన అన్నారు పట్టణ ప్రజలు విష జ్వరాలతో ప్రైవేట్ ఆసుపత్రులలో చేరడం జరిగిందని కనీస డ్రైనేజీ తాగడానికి నీళ్లు రోడ్లు సరిగలేక పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని వారన్నారు అలాగే కామారెడ్డిలో ఫర్టిలైజర్ షాప్ లో కామారెడ్డి రైతులకు నకిలీ విత్తనాలు అధిక రేట్లకు అమ్మడం జరుగుతుందని అదేవిధంగా మంచు నేనే ఆయిల్ మిల్లు సంబంధించిన ఆయిల్ కల్తీ వల్ల పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు అనారోగ్యాలకు గురవుతున్నారని అట్లాగే ప్రొఫైల్ స్కూల్ వద్దగల రైల్వే బ్రిడ్జి వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పాలకులు మారిన సమస్య యధావిధిగా పైన బ్రిడ్జి కింద పోవడానికి ప్రజలు సౌకర్యం లాంటి బ్రిడ్జి నిర్మించాలని ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే మరియు అధికార పార్టీ నాయకులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని వారన్నారు అదేవిధంగా కామారెడ్డి ప్రాంతంలో అక్రమంగా ఇండ్ల నిర్మాణం కొనసాగుతున్న మున్సిపల్ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని టీచర్స్ కాలనీ బతుకమ్మ కుంట విద్యానగర్ అశోక్ నగర్ చర్చి ప్రాంతం వాంబే కాలనీ ఇంద్రనగర్ కాలనీ లాంటి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ మాఫియా పార్టీలకతీతంగా వ్యవహరిస్తున్నారని . అట్లాగే నిత్య ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వీటిని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలని వారన్నారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఇందిరమ్మ పథకం పూర్తిగా సమీక్ష చేయాలని నిరుపేదలకు ఇండ్లు స్థలమున వారికి ఐదు లక్షల రూపాయలు పెన్షన్లు రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలను గ్యాస్ ధర లాంటి పెట్రోల్ తగ్గించాలని వారన్నారు ఈ సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు. ఆగస్టు 6 తేదీన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు కొత్తగూడెం ఎమ్మెల్యే మరియు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి .పద్మ . మరియు సిపిఐ కామారెడ్డి సీనియర్ నాయకులు వీఎల్ నరసింహారెడ్డి గారు ప్రముఖ న్యాయవాది హాజరవుతారని వారన్నారు అనంతరం కామారెడ్డి సిపిఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సిపిఐ పట్టణ కార్యదర్శిగా. పి బాలరాజ్. సహాయ కార్యదర్శులుగా. కే శ్రీనివాస్ రాజిరెడ్డి. పట్టణ కోశాధికారిగా ఎండి . రఫిక్. పట్టణ కమిటీ సభ్యులుగా డి అశోక్ భీమయ్య ఎం ప్రవీణ్ బాజీ పి శివప్రసాద్ అఖిల శ్యామల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.



# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి : ఎంపీడీవో



**కుభీర్ :** ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండడం ఎంతో ముఖ్యమని ఎంపీడీవో సాగర్ రెడ్డి సూచించారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలం ధార్ కుభీర్‌లో ఆర్థిక అక్షరాస్యతపై గురువారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మనం కష్టపడి సంపాదించిన వాటికి విలువ, గుర్తింపు ఆర్థిక అక్షరాస్యతతోనే సాధ్యమని పేర్కొన్నారు. భవిష్యత్ ప్రణాళికలను అది కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.నానాటికి పెరిగిపోతున్న సైబర్ నేరాలు , మోసాలపై గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహనను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలను వివరించారు. యువత, మహిళలు, రైతులు తక్కువ వడ్డీతో అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.బ్యాంకుల ద్వారా లభించే జన సురక్ష, పీఎం విశ్వకర్మ యోజన, ముద్ర, పీఎంఈజీపీ , పీఎం జీవనజ్యోతి, అటల్ పెన్షన్ యోజన లాంటి రుణాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీవన విధానంలో పొదుపు అనేది ఎంతో ముఖ్యమైందని పొదుపును అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివరాజ్, ఎంపీవో మోహన్ సింగ్, ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# జోగినాథ్ సేవలు చిరస్మరణీయం మంత్రి దామోదర



**జోగిపేట, జులై31:** మాజీ సర్పంచ్‌డాకూరి జోగినాథ్‌గ్రామ సర్పంచిగా చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. జోగిపేట గ్రామ మాజీ సర్పంచ్ డాకూరి జోగినాథ్ వర్ధంతి వేడుకలను గురువారం జోగిపేట మున్సిపల్ పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.జోగినాథ్ చిత్రపటానికి మంత్రి దామోదర పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి పాటుపడిన నాయకుడు జోగినాథ్ అని కొనియాడారు. ఆయన చేసిన సేవలు మరవలేనివన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్ మోహన్, రాజా నర్సింహ ఫౌండేషన్ చైర్మన్ త్రిష దామోదర, మున్సిపాల్ మాజీ చైర్మన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్ జోగినాథ్ కుటుంబ సభ్యులు మాజీ ఎంపీటీసీ డాకూరి వెంకటేశం, మాజీ కౌన్సిలర్ డాకూరి శివశంకర్, మాజీ కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, పిట్ల లక్ష్మణ్, హరికృష్ణ గౌడ్, నాగరాజు నాని, పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, నాయకులు మధు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో సోషల్ మీడియా రీల్స్ చిత్రీకరణకు పాల్పడితే కేసులు : టీటీడీ హెచ్చరిక



**తిరుమల :** పవిత్రమైన తిరుమలలో అసభ్యకర వీడియోలు, వెకిలి చేష్టలతో రీల్స్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టీటీడీ హెచ్చరించింది . తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణం, పవిత్రతను కాపాడడంలో సహకరించాలని భక్తులకు విజ్ఞప్తి చేసింది . ఇటీవల కొందరు తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట , మాడ వీధుల్లో వెకిలి చేష్టలు, నృత్యాలు ప్రదర్శిస్తూ వీడియోలు చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేశారని ఆరోపించింది.పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రంలో ఇలాంటి అభ్యంతరకర ,అసభ్యకర చర్యలను సహించబోమని సంబంధిత అధికారులు గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ తరహా చర్యలు ఆధ్యాత్మిక వాతావరణానికి విఘాతం కలిగిస్తున్నాయని వెల్లడించారు. తిరుమలలో కేవలం ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకే పరిమితం కావాలని, శ్రీవారి దర్శనార్థం వచ్చే లక్షలాది మంది భక్తుల మనోభావాల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు.టీటీడీ విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది ఇలాంటి వీడియోలు చిత్రీకరించేవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. తిరుమల పవిత్రతను భంగం కలిగేలా వ్యవహరించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది.

# చేపలు వేటకు వెళ్లి కట్టలేరులో ముగ్గురు గల్లంతు



**ఎర్రుపాలెం, జూలై 31 :** ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పరిధిలోని బంజర గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చేపల వేటకు వెళ్లి కట్టలేరు నదిలో గల్లంతైన సంఘటన గురువారం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు.. బంజర కు చెందిన 9 మంది వ్యక్తులు మీనవోలు బ్రిడ్జి సమీపంలోని కట్టలేరులో చేపలు పట్టేందుకు మధ్యాహ్నం 3 గంటల సమయంలో నదిలోకి దిగగా అందులో ముగ్గురు వ్యక్తులు బాదావత్ రాజు (55), భూక్యా కోటి (46), భూక్యా సాయి (25) కట్టలేరు లోతు తెలియకపోవడంతో పాటుగా ఈత రాక నీటి ప్రవాహంలో గల్లంతయ్యారు.తోటి వ్యక్తులు వీరిని రక్షించేందుకు ప్రయత్నించి విఫలమవడంతో స్థానిక అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఏసీపీ రెహ్మాన్, తాసీల్దరా ఎం. ఉషా శారద, సీఐ మధు, ఎస్ఐ రమేశ్ లు ఫైర్ సిబ్బందిని, గజ ఈతగాళ్లను రప్పించి గాలింపు చర్యలను చేపట్టారు.

# రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే మాట మీద నిలబడాలి: కేటీఆర్



**హైదరాబాద్:** బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఇది ఓ చారిత్రాత్మక తీర్పు అని అభివర్ణించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు తీర్పును భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి ధన్యవాదాలు తెలిపారు.కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని సుప్రీంకోర్టు నిరూపించిందని కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నికల సందర్భంగా పాంచ్ న్యాయం పేరుతో పార్టీ మారితే ఆటోమేటిక్‌గా అనర్హత వర్తించాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తు చేశారు. రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే తాను చెప్పిన నీతులకు కట్టుబడి ఉండాలని సవాల్ విసిరారు కేటీఆర్. చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదన్నారు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉందని, పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కేటీఆర్) ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణలో పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై (గురువారం) విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ పిటిషన్లపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించింది. ఏళ్ల తరబడి పిటిషన్లను పెండింగ్‌లో పెట్టడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. తాజా తీర్పుతో స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# ఇలా అయితే ఎలా బతికేది ఎక్కువ సంపాదన అద్దెకే

- ఐటీ కారిడార్ పరిసర కాలనీల్లో పేదలపై అద్దెల భారం
- సింగిల్ బెడ్‌రూం ఇల్లు కావాలన్నా రూ.10వేల పైమాటే
- ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలుం



**హైదరాబాద్:** ఎక్కడెక్కడి నుంచో నగరానికి వలస వచ్చి హైటెక్ సిటీలోని ఐటీ కంపెనీల్లో సెక్యూరిటీ గార్డులు, హౌస్‌కీపింగ్ వంటి పనులు చేసుకుంటూ వేలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. రహేజా మైండ్‌స్పేస్ పార్క్, ఫీనిక్స్ సెజ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి వేవ్‌రాక్ ఇలా ఐటీ కారిడార్ అన్ని ప్రాంతాల్లోనూ సాఫ్ట్‌వేర్ కంపెనీలు పెద్ద ఎత్తున ఉన్నాయి.ఐటీ నిపుణులతో పాటు చిన్నచిన్న ఉద్యోగాలకు కూడా ఈ ఐటీ కారిడార్ నెలవు కావడంతో పరిసర ప్రాంతాలలో ఇళ్లకు డిమాండ్ భారీగా పెరిగింది. వృత్తి నైపుణ్యం(స్కిల్డ్ జాబ్స్) కలవారికి జీతాలు ఎక్కువ కాబట్టి ఇంటి అద్దెలు పెద్ద సమస్య కాదు. కానీ చిరుద్యోగులకు మాత్రం ఒక్క గది అద్దెకు తీసుకోవాలన్నా రూ.4 వేల వరకు చెల్లించాల్సి వస్తుంది. సింగిల్ బెడ్‌రూం పోర్షన్ అద్దెకు తీసుకుంటే హైటెక్ సిటీ పరిసర ప్రాంతాలలో రూ.10 వేల నుంచి 14 వేల వరకు అద్దె చెల్లించాల్సి వస్తుంది.అవసరమే అవకాశంగా..మినీ టోక్యో నగరాన్ని తలపిస్తున్న పర్వత్ నగర్, తులసీ నగర్, జనప్రియ నగర్, వివేకానంద నగర్, అల్లాపూర్‌లోని పలు కాలనీలలో చిన్న చిన్న ప్లాట్లలోనే బహుళ అంతస్తుల భవనాలు వెలిశాయి. అగ్గిపెట్టెల్లాంటి గదులు నిర్మించి భారీ స్థాయిలో అద్దెలు వసూలు చేస్తున్నారు. జనాభా ఎక్కువ కావడంతో డ్రైనేజీ సమస్యలు, నీటి కొరత కాస్త ఎక్కువగానే ఉంటాయి. అయినా కార్యాలయాలకు దగ్గరగా ఉండొచ్చని భావించే వారి అవసరాలను ఇళ్ల యజమానులు క్యాష్ చేసుకుంటున్నారు.సర్కారు డబుల్ బెడ్రూం ఇళ్లంటూ ఏర్పాట్లు చేసినా అవి అందరి అవసరాలు తీర్చే స్థాయిలో లేకపోవడంతో పేదలకు ఇబ్బందులు తప్పడం లేదు. దిగ్గజ కంపెనీలకు రాయితీలు ఇచ్చినట్లుగానే ఉపాధి కోసం ఇక్కడికి వచ్చే వారికి ఆవాస ప్రణాళిక ఉంటే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకోసం కనీసం సింగిల్ రూం క్వార్టర్స్ ఏర్పాటు చేసి సబ్సిడీ అద్దెలతో చిరుద్యోగులకు ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందని ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అంటున్నారు.క్వార్టర్స్ ఏర్పాటు చేయాలిఓ ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్నాను. వరంగల్ జిల్లా పర్వతగిరికి చెందిన వాళ్లం. కుటుంబం కాస్త పెద్దది కావడంతో మాకు డబుల్ బెడ్‌రూం ఇల్లు అవసరం. కానీ సింగిల్ బెడ్‌రూం ఇంటికే సగం జీతం చెల్లించాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఒక ప్రణాళిక రచించి క్వార్టర్స్ ఏర్పాటు చేస్తే మాలాంటి ఎంతో మంది చిరుద్యోగులకు సౌకర్యంగా ఉంటుంది.- వీరన్న, సెక్యూరిటీ గార్డు, హైటెక్ సిటీరాయితీలతో అద్దె ఇళ్లు ఇవ్వాలిఇక్కడ అద్దెలు చాలా ఎక్కువ. సొంత ఊరిలో ఇల్లు ఉన్నా పిల్లల చదువుల కోసం ఇక్కడ ఉండాల్సి వస్తోంది. ఇంతింత అద్దెలు కడుతూ జీవనం సాగించాలంటే భారంగా ఉంది. ప్రభుత్వం పెద్ద కంపెనీలకు రాయితీలు ఇచ్చినట్టే చిరుద్యోగులకు రాయితీలతో అద్దె ఇళ్లు సమకూర్చితే బాగుంటుంది.

# ఎస్సీ, ఎస్టీలకు తీరని అన్యాయం కాంగ్రెస్ సర్కార్‌పై ఆర్ఎస్పీ ఫైర్



**హైదరాబాద్ :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. కార్పొరేట్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బహుజనులకు తీరని అన్యాయం చేస్తుందంటూ ఆర్ఎస్పీ మండిపడ్డారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పథకం పెట్టి ప్రతి నియోజకవర్గం నుండి ఎస్సీలను వ్యాపారరంగంలోకి అడుగుపెట్టేలా చేసి, ఎవరి కాళ్ల మీద వాళ్లు ఆత్మగౌరవంతో నిలబడేలా చేసింది. అంతేకాదు, ఎస్సీలు పారిశ్రామిక రంగంలో రాణించాలని, కేసీఆర్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ కాంట్రాక్టర్లకు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ లో 40 శాతం మినహాయింపును ఇచ్చి ప్రోత్సహిస్తే.. తాజాగా గురుకులాల టెండర్లలో కూడా ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి మినహాయింపు ఇవ్వలే. రేవంత్ రెడ్డి - కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మినహాయింపు లేకుండా చేసి, ఎస్సీ, ఎస్టీ, బీసీలు కాంట్రాక్టర్లుగా పనికిరారని పరోక్షంగా చెబుతూ వివక్ష చూపుతుంది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దుయ్యబట్టారు.చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మల్లికార్జున్ ఖర్గేను తీసుకొచ్చి, దళిత బంధు పథకం కింద ఎస్సీలకు 12 లక్షలు ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఒక్కరికీ ఇవ్వలేదు. ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్, కాంట్రాక్టుల్లో 18 శాతం రిజర్వేషన్లు ఇస్తామని 18 నెలల కాలంలో ఒక్క కాంట్రాక్ట్ కూడా ఎస్సీ, ఎస్టీ లకు ఇవ్వలేదు. అందుకే రేవంత్ రెడ్డి సర్కార్, కాంగ్రెస్ పార్టీ దళితులకు వ్యతిరేకమైనవి. ఖర్గే గారు మీ మోసాన్ని మా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. ఇంకా సిగ్గు లేకుండా పాదయాత్రలు చేస్తరంట! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.

# సీఎం చేతికి కాళేశ్వరం నివేదిక కీలక భేటీకి రంగం సిద్ధం



**హైదరాబాద్, జులై 31:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇప్పటికే ప్రభుత్వానికి అందింది. ఈ నేపథ్యంలో ఈ నివేదికపై శుక్రవారం హైదరాబాద్‌లో కీలక సమావేశం జరగనుందని తెలుస్తోంది. శుక్రవారం సచివాలయంలో ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావుతోపాటు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బుజ్జా అందజేయనున్నారు. అనంతరం ఈ నివేదికపై వీరు చర్చించనున్నట్లు సమాచారం. వచ్చే కేబినెట్ భేటీలో ఈ నివేదికపై చర్చించి.. ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించింది. అందులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీని నిర్మించింది. అయితే 2023 ఎన్నికలకు కొద్దిరోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని కొన్ని ఫిల్లర్లు కుంగాయి. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్‌లో అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని.. అందుకే ఈ విధంగా జరిగిందంటూ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ఆరోపణలు గుప్పించాయి.ఈ నేపథ్యంలో తాము అధికారంలోకి వస్తే.. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇంతలో ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఓటరు పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అనంతరం ఈ వ్యవహారంపై ఉమ్మడి ఏపీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్‌తో కమిషన్‌ను రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారు.2024, మార్చిలో ఈ కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. దాదాపు 15 నెలల పాటు అసిస్టెంట్ ఇంజనీర్ నుంచి ఇంజనీర్ ఇన్ చీఫ్ వరకు, పలువురు ఉన్నతాధికారులు, సిబ్బందిని సైతం ఈ కమిషన్ విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్ రావులను సైతం ఈ కమిషన్ విచారించింది. గురువారం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్.. ఈ నివేదికను నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేశారు.అనంతరం ఆయన.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు అందజేసిన విషయం తెలిసిందే. అయితే తెలంగాణ సచివాలయంలో శుక్రవారం జరిగే కీలక సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ సైతం హాజరయ్యే అవకాశముందని తెలిస్తుంది. అనంతరం ఆయన.. కోల్‌కతా బయలుదేరి వెళ్తారనే ప్రచారం సాగుతోంది.

# రాజకీయాలకతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి : మడిపల్లి గోపాల్‌రావు



**బోనకల్లు, జూలై 31 :** రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ గ్రామ కమిటీలకు ఉన్న చట్టబద్ధత ఏమిటని, వారు లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారని, భవిష్యత్‌లోనూ ఇదే పరిస్థితి కొనసాగితే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కార్యక్రమాలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. గురువారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారితో బోనకల్లు గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ సెంటర్ మీదుగా తాసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ తీశారు. తాసీల్దార్ కార్యాలయం ముందు రెండు గంటల పాటు ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%% గ్రామ సభల ద్వారా అధికారులే లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కాంగ్రెస్‌లో ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లకు అర్హులా, ఇతర పార్టీలలో ఉంటే వారు అర్హులు కాదా అని ప్రశ్నించారు. కేవలం కాంగ్రెస్‌కు చెందిన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని, ఇదెక్కడి ప్రజాస్వామ్యం అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు, వితంతువులకి, వికలాంగులకు, ఒంటరి మహిళలకు రాజకీయాల పేరుతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. పెద్ద పెద్ద ఇల్లు ఉన్నవారికి, పొలాలు, ట్రాక్టర్లు, కార్లు ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తారని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మద్దెల రమాదేవి స్పందిస్తూ.. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అర్హులైన వారందరికీ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. మంజూరైన వారిలో అర్హత లేకపోతే విచారణ చేసి తొలగిస్తామన్నారు. తాసీల్దార్ హామీతో ధర్నాను ముగించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కిలారి సురేశ్, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యుడు పాపినేని రామ నరసయ్య, సీనియర్ నాయకుడు చింతలచెరువు కోటేశ్వరరావు, తుళ్లూరు రమేశ్, బంధం శ్రీనివాసరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, గుడ్దూరి ఉమ, నల్లమోతు వాణి, నోముల వెంకట నరసమ్మ, పసుపులేటి నరేశ్, కందికొండ శ్రీనివాసరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, దొండపాడు సత్యనారాయణ, బండి శ్రీనివాసరావు, గుమ్మ ముత్తారావు, గుగులోతు నరేశ్, కోట నాగరాజు, మద్రి తిరుపతిరావు, కొమ్ము కమలమ్మ, యేసుపోగు బాబు, వివిధ గ్రామాల నుంచి ప్రధానంగా తూటికుంట్ల గ్రామం నుంచి పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# ఏఆర్ కానిస్టేబుల్‌పై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సన్నిహితుడు దాడి



**ఉమ్మడి కర్నూలు :** జిల్లాలోని కలిమిగండ్లలో శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని ఇటీవల ప్రారంభించారు. ఆలయంలోకి వెళ్లేందుకు మంత్రి అనుచరుడు మదన్ భూపాల్ ప్రయత్నించాడు. అతడి ప్రయత్నాన్ని అక్కడి ఎమ్మెల్యే అడ్డుకున్నారు. పంపాలంటూ మంత్రి అనుచరుడు కానిస్టేబుల్‌ను ఏఆర్ కానిస్టేబుల్‌పై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సన్నిహితుడు దాడికర్నూలు, జులై 31: విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్‌పై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సన్నిహితుడు మదన్ భూపాల్ రెడ్డి దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం కర్నూలు జిల్లాలోని కొలిమిగుండ్లలో శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ నేపథ్యంలో తనను వెంటనే ఆలయంలోకి పంపాలంటూ మదన్ భూపాల్ రెడ్డి విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌ను కోరాడు.భక్తుల రద్దీ తీవ్రంగా ఉండడంతో.. అతడు అనుమతి నిరాకరించాడు. దీంతో మదన్ భూపాల్ రెడ్డి రెచ్చిపోయాడు. అక్కడే విధుల్లో ఉన్న ఏఆర్ కానిస్టేబుల్ జశ్వంత్‌ను బూతులు తిడుతూ.. దాడి చేశాడు. ఆ వెంటనే ఏఆర్ కానిస్టేబుల్ జశ్వంత్ సైతం మదన్ భూపాల్ రెడ్డిపైదాడి చేశారు. ఇంతలో అక్కడే ఉన్న పోలీసులు జోక్యం చేసుకోవడంతో.. ఈ వివాదం సద్దుమణిగింది.

# నెల్లూరుకు జగన్ నగరంలో హై అలర్ట్



**నెల్లూరు, జులై 31:** జిల్లాలో హైటెన్షన్ వాతవరణం నెలకొంది. (గురువారం) నగరంలో మాజీ సీఎం జగన్ పర్యటన వేళ భారీగా పోలీసులు మోహరించారు. ఈ నేపథ్యంలో జగన్ పర్యటనకు సంబంధించి పోలీసులు అంక్షాలు విధించగా.. వాటిని పట్టించుకోకుండా వైసీపీ నాయకులు జనసమీకరణ చేయడంతో భద్రత బలగాలు అప్రమత్తమయ్యాయి. ముఖ్యనేతలతో పాటు కొందరు నేతలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. శాంతిభద్రతల దృష్ట్యా నెల్లూరులో హైఅలర్ట్ ప్రకటించిన పోలీసులు.. నగరాన్ని తమ అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల కళ్లుగప్పి నగరంలోకి కొందరు వైసీపీ కార్యకర్తలు ప్రవేశిస్తున్నట్లు సమాచారంతో వారిని ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకు ంటున్నారు. వైసీపీ శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. జనసమీకరణ చేపట్టొద్దని ఇప్పటికే జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ హెచ్చరించిన, వైసీపీ నేతలు హెచ్చరికలను బేఖాతరు చేస్తున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగుతూ అలజడి సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు పలువురి వైసీపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కేసుల్లో చిక్కుకోవద్దు...నెల్లూరు జైలు లో పలు కేసుల్లో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో జగ‌న్ ములాకత్ కానున్నారు. అనంతరం జైలు నుంచి మాజీ ఎమ్మె ల్యే ప్రసన్న నివాసానికి చేరుకుంటారు. మహిళా ఎమ్మెల్యే వేమి రెడ్డి ప్రశాంతి రెడ్డిపైతీవ్రస్థాయిలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసు లో నిందితుడుగా ఉన్న ప్రసన్నని పరామర్శించనున్నారు. కాగా.. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఇన్‌ఛార్జి ఎస్పీ దామోదర్ హెచ్చరించారు. యువత చట్టవ్యతి రేకంగా వ్యవహరించి కేసుల్లో చిక్కుకోవద్దని ఎస్పీ సూచించారు.

# శ్రీశైలం ప్రాజెక్టు 8 గేట్లు ఎత్తి నీటి విడుదల



**అమరావతి :** నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టు 8 గేట్లను ఎత్తి దిగువకు అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల , సుంకేశుల నుంచి శ్రీశైలానికి 2.93 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా స్పిల్‌వే నుంచి 2.16 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.80 అడుగుల వరకు నీరుంది.ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215. 80 టీఎంసీలకు ప్రస్తుతం 203.40 టీఎంసీల నీరు నిలువ ఉంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేసి 65,972 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి పులిచింతల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుంది. విద్యుదుత్పత్తి కోసం 10 గేట్లు ఎత్తి 16,600 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.పులిచింత ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 2.44 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా 2.51 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 45.77 టీఎంసీలకు గాను ప్రస్తుతం 39.83 టీఎంసీల నీరు నిలువ ఉంది.

# నలుగురు దొంగల ముఠా అరెస్టు



**తిరుపతి :** పుత్తూరు పోలీసులు కరుడుగట్టిన నలుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేశారు. ఈ వివరాలను తిరుపతిలో ఎస్పీ హర్షవర్ధన రాజు మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన ప్రకారం.. తమిళనాడు రాష్ట్రం నమక్కల్ జిల్లా సేరిక్కలై గ్రామానికి చెందిన ఎం.మణి అలియాస్ కోవిల్‌మణి, ఎం.సురేష్ స్నేహితులు. వీరు తమిళనాడుతో పాటు పలు ప్రాంతాల్లో ఇంటి దొంగతనాలకు పాల్పడేవారు. అలాగే, తిరుపతి నగరం మంగళం పరిధిలోని తిరుమల నగర్‌కు చెందిన స్నేహితులు కుమార్, మణికంఠ చిన్న చిన్న దొంగతనాలు చేసేవారు. అయితే వీరు గతంలో తమిళనాడులో దొంగతనాలు చేసి వేలూరు జైలులో ఉండగా, తమిళనాడుకు చెందిన ఇద్దరు నిందితులతో పరిచయమైంది. ఆ తర్వాత ఈ నలుగురూ కలిసి కొన్నేళ్ళుగా తమిళనాడుతో పాటు ఏపీలోని పలు జిల్లాల్లో ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇటీవల నెల్లూరులోని పలు ప్రాంతాల్లో తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకుని దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో నెల్లూరు పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని, వేలిముద్రలు పరిశీలించారు. వీరు చంద్రగిరి, పుత్తూరు పోలీసు స్టేషన్ల పరిధిలో ఇళ్ల తాళాలు పగులకొట్టి బంగారు నగలు అపహరించుకుని వెళ్ళారు. ఈనెల 15న ఏర్పేడు పోలీసు స్టేషన్ పరిధిలో ఇంటి ముందు నిలిపిన బైకును దొంగలించి నెల్లూరు వెళ్లారు. అక్కడ నవాబ్‌పేటలో ఇంటి ముందు ఆపి వున్న మరో ద్విచక్ర వాహనాన్ని దొంగలించారు. ఈ రెండు మోటారు సైకిళ్లలో తిరుగుతూ పగటి పూట రెక్కీ నిర్వహించి రాత్రి పూట ఇంటి దొంగతనాలకు పాల్పడేవారు. ఈ కేసుల్లో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దొంగల కోసం వేట మొదలు పెట్టారు.

# వైఎస్ జగన్ పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత

**నెల్లూరు, జులై 31:** వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. వందల మందితో తన నివాసానికి వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి ప్రయత్నించారు. పరిస్థితి అదుపుతప్పే అవకాశం ఉండటంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. వైసీపీ శ్రేణులను నిలువరించే ప్రయత్నం చేశారు. అయితే, పోలీసులతో వాగ్వాదానికి దిగారు ప్రసన్న కుమార్ రెడ్డి. మహిళా డీఎస్పీ సింధుపై సైతం దౌర్జన్యానికి పాల్పడ్డారు. దీంతో పోలీసులు.. లాఠీలు చుపుతూ వైసీపీ మూకలను తరిమేశారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రసన్నకుమార్ రెడ్డి.. ఆర్ అండ్ బీ బంగ్లా దగ్గర రోడ్డుపై బైఠాయించారు. తమ అనుచరులందరినీ రమ్మంటూ ఫోన్లలో సందేశాలు పంపించారు. భారీగా చేరుకున్న వైసీపీ శ్రేణులు.. రప్పా రప్పా అంటూ భయానకంగా నినాదాలు చేశారు. దీంతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద గందరగోళం, ఉద్రిక్తత నెలకొంది.ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ట్రాఫిక్‌కి ఆటంకం ఏర్పడింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో అలర్ట్ అయిన




పోలీసులు.. పలు చోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. మరోవైపు రోడ్డు ప్రయాణంలో జగన్ ఎక్కడంటే అక్కడే కాన్వాయ్ ఆపుతూ అభివాదాలు చేసుకుంటూ వెళ్లారు. శ్రీనివాసులరెడ్డి బొమ్మ సెంటర్ వద్ద జగన్‌ను చూసేందుకు వైసీపీ శ్రేణులు పోలీసులను నెట్టుకుంటూ వెళ్లారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొంది.కాగా, పలు కేసుల్లో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో వైఎస్ జగన్ గురువారం నాడు ములాఖత్ అయ్యారు. జైలు నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి నివాసానికి వెళ్లారు. మహిళా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై తీవ్రస్థాయిలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నిందితుడైన ప్రసన్నకుమార్ రెడ్డిని జగన్ పరామర్శించారు. ఇదిలాఉంటే.. జగన్ రాక సందర్భంగా భారీగా జనసమీకరణ చేశారు వైసీపీ నేతలు. జనసమీకరణ కోసం రూ. 3 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. జన సమీకరణ కోసం లిక్కర్, క్వార్ట్జ్ స్కాముల ద్వారా సంపాదించిన డబ్బునే వారు వినియోగించారని నెల్లూరులో బిగ్ టాక్ నడుస్తోంది.

# పార్లమెంట్ ఆవరణలో సైకిల్ ఎక్కి సందడి చేసిన బాలయ్య

నందమూరి బాలయ్య ఇటు సినిమాలు అటు రాజకీయాలతో బిజీగా గడుపుతున్నారు. కొద్ది రోజులుగా అఖండ 2 చిత్ర షూటింగ్‌తో బిజీగా ఉన్న హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పార్లమెంటు ఆవరణలో సందడి చేశారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తాను ప్రతి రోజు పార్లమెంటుకు సైకిల్‌పై వస్తానని చెప్పి ఆ సైకిల్‌ని బాలకృష్ణకు చూపించారు. బాలయ్య ఆ సైకిల్‌పై ఎక్కి కాసేపు సందడి చేశారు. అనంతరం ఆయన పార్టీ ఎంపీలతో కలిసి స్పీకర్ ఓంబిర్లాతో సమావేశమయ్యారు.అనంతరం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. తన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వినతులు అందజేసినట్లు తెలుపస్తుంది.. అయితే సైకిల్ ఎక్కి సందడి చేసిన బాలయ్య వీడియో ఇప్పుడు నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంది.నటసింహం నందమూరి బాలకృష్ణ వరుస హిట్స్‌తో దూసుకుపోతున్నాడు. ప్రస్తుతం అఖండ 2 అనే చిత్రం చేస్తుండగా, ఈ మూవీ హిట్ అయితే ఆయన ఖాతాలో డబుల్ హ్యాట్రిక్ చేరుతుంది. "అఖండ 2 తాండవం" కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అఖండ చిత్రం భారీ విజయం సాధించడంతో



అఖండ 2 కూడా రికార్డులు తిరగరాయడం ఖాయమని ఫ్యాన్స్ విశ్వసిస్తున్నారు. అయితే ఈ సినిమా తర్వాత బాలయ్య సాలిడ్ లైనప్ తో సిద్ధంగా ఉండగా ఈ చిత్రాల్లో విలక్షణ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కలయికలో మూడోసారి వర్క్ చేయనున్నారు అనే టాక్ కూడా వినిపిస్తుంది.గతంలో క్రిష్ తో గౌతమి పుత్ర శాతకర్ణి, ఎన్టీఆర్ బయోపిక్ చిత్రాలు చేసిన విషయం తెలిసిందే. వీటి తర్వాత హ్యాట్రిక్ సినిమా కోసం రెడి అవుతున్నారట. మరి ఈ సినిమా కోసం బాలయ్య మరోసారి డ్యూయల్ రోల్ చేసేందుకు రెడీగా ఉన్నట్టు టాక్ నడుస్తుంది. ఇప్పటికే క్రిష్. బాలయ్యని కలిసి కథ వినిపించగా, అది ఎంతగానో నచ్చడంతో వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట.త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడనుందని అంటున్నారు. బాలయ్య ఇపుడు వరకు ఎన్నో సినిమాలలో డ్యూయల్ రోల్ చేయగా, ఇప్పుడు క్రిష్ సినిమా కోసం మళ్లీ రెండు పాత్రల్లో అలరించనున్నారని తెలిసి ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు

# సింగపూర్‌లో కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటన.



**సింగపూర్, జులై 31:** సింగపూర్‌లో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ పర్యటన కొనసాగుతోంది. రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి ఆయన అధ్యయనం చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం సింగపూర్ ల్యాండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ప్రతినిధులతో మంత్రి నారాయణతోపాటు సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతి ప్రాంతంలో రోడ్డు రవాణాపై వారితో చర్చించారు. సింగపూర్‌లో ఉపరితల రవాణా మౌలిక వసతుల కల్పనను ల్యాండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ పర్యవేక్షిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌ల ఏర్పాటును ఈ అథారిటీ పర్యవేక్షించనుంది.ఇక సింగపూర్‌లో జేటీసీ పౌల్ట్రీ ప్రాసెసింగ్ హబ్‌ను సైతం మంత్రి నారాయణ బృందం సందర్శించింది. ఈ యూనిట్ సింగపూర్‌లోని మొట్టమె ందటి వన్ స్టాప్ పౌల్ట్రీ ప్రాసెసింగ్ యూనిట్‌గా పని చేస్తుంది. అంటే.. లైవ్ చికెన్, చికెన్ ప్రాసెసింగ్, ప్యాకింగ్, డెలివరీ చేస్తున్న విధానాలను ఈ బృందం అధ్యాయనం చేసింది. ఇక చికెన్ వ్యర్థాలతో సైతం ఇతర ఉత్పత్తులను ఈ యూనిట్ తయారు చేస్తుంది. రాష్ట్రంలో చికెన్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసే ఈ తరహా యూనిట్లను ఏర్పాటు చేసే దిశా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.బ్రాండ్ ఏపీ ప్రమోషన్ కోసం.. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా జులై 26వ తేదీన సింగపూర్‌కు సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి నారాయణతోపాటు పలువురు ఉన్నతాధికారులు రాజధాని అమరావతి నుంచి బయలుదేరి వెళ్లిన విషయం విదితమే. ఈ పర్యటనలో భాగంగా సింగపూర్ దేశాధ్యక్షుడితో సీఎం చంద్రబాబు ప్రతినిధి బృందం సమావేశమైంది. అలాగే పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో సైతం సమావేశం అయింది.ఆ క్రమంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను ఈ సందర్భంగా వారికి సీఎం చంద్రబాబుతోపాటు ప్రతినిధి బృందం సోదాహరణంగా వివరించారు. అలాగే ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా జరగనున్న సదస్సుకు సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించింది. ఈ పర్యటన ముగించుకుని సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం సింగపూర్ నుంచి ఏపీకి బయలుదేరి వచ్చారు. ఇంకా మంత్రి నారాయణ ప్రతినిధి బృందం సింగపూర్‌లో పర్యటిస్తుంది.

# మద్యం స్కామ్‌లో స్వాధీనం చేసుకున్న సొమ్ముపై కోర్టు కీలక నిర్ణయం

**విజయవాడ, జులై 31:** మద్యం కుంభకోణం కేసులో నగదు సీజ్ వ్యవహారంపై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు గురువారం ఆదేశించింది. విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది.బుధవారం హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో మరికొద్దిసేపట్లో సిట్ కార్యాలయం నుంచి రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నారు.మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్‌ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం



చేసుకున్నారు. ఆ నగదును ఏపీలోని సిట్ కార్యాలయానికి తరలించారు. అందుకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు ఈ రోజు సమర్పించారు. ఈ నేపథ్యంలో కోర్టు పైవిధంగా ఆదేశించింది.మరోవైపు మద్యం కుంభకోణంలో ప్రమేయమున్న రాజ్ కసిరెడ్డి, గోవిందప్పబాలాజీతోపాటు మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌తోపాటు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డిని ఇప్పటికే అరెస్ట్ చేశారు. సిట్ అధికారులు వారిని విచారించారు. వాటి ఆధారంగా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో బునేటి చాణక్య, వరుణ్, వినయ్ తదితరులు ఉన్నారు.ఇంకోవైపు.. ఎన్నికల ఫలితాల్లో కూటమి గెలవడంతో.. ఈ కేసుతో ప్రమేయమన్న పలువురు విదేశాలకు వెళ్లిపోయారు. వారిని సైతం వెనక్కి తీసుకు వచ్చేందుకు సిట్ అధికారులు చర్యలు చేపట్టారు. అదీకాక.. రూ. 3500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు ఈ దర్యాప్తులో తెలింది. అందులో రూ. 11 కోట్లను నిన్న సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం

**అమరావతి, జులై 31:** రాష్ట్ర రైతాంగానికి ఇది నిజంగా గుడ్ న్యూస్. 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే గురువారం నాడు అన్నదాత సుఖీభవ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు సీఎం. ఆగస్టు 2వ తేదీన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతుంది. అదే రోజున పీఎం కిసాన్ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది.అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000.. కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 'అన్నదాత సుఖీభవ'తో లబ్ది చేకూరనుంది. ఇందుకోసం రూ.2,342.92 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం



కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత కింద కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు రైతుల ఖాతాలో జమచేయనుంది. కాగా, ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు.రాజధానిపై సమీక్ష..రాష్ట్ర రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్ -బ్లూ మాస్టర్ ప్లాన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధి హాజరయ్యారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్, అవెన్యూ ప్లాంటేషన్‌పై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఔషధ మొక్కలను నాటడంతో పాటు అమరావతిలో బయోడైవర్సిటీ ఉండేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ కూడా సుందరంగా శ్రద్ధ పెట్టాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ



పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రద్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్దం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ది కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్దమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభివనందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంనెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు– కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్‌ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసు కుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అను బంధ రంగాలపై కూడా పడుతున్నట్లు– పలు అధ్యయనాలు చెబు తున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపె నీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మాను కోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగు తున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుం టున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు– వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి.

---

# పాక్‌ను చేరదీస్తున్న ట్రంప్

**• పాక్‌తో కలసి చమురు నిల్వల అభివృద్ది • పాక్ ఎప్పటికైనా భారత్‌కు చమురు విక్రయించగలదని వ్యాఖ్య**



**వాషింగ్టన్,జూలై31:** భారత్‌పై కత్తికట్టిన ట్రంప్ పాక్‌ను దువ్వే ప్రయత్నంలో ఉన్నారు. పాకిస్తాన్ తో కలిసి చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి పనిచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా పాకిస్తాన్ ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మవచ్చని పేర్కొన్నారు. పాకిస్తాన్ తో మేము ఇప్పుడే ఒక ఒప్పందాన్ని చేసుకున్నాం. దీని ద్వారా పాకిస్తాన్, యునైటెడ్ స్టేట్స్ వారి భారీ చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి కలిసి పనిచేస్తాయి. ఈ భాగస్వామ్యానికి నాయకత్వం వహించే చమురు కంపెనీని మేము ఎంచుకునే పక్రియలో ఉన్నాము. బహుశా వారు ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మే అవకాశం ఉందని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. భారతదేశంపై 25శాతం సుంకం, భారత్, రష్యన్ సైనిక పరికరాలు, ఇంధన కొనుగోలుపై అదనపు జరిమానా ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ ఈ పోస్ట్ చేశారు. వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించవచ్చని వ్యాఖ్యానించారు. భారత దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా, పాక్‌ల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరుదేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పనిచేస్తాయన్నారు. అందుకోసం ఒక మంచి చమురు కంపెనీని ఎంచుకునే పక్రియలో ఉన్నామన్నారు. దీని కారణంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇక, వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అనేక దేశాల నాయకులతో మాట్లాడానని ట్రంప్ పేర్కొన్నారు. వారంతా యూఎస్‌ను సంతోషపెట్టాలని చూస్తున్నారన్నారు. అదేవిధంగా మరికొన్ని దేశాలు సుంకాల తగ్గింపు కోసం ప్రతిపాదనలు చేస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ వాణిజ్య లోటును తగ్గించడంలో సహాయపడతాయన్నారు. ఈ ఒప్పందంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ.. ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం భవిష్యత్తులో తమ భాగస్వామ్యం కొనసాగేందుకు ఉపయోగ పడుతుందన్నారు.టారిఫ్‌లు ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. సుంకాలపై భారత్‌తో ఇంకా చర్చలు జరుపుతున్నామన్నారు. ఈసందర్భంగా మరోసారి బ్రిక్స్‌ను ప్రస్తావించారు. యూఎస్‌కు వ్యతిరేకంగా, డాలర్‌ను అణగదొక్కాలని బ్రిక్స్ దేశాలు చూస్తున్నాయని ఆరోపించారు. భారత్ కూడా ఆ కూటమిలో భాగమేనన్నారు. కానీ, అది జరగనివ్వనని స్పష్టంచేశారు. భారత ప్రధాని మోదీ తనకు మంచి స్నేహితుడని ఉద్ఘాటించారు. అయితే, వారు పెద్దఎత్తున సుంకాలు విధిస్తున్నారని ప్రస్తుతం వాటిని తగ్గించేందుకు ఆ దేశం సిద్ధమైందని పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నట్లు– భారత్ తెలిపింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

---

# పుస్తకం లాంటిదే మన జీవితం !

## (ఆధ్యాత్మిక చింతన)



**తిరుమల,జూలై31:** కొత్త పుస్తకంలో అన్ని పుటలూ ఖాళీగానే ఉంటాయి. ప్రతి పుటా ఓ తెరిచిన పుస్తకమే. ఓ పుటలో పిచ్చి గీతలు గీసినా, లేక స్ఫూర్తినిచ్చే కథనాలు రాసినా అది ఆ పుస్తకంలో భాగం మాత్రమే. దాన్ని వదిలి మరో పుట తిప్పితే మరకలు లేని వర్తమానం స్వాగతం పలుకుతుంది. తెలిసో తెలియకో గత తప్పిదాల అనుభవం రెండో భాగాన్ని అర్థవంతంగా మలచుకోవడానికి ప్రేరణ కావాలి. దీన్ని జీవితానికి అన్వయిస్తే పుస్తకంలోని ప్రతి పుటా మన జీవితంలో ఓరోజు వంటిది. ప్రతి సూర్యోదయం మనకు ఆ రోజు సద్వినియోగమో దుర్వినియోగమో అయ్యేందుకు అవకాశం కల్పిస్తూనే ఉంటుంది. మునుపటి అనుభవంతో భవిష్యత్తుకు మార్గం చూపే వాక్యాలు వర్తమానంలోనే రాసుకోవాలి. ఇదంతా కూడా పాజిటివ్ దృక్పథం అలవర్చుకుంటేనే సాధ్యం అవుతుంది. నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరంలోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం. నెగెటివ్ ఎనర్జీతో నిత్యం మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొందగలం.

---

# యూపిఐ లావాదేవీలపై ఛార్జీలు

**• ఎట్టకేలకు తప్పదంటూ ప్రకటించిన ఐసిఐసిఐ**

**న్యూఢిల్లీ,జూలై31:** యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న వేళ ఇటీవల కేంద్రం సుంకాలు విధించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ ప్రభుత్వం దీనిని తోసిపుచ్చింది. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు– ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గతవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు.ఇది ఎప్పటికీ ఉచితంగా ఉండకూడదు. దీనిపై ఛార్జీలు అవసరం. ఎవరో ఒకరు వాటిని భరించాలని అన్నారు. ఇప్పుడు చిన్నిచిన్న దుకాణాలు మొదలు మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ సిద్ధమైంది. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ




తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్ పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలుచేయనున్నట్లు– సమాచారం. ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్ పేమెంట్లు– నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు– ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు భరిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు– సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది.

# 2008 మాలేగావ్ బాంబు పేలుడు

## కేసు ఏడుగురు నిర్దోషులుగా విడుదల

**మహారాష్ట్ర :**2008లో మహారాష్ట్ర మాలేగావ్ పట్టణంలో సంచలనం రేపిన ఘోర బాంబు పేలుడు కేసులో ముంబై ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. దాదాపు 17 ఏళ్ల విచారణ తరువాత గురువారం (జూలై 31, 2025) ఈ కేసులో నిందితులుగా ఉన్న ఏడుగురినీ కోర్టు నిర్దోషులుగా ప్రకటించి, విడుదల చేసింది.ఈ ఘటనలో ఆరుగురు మరణించగా, 100 మందికి పైగా గాయపడ్డారు. మాజీ బీజేపీ ఎంపీ ప్రగ్యా సింగ్ ఠాకూర్, లెఫ్టినెంట్ కల్నల్ ప్రసాద్ పురోహిత్‌తో సహా రమేష్ ఉపాధ్యాయ, అజయ్ రాహిర్కర్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణి ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. వీరంతా అక్రమ కార్యకలాపాల నిరోధక చట్టం భారతీయ శిక్షా స్మృతి కింద అభియోగాలను ఎదుర్కొన్నారు.కోర్టు ఏం చెప్పింది?ప్రత్యేక న్యాయమూర్తి ఏకే లాహోటి తీర్పు వెలువరిస్తూ, ప్రాసిక్యూషన్ అనేక కీలక అంశాలను నిరూపించడంలో విఫలమైందని స్పష్టం చేశారు. బాంబు మోటార్‌సైకిల్‌పై ఉంచబడిందని నిర్ధారించే ఆధారాలు లేవని, పేలుడు పరికరం వేరే చోట ఉంచి ఉండవచ్చని కోర్టు పేర్కొంది. ఆర్‌డీఎక్స్‌ను కాశ్మీర్ నుంచి తీసుకొచ్చినట్లు




ఎటువంటి ఆధారాలు లభించలేదు. మోటార్‌సైకిల్‌ను ఎవరు పార్క్ చేశారు, అది అక్కడికి ఎలా వచ్చింది అనే విషయంపై కూడా స్పష్టత లేదు.సాక్షుల వాంగ్మూలాలు కూడా..ప్రాసిక్యూషన ఏదైనా కుట్ర సమావేశాలు జరిగాయని కూడా నిరూపించలేకపోయింది. యూఏపీఏ చట్టం కింద అభియోగాలు విధించడానికి ఇచ్చిన అనుమతి కూడా తప్పుగా ఉందని కోర్టు తెలిపింది. సాక్షుల వాంగ్మూలాలు అస్పష్టంగా, వైరుధ్యంగా ఉన్నాయి. ఏ మతం ఉగ్రవాదాన్ని సమర్థించదని న్యాయమూర్తి తెలిపారు. కల్నల్ పురోహిత్ బాంబును తయారు చేశాడని లేదా సాధ్వీ ప్రగ్యా బైక్ పేలుడులో ఉపయోగించబడిందని నిరూపించే ఆధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది.తీర్పు ప్రాముఖ్యతతగినంత నమ్మదగిన ఆధారాలు లేనందున, నిందితులందరికీ ప్రయోజనం ఇస్తూ కోర్టు వారిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ తీర్పు దర్యాప్తు సంస్థలపై మరిన్ని ప్రశ్నలను లేవనెత్తింది. ఎన్ఐఏ తీవ్రమైన శిక్షను కోరినప్పటికీ, ఆధారాల లోపం వల్ల నిందితులు విడుదలయ్యారు. ఈ తీర్పు ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దర్యాప్తు ప్రక్రియలో కచ్చితత్వం, ఆధారాల సేకరణ ఈ కేసు ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేసింది.

# ఇప్పటివరకు 20 పరువు హత్యలు

**చెన్నై:** డీఎంకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతల కారణంగా ఇప్పటివరకు 20 పరువు హత్యలు జరిగాయని, ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయిందని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ఆరోపించారు. శివగంగ జిల్లాలో రెండో విడత ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఈపీఎస్ బుధవారం ఉదయం శివగంగ జిల్లా మడపురం ఆలయ వాచ్‌మన్‌గా పనిచేస్తూ లాక్‌పడెత్‌కు గురైన అజిత్‌కుమార్ నివాసానికి వెళ్ళారు.అక్కడ అజిత్‌కుమార్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం అజిత్‌కుమార్ తల్లి, సోదరుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఈపీఎస్ మీడియాతో మాట్లాడుతూ, ఏ నేరం చేయని అజిత్‌కుమార్‌ను అన్యాయంగా లాక్‌పడెత్ చేసిన పోలీసుల వైఖరిని ఖండిస్తూ అన్నాడీఎంకే తరుపున రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ధర్నాలు నిర్వహించినట్లు తెలిపారు. 2021లో డీఎంకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు రక్షణ కరువైందని, శాంతిభద్రలను కాపాడటంలో పోలీసుశాఖ విఫలమైందన్నారు.అన్నాడీఎంకే ప్రభుత్వం ఏర్పాటయ్యాక అజిత్‌కుమార్ సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చిన ఈపీఎస్ ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థికసాయాన్ని



అందజేశారు. ఆ తర్వాత కీళడి ప్రాంతంలోవున్న పరిశోధన కేంద్రాన్ని మాజీమంత్రులు సెల్లూరు రాజు, డాక్టర్ సి.విజయ్‌భాస్కర్, పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఈపీఎస్ మీడియాతో మాట్లాడుతూ 2014వ సంవత్సరం ముఖ్యమంత్రిగా వ్యవహరించిన జయలలిత కీళడి తవ్వకాలకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు.2015 నుంచి 2015 వరకు పరిశోధకులు అమర్‌నాథ్ రామకృష్ణన్ మూడు విడతల పరిశోధన చేశారని, ఆ తర్వాత కేంద్రప్రభుత్వం నుంచి అనుమతి పొంది, 2018లో రాష్ట్ర పురావస్తుశాఖ నేతృత్వంలో 2019 వరకు నిర్వహించిన తవ్వకాల్లో అరుదైన పురాతన కళాకండాలు లభ్యమయ్యాయని, వాటిని అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న పరిశోధనశాలకు పంపించామని వివరించారు. అమెరికాలోని చికాగోలో నిర్వహించిన ప్రపంచ తమిళ మహానాడులో 'కీళడి ఎంతాయ్ మడి' అనే పేరిట ఏర్పాటు చేసి మొట్టమొదటి సారిగా ప్రదర్శన ఏర్పాటు చేసి కీళడి ఘనతను ప్రపంచస్థాయికి తీసుకెళ్లామన్నా రు.2020వ సంవత్సరం నగరంలో జరిగిన 43 పుస్తక ప్రదర్శనలో కీళడి తవ్వకాల విశిష్టతను రాష్ట్రప్రజలు తెలుసుకోవాలన్న ఉద్దేశంతో ప్రత్యేకస్టాళ్లు ఏర్పాటు చేశా మని, రాష్ట్రంలో నిర్వహించిన 39 పురావస్తు పరిశోధనల్లో 33 అన్నాడీఎంకే ప్రభుత్వంలో నిర్వహించినవని తెలిపారు. ప్రస్తుతం కీళడి పేరుతో కొంతమంది రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. వాస్తవాలను మరుగుపరిచిన సీఎం స్టాలిన్ ప్రభుత్వం కీళడి పరిశోధనలు తమవల్లేనని ప్రకటించుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చారిత్రాత్మకమైన కీళడి పరిశోధనలకు మరింత ఘనత చేకూర్చేలా ఆ నివేదికకు కేంద్రప్రభుత్వం అంగీకరించాలని విజ్ఞప్తి చేసిన ఈపీఎస్ ఈ నాలుగేళ్ళ డీఎంకే పాలనలో అన్నిశాఖల్లో అభివృద్ధి కుంటుపడిందని వ్యాఖ్యానించారు.

# అవును, ట్రంప్ చెప్పింది నిజమే

## భారత్‌ది ఒక డెడ్ ఎకానమీ: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, జులై 31:** ఇండియన్ ఎకానమీ గురించి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన సంచలన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల గాంధీ పూర్తిగా సమర్థించారు. ట్రంప్ చెప్పినట్టు ఇండియన్ ఎకానమీ.. డెడ్ ఎకానమీనే అని రాహుల్ అన్నారు. యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్ చెప్పింది నిజమేనని.. ప్రధాని మోదీ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థను చంపేశారని సంచలన కామెంట్స్ చేశారు. మోదీ నే దేశ ఎకానమీని చంపేశారన్నారు. పార్లమెంట్ ఆవరణలో ట్రంప్ చేసిన కామెంట్స్ పై రాహుల్ రియాక్ట్ అయ్యారు.అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమే.. ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈ విషయం తెలుసునని రాహుల్ గాంధీ అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని చెప్పారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు.కాగా, ఇండియా మీద అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిన్నటి నుంచి వరుసగా వ్యాఖ్యలు చేస్తున్నారు. భారత్ పై 25 శాతం సుంకంతోపాటు జరిమానా కూడా విధిస్తామని ప్రకటన చేసిన ట్రంప్.. ఆ తర్వాత ఇండియాది డెడ్ ఎకానమి అంటూ వ్యాఖ్యానించారు. ఇండియా.. రష్యాతో



స్నేహం కోరుకుంటోందని..మిత్ర దేశం అంటూనే భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అక్కసును వెళ్లగక్కుతున్నారు. మన దేశంపై ఇప్పటికే 25 శాతం సుంకాలతోపాటు జరిమానాలు కూడా విధించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేయడమే అందుకు కారణమని తెలిపారు. ఈ నేపథ్యంలో భారత్, రష్యాపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా నాకు సంబంధం లేదు. వారు (భారత్, రష్యాని ఉద్దేశిస్తూ) వారి ఆర్థిక వ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నారు. మేము న్యూ ఢిల్లీలో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నాము. ఎందుకంటే భారత్ అత్యధికంగా సుంకాలు విధిస్తోంది' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులో పేర్కొన్నారు. మాస్కోతో యూఎస్ ఎలాంటి వ్యాపారం చేయట్లేదని కూడా ట్రంప్ ఈ సందర్భంగా స్పష్టంచేశారు.కానీ రష్యా లాగే ఇండియన్ ఎకానమీ కూడా డెడ్ ఎకానమీ అని ట్రంప్ అన్నారు. ఈ రెండు దేశాలు పతనమైన ఆర్థిక వ్యవస్థలను మరింత కిందికి తీసుకెళతాయని, అయితే దానిని తాను అస్సలు పట్టించుకోనంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు...

# వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మంచి

## జనాదరణ ఆక్యుపెన్సీ రేషియో ఎంతంటే

**ఢిల్లీ :**భారతీయులకు అత్యాధునిక, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవం అందించేందుకు ప్రారంభించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మంచి జనాదరణ దక్కుతోంది. ప్రస్తుతం అన్ని రూట్‌లల్లో ఈ రైళ్ల ఆక్యుపెన్సీ రేషియో 100 శాతానికి పైగానే ఉంటోంది. ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ లోక్‌సభలో బుధవారం వెల్లడించారు. రైళ్లల్లో ఉన్న మొత్తం సీట్లకు గాను సగటున ఎందరు ప్రయాణికులు జర్నీ చేశారనే దాన్ని ఆక్యుపెన్సీ రేషియోగా వ్యవహరిస్తారన్న విషయం తెలిసిందే.కేంద్ర మంత్రి ప్రకటన ప్రకారం, 2024-25 సంవత్సరానికి గాను వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో స్థూల ఆక్యుపెన్సీ రేషియో 102.01 శాతంగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకూ ఆక్యుపెన్సీ రేషియో 105.03 శాతానికి చేరుకుంది.సెమీ హైస్పీడ్ వేగంతో ప్రయాణించే వందే భారత్ రైళ్ల కోచ్‌లను ప్రస్తుతం చెన్నైలోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారు చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 144 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు వివిధ



రూట్‌లల్లో నడుస్తున్నాయి. మహారాష్ట్రలో 22 రైళ్లు, మధ్యప్రదేశ్‌లో 8 వందే భారత్ రైళ్లు సేవలందిస్తున్నాయి. ప్రయాణికులకు భద్రమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవం అందించేందుకు రైల్వే శాఖ ఈ రైళ్లల్లో పలు అధునాత ఫీచర్లు అందుబాటులోకి తెచ్చింది. రైలు ప్రమాదాలకు తావు లేకుండా కవచ్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. గంటకు గరిష్ఠంగా 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా వీటిని డిజైన్ చేశారు. యూవీ-సీ డిస్ఇన్‌ఫెక్షన్ వ్యవస్థ, ఏసీ, కుదుపులు లేని ప్రయాణం కోసం సెమీ పర్మనెంట్ కప్లర్స్, సెంట్రల్లీ కంట్రోల్డ్ ఆటోమేటెడ్ డోర్స్ వంటివి ఫీచర్లు ఈ రైళ్లల్లో ఉన్నాయి. ఈ రైళ్లల్లోని కోచ్‌లల్లో సీసీటీవీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు. ఎమర్జెన్సీ అలార్మ్ బటన్, టాక్ బ్యాక్ యూనిట్స్, అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎయిరోసాల్ ఆధారిత ఫైర్ డిటెక్షన్ అండ్ సప్రెషన్ సిస్టమ్, దివ్యాంగుల కోసం ప్రత్యేక లావెటరీల వంటివి కూడా ఏర్పాటు చేశారు.ప్రస్తుతం వందే భారత్ రైళ్లల్లో కోచ్‌ల సంఖ్య 8, 16, లేదా 20గా ఉంది. చైర్ కార్ కోచ్‌లో ఒక రకమైన సీటింగ్, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్‌లో మరో వర్షన్ సీటింగ్‌ను ఏర్పాటు చేశారు. అయితే, కొన్ని రూట్‌లల్లో కోచ్‌ల సంఖ్యను పెంచాలని కూడా ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా హెూంగార్డ్స్

## డీజీకి అదనపు బాధ్యతలు

**ఢిల్లీ :**పోలీస్ కమిషనర్ గా హెూంగార్డ్స్ డీజీ ఏజీఎంయూటీ క్యాడర్ కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి ఎస్బీకే సింగ్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా ఉన్న సంజయ్ అరోరా పదవీకాలం జూలై 31 తో ముగిసింది.దాంతో ఆయన స్థానంలో కొత్త పోలీస్ కమిషనర్‌గా సింగ్‌ను నియమించారు. అవుట్ గోయింగ్ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా నుంచి ఎస్‌బీకే సింగ్



బాధ్యతలు స్వీకరించారు. సంజయ్ అరోరా తర్వాత ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా ఎవరిని నియమించాలనే విషయంలో తీవ్ర తర్జనభర్జనలు జరిగాయి. వేరే రాష్ట్ర క్యాడర్‌కు చెందిన వ్యక్తిని నియమించాలా లేదంటే ఢిల్లీ-యూటీ క్యాడర్‌కు చెందిన వ్యక్తిని నియమించాలా..? అనే విషయంలో తీవ్ర మంతనాలు జరిపారు.చివరకు 'అరుణాచల్ ప్రదేశ్, గోవా, మిజోరాం, యూనియన్ టెరిటరీస్‌క్యాడర్‌కు చెందిన ఎస్బీకే సింగ్‌ను ఢిల్లీ నగర నూతన పోలీస్ కమిషనర్‌గా నియమించారు.

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్

## ముందస్తు బెయిల్ రద్ద

**ఢిల్లీ, జులై 31:** ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్ విచారణలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అవినీతి కేసులో సంజయ్‌కు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ (గురువారం) ధర్మాసనం ఆదేశాలు జారీ చేసిందిఅగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో ఆయనపై ఏపీ ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో



సంజయ్‌కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టి ధర్మాసనం ఇవాళ తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా హైకోర్టు తీర్పుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్‌ను పూర్తి చేసినట్టు ఉందని వ్యాఖ్యానించింది.

# అన్ని చర్యలు తీసుకుంటాం

## ట్రంప్ టారిఫ్‌పై మంత్రి పీయూష్ గోయల్ ప్రకటన

**న్యూఢిల్లీ:** ట్రంప్ ప్రకటించిన 25 శాతం సుంకంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. టారిఫ్‌ల వల్ల కలిగే పరిణామాలపై స్టడీ చేస్తున్నట్లు చెప్పారు. అన్ని చర్యలు తీసుకుంటాం.. ట్రంప్ టారిఫ్‌పై మంత్రి పీయూష్ గోయల్ ప్రకటన జాతీయ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని



చర్యలు తీసుకోనున్నట్లు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్అన్నారు. భారతీయ ఉత్పత్తులపై 25 శాతం సుంకాన్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేసిన నేపథ్యంలో.. ఇవాళ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ లోక్‌సభలో ఆ అంశంపై మాట్లాడారు. సుమోటో స్టేట్మెంట్ ఇచ్చిన ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌ల వల్ల కలిగే పరిణామాలను స్టడీ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. కొత్త పన్ను విధానం ఆగస్టు ఒకటో తేదీ నుంచి అమలులోకి రానున్నట్లు ట్రంప్ వెల్లడించిన విషయం తెలిసిందే. భారత్‌ది డెడ్ ఎకానమీ అని ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. బలహీనమైన ఆర్థిక వ్యవస్థ నుంచి భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా అవతరించినట్లు ఆయన చెప్పారు.

# ఉగ్రవాదం ఎన్నడూ కాషాయం కాలేదు,

## కాదు, కాబోదు : దేవేంద్ర ఫడ్నవీస్



**న్యూఢిల్లీ,:** ఉగ్రవాదం గతంలో ఎన్నడూ కాషాయంరంగు పులుముకోలేదని, పులుముకోదని, భవిష్యత్తులో కూడా పులుముకోబోదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వ్యాఖ్యానించారు. మాలేగావ్ ) బ్లాస్ట్ కేసు లో ఏడుగురు నిందితులను ఇవాళ నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా ప్రకటించడంపై ఆయన స్పందించారు.మాలేగావ్ బ్లాస్ట్ కేసులో బీజేపీ మాజీ ఎంపీ ప్రగ్యా సింగ్ ఠాకూర్ సహా ఏడుగురు నిందితులను ఎన్ఐఏ స్పెషల్ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఆ పేలుడు ఘటనతో వారికి సంబంధం ఉన్నట్లుగా ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు వ్యాఖ్యానించింది. కాగా 2008 సెప్టెంబర్ 29న ముంబైకి 200 కిలోమీటర్ల దూరంలోని మాలేగావ్‌లోని మసీదు దగ్గర టూవీలర్‌కు అమర్చిన బాంబు పేలి ఆరుగురు మృతిచెందారు. మరో 101 మంది . దాదాపు 17 ఏళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో తీర్పు వెలువడింది.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# దివ్యాంగులకు 6000 రూ. పెన్షన్ డబ్బులు పెంచి ఇవ్వాలి





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తుడుం జితేందర్ "తెలంగాణ పత్రిక" జూలై 31**తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని ఆరోపించారు. 20 నెలలుగా వికలాంగులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వితంతులు, నేత, గీత కార్మికులు ప్రతినెల రూ. 2వేలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ. 20వేల కోట్లు కేటాయించిందని, ఆ రూపాలు పేదవాలైన వికలాంగులు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళల పెన్షన్ డబ్బులేనని, ఎవరివి ఎవరికి ఇచ్చినట్లు అని ప్రశ్నించారు. కాళ్లు చేతులు లేని పేదవారి డబ్బులు తీసి భూములు ఉన్నవారికి ఇస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులకు, పెన్షన్ డబ్బులు పెంచి ఇవ్వాలని జిల్లా మహిళ అధ్యక్షురాలు కాలువ సుగుణ, డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ... టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రేవంత్‌రెడ్డి వికలాంగులకు రూ. 6వేలు, వృద్ధులు, వితంతులకు చేయూత పెన్షన్ రూ. 4వేలుకు పెంచి ఇస్తామని మేనిఫెస్టోలో హామీనిచ్చారన్నారు. వికలాంగులు, వృద్ధులు, వితంతులకు పెన్షన్ ఇవ్వాల్సిందేనని, డిమాండ్ చేశారు. పెన్షన్ పెంచి ఇస్తారా లేదా అనేది తేల్చుకోవడం కోసమే ఆగస్టు 13న చలో హైదరాబాద్ మహాగర్జన నిర్వహిస్తున్నామన్నారు. పేదవారి ఆకలి బాధ తెలుసు వికాలాంగులు, వృద్ధులు, వితంతుల హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. భూములు ఉన్నవారికి ప్రభుత్వం రుణమాపీలు చేస్తుంది, రైతు భరోసా ఇస్తుంది కాని కాళ్లు చేతులు లేని వికలాంగులకు పెన్సన్ పెంచి ఇవ్వడానికి మనస్సు రావడం లేదని లేనివాడిని కొట్టి ఈ ప్రభుత్వం ఉన్నవాడికి పెడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు, వృద్ధులు, , పాల్గొన్నారు

# జిల్లా కళ బృందం ద్వారా మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం




**వాంకిడి జూలై 31 (తెలంగాణ పత్రిక):-** తెలంగాణ సంస్కృతి సారథి, కొమరం భీం జిల్లా పౌర సంబంధ శాఖ వారి ఆధ్వర్యంలో వర్ష కాలంలో వచ్చే వ్యాధులపై కళా జాతర బృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నిర్వహించారు. తెలుగు, హింది మరియు మరాఠీ భాషల్లో పాటల రూపం లో ప్రజలకు అర్థమయ్యే విధంగా కళాకారులు తెలియచేశారు. వర్షాకాలం లో ఇంటి ఆవరణ చెత్త చెదారం లేకుండా,నీళ్ళు నిల్వ ఉండకుండా చూసుకోవాల న్నారు.దోమలు, ఈగలు పెరగకుండా ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, విష జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్త పడాలని వారు సూచించారు.ఈ కార్యక్రమం లో కళాకారులు పవార్ మోహన్ నాయక్,గొడిసెల బాపు, మరప పురుషోత్తం, కోదారి సోమశేఖర్, గొమ్మగోని వెన్నల మరియు గుండా శిరీష పాల్గొన్నారు.

# స్మార్ట్ కార్డులు త్వరగా అందించాలి



- ప్రత్యేకత లేని ఈ డెమో కార్డులతో ప్రజా ధనం వృధా అవుతుంది
- కరోనా సమయంలో రేషన్ కార్డు ఉన్న లేకున్నా అందరికి రేషన్ ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 31 :** కుటుంబ సభ్యుల వివరాలతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం త్వరగా అందించాలని రేషన్ బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందిస్తే బాటుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. గుడిహత్నూర్ మండల కేంద్రంలో గల రైతువేధికలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అదనపు కలెక్టర్, గ్రంథాలయ చైర్మన్, డీఎస్ఓ ఆర్డిఓ అధికారులు హాజరయి జిల్లా కలెక్టర్ తో కలిసి 198 మంది రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడారు. పెండింగులో ఉన్న రేషన్ కార్డులను త్వరగా పూర్తి చేసి స్మార్ట్ కార్డులను అందజేయాలని అన్నారు. కరోనా సమయంలో అందరికి ఉచితంగా బియ్యం అందజేసి కంటికి రెప్పలా కాపడుకున్నది కేసీఆర్ ప్రభుత్వమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుజాతనగర్ ప్రధాన రహదారిపై రెండు కార్లు డి







- స్వల్ప గాయాలు నుజ్జునుజ్జైన రెండు కార్లు
- పెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై కఠినంగా
- శిక్షించాలని. ఆ ప్రాంత ప్రజల కోరుకుంటున్నా రూ

**కొత్తగూడెం ఆర్ సి**

**జూలై 31 (తెలంగాణ పత్రిక)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని వేపులగడ్డ గ్రామ శివారులోని పెట్రోల్ బంకు వద్ద. రెండు కార్లు గుద్దుకోవడం జరిగింది. కార్లో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాలయి. ఆసుపత్రికి తరలించిన స్థానికులు. ఒక పుట్టినరోజు వేడుకల్లోకి సందర్భంగా. రోడ్డుకి విరివేపాకుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటంపై. అటుగా వస్తున్న వాహనాలు కనపడక. కారణమయ్యాయి. ఇలాంటి పక్షులకు అనుమతిస్తున్న. గ్రామ పంచాయతీ సిబ్బంది. అధికారులు. పై చర్య తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు ఎటువంటి అనుమతులు లేకుండా రోడ్డుకు ఇరువైపులా పుట్టినరోజు వేడుకలుకొరకు నిర్మిస్తున్న ఫ్లెక్సీలు ఈ విషయంపై మున్సిపల్ అధికారులను సుజాతనగర్ గ్రామ ప్రజలు అడగగా ఎటువంటి అనుమతులు లేవని వారు చెప్పడం జరిగింది. ఫ్లెక్సీలు కట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని. మరెన్నో ప్రమాదాలకు దారి తీస్తాయని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు.

# బోథ్ ఎస్టీ బాలుర హాస్టలో దారుణం

**విద్యార్థులు తినేఅన్నంలో పురుగులు వస్తున్నాయి సా.**
**రూ.లిఅని అడిగితే తాట.తీస్తా అంటున్న వార్డెన్**
**విద్యార్థులను కొట్టిన ఉపాధ్యాయుడు ను సస్పెండ్ చేయా**
**ఎఐఎస్ఫ్ బోథ్ మండల అధ్యక్షులు మున్సిఫ్**





**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 31 :-** అదిలాబాద్ జిల్లా బోద్ మండలంలో ని స్థానిక ఎస్టీ బాలుర హాస్టల్ లో దారుణం.. పిల్లలు తినే అన్నంలో పురుగులు.... ఇదేం సార్ నీ ప్రశ్నిస్తే తాటతీస్తా అంటున్న వార్డెన్... దీనిపై విద్యార్థులు తీవ్రంగా అసంతృప్తిని వ్యక్తం చేశారు.హాస్టల్‌లో ఇచ్చిన భోజనంలో పురుగులు కనిపించాయి. ఈ విషయాన్ని విద్యార్థులు వార్డెన్‌కు తెలియజేసినప్పుడు, వార్డెన్ దాన్ని సీరియస్‌గా తీసుకోవడం కాదు, బదులుగా విద్యార్థులపై దాడి చేసినట్లు సమాచారం.ఇది చాలా బాధాకరం మరియు విద్యార్థుల హక్కులకు, రక్షణకు విరుద్ధంగా ఉన్న చర్య. హాస్టల్ అనేది విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం ఉండాల్సిందే కానీ ఇలాంటివి చెల్లదు.మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని మా డిమాండ్లు: ఈ ఘటనకు బాధ్యుడైన ఉపాధ్యాయుడును తక్షణమే సస్పెండ్ చేయాలి.. ఆహార నాణ్యతపై మరియు దాడి ఘటనపై స్వతంత్ర విచారణ జరపాలి.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.. హాస్టళ్లలో ఆహార నాణ్యతపై క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలి.. విద్యార్థుల ఫిర్యాదులను గౌరవించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి విద్యార్థుల గొంతును అణిచివేయడం కాదు ం వినాలి, గుర్తించాలి, పరిష్కరించాలి. ప్రభుత్వ అధికారుల నుంచి తక్షణ

# శ్రీ రాజరాజేశ్వర నిత్యాన్నదానమునకు ఒక లక్ష ఒక రూపాయల విరాళం.




**వేములవాడ జులై 31 తెలంగాణ దినపత్రిక** హన్మకొండ వాస్తవ్యులైన శ్రీమతి – శ్రీ పావని – ప్రతాప్ గార్లు, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదానం ట్రస్ట్ కు ఒక లక్ష ఒక రూపాయి విరాళంగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి జి. శ్రవణ్ కుమార్ మరియు డొనేషన్ కౌంటర్ క్లర్క్ శ్రీమతి రుద్ర సమీర గార్లకు అందజేశారు. అన్నదానానికి విరాళం అందజేసిన దాతలకుకార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

# ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర వెళ్లే మార్గాన్ని పరిశీలించిన

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**



**పుల్కల్ (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి జూలై 31** తెలంగాణ లో అధికార కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమైంది ఏఐసీసీ రాష్ట్ర వ్యవ్యారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆరు నియోజకవర్గాలు ఏడు రోజులపాటు పాదయాత్ర చేయనున్నారు తొలి దఫాలో పరిగి, ఆందోల్, ఆర్మూర్ ఖానాపూర్ చొప్పదండి వర్ధన్నపేట సెగ్మెంట్లలో పర్యటిస్తారు ప్రతి ఉమ్మడి జిల్లాలోని ఒక నియోజకవర్గంలో పాదయాత్ర చేయనున్నారు ఆందోల్ సెగ్మెంట్ పాదయాత్ర పర్యటనలో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ చౌటకూర్ మండల పరిధిలోని శివంపేట్ నేషనల్ హైవే పై కొనసాగే పాదయాత్ర రోడ్డు మార్గాన్ని బుధవారం పరిశీలించిన మంత్రి దామోదర రాజనర్సింహ కార్యక్రమంలో చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నత్తి దశరథ్ జిల్లా నాయకులు వినయ్ గౌడ్, శివంపేట గ్రామ అధ్యక్షుడు మల్లికార్జున్ గౌడ్, రామస్వామి, అశోక్ సాగర్ రెడ్డి

# బిఆర్ఎస్ అర్బన్ మండల మహిళా అధ్యక్షురాలు 50 మంది మహిళలతో కాంగ్రెస్ పార్టీలో చేరిక




**- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, జూలై,31, తెలంగాణ పత్రిక.**

వేములవాడ అర్బన్ మండల బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నాగారం కనకవ్వ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో 50 మంది మహిళలతో కాంగ్రెస్ పార్టీలో చేరిక.ప్రభుత్వ విప్ కామెంట్స్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని నేడు సాదరంగా ఆహ్వానిస్తున్నాను.నేటి నుండి వారు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు వారి బాగోగులు కాంగ్రెస్ పార్టీ చూస్కుంటుంది



.ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. కొత్త పాత అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టి బలోపేతానికి కృషి చేయాలి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు 20 వెల కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.లోన్ బీమా ప్రమాద బీమా వంటి పథకాలను ప్రవేశ పెట్టారు బీసీలకు కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీ చేరడం జరిగిందని మహిళా తల్లులు చెప్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అన్నీ వర్గాల వారికి అండగా ఉంటుంది.గెలిచిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం.ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు,200 యూనిట్లు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేస్తున్నాం.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ.ప్రజా సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్ పార్టీలో కి రావాలి..రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలి.

# దంపతులు ఇరువురికి ప్రశంశ పత్రాలు



**కామారెడ్డి ,జూలై 31,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** ఆనందిత్ ఫౌండేషన్ నిర్మల్ జిల్లా వారు యువత కు డ్రగ్స్ కు బానిసలుగా మారకుండా,దాని వల్ల కలిగే నష్టాలు ఇబ్బందులు వివరిస్తూ చైతన్యం కల్పించడానికి ఆ సంస్థ పాటలు,కవితలు పోటీని నిర్వహించి పుస్తకం రూపం లో తీసుకరానున్నారు.వారు నిర్వహించిన పోటీల్లో ఉత్తమ చైతన్యం కల్గించే రచనలు చేసినందులకు కామారెడ్డి జిల్లా దోమకొండ కళాశాల జూనియర్ లెక్చర్ శేషారావు వైద్య,అంగన్వాడీ టీచర్ ఉమారాణి వైద్యను అభినందిస్తూ ఆ సంస్థ కార్యదర్శి అనిల్ దుగ్గి సి.ఇ. ఓ లక్ష్మణ్ వాడెకర్,ప్రశంశ పాత్రలను అందించి కవులను అభినందించారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
Epaper.Telanganapatrika.in



# లిఫ్ట్ ఇరిగేషన్ డిజిటల్ సర్వేను

## పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 31:-** ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని నేరడిగొండ మండలం లోని బుగ్గారం,తేజాపూర్, పొచ్చెర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సర్వే తేజాపూర్ సమీపంలో జరగగా సర్వే పనులు పరిశీలించి అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద బుగ్గారం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2800 ఎకరాలకు సాగునీరు అందుతుంది అని అన్నారు అదేవిధంగా తేజాపూర్ పొచ్చెర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా 4 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది అని అన్నారు. ఈ రెండు సర్వేలు పూర్తి కాగానే పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సర్వే పూర్తి చేసి పనులు మొదలు పెడతాము అని అన్నారు. అదేవిధంగా పిప్రీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 3000 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది అని అన్నారు. ఈ సర్వే ప్రైవేటు సంస్థ అయినటువంటి నా భూమి నా హక్కు సివిల్ సర్వేస్ కంపెనీ ద్వారా డిజిటల్ సర్వే చేయడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డిప్యూటీ ఇంజనీర్ భీంరావ్ అలాగే మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు..

# విద్యార్థుల వివరాలు ఆన్లైన్లో నమోదు

## చేయాలి డీఈఓ వెంకటేశ్వర్లు



**సంగారెడ్డి జూలై 31 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..** సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు పంపిణీ చేసిన యూనిఫామ్, టెస్ట్ బుక్స్ పుస్తకాల వివరాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. చాలామంది ప్రధానోపాధ్యాయులు వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం లేదని అలాంటివారు అందరు కూడా ఆన్లైన్లో బుక్స్ టెక్స్ట్ బుక్స్ యూనిఫార్మ్స్ అన్నింటినీ ఆన్లైన్లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. మండల విద్యాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నమోదు చేయించేలా చూడాలని ఆయన పేర్కొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన

## మందులు అందుబాటులో ఉంచుకోవాలి

**- కల్లెడ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.**



**జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జూలై 31** ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు.ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముళ్ల చెట్లు తొలగి ంచి వెంటనే శానిటేషన్ చేపించాలని,పేషంట్ల గదులలో శు భ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అధికారులకు సూచించారు.ఓపి సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశిం చారు.ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్,కల్లెడ పిహెచ్ సెంటర్ డాక్టర్ సౌజన్య సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- జిల్లా సెక్టోరల్ అధికారి సత్యనారాయణ**



**బుగ్గారం మండలం (తెలంగాణ పత్రిక) జూలై 31** ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా సెక్టోరల్ అధికారి చిప్ప సత్యనారాయణ సూచించారు. బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట కార్మికులు మధ్యాహ్న భోజనం కు సంబంధించిన వంట సిలిండర్ పొయ్యి పైన మాత్రమే వండాలని అన్నారు. వంట సమయంలో శుచి శుభ్రత పాటించాలని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.భోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రంగా కడగాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి,సిఆర్పి పురుషోత్తం పాల్గొన్నారు

# భక్తుల వసతి గృహా

## నిర్మాణానికి భూమి పూజ.



**రాయికల్ జూలై31(తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని పురాతన మన శివాలయం ఆవరణలో గురువారంరోజున మన శివసేవకుల ఆధ్వర్యంలో దాతలు సామల్ల రాజకిరణ్-సునీత, సామల్ల రాజ్ చరణ్-మేఘన, సామల్ల రాజ్ కరణ్ ల సహకారంతో లక్ష రూపాయల వ్యయంతో భక్తుల కోసం వసతి గృహా నిర్మాణానికి భూమిపూజ చేశారు. శివాలయానికి దూర ప్రాంత నుండి వచ్చేభక్తులు బస చేయడానికి ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా దాతల సహకారంతో వసతి గృహ నిర్మాణం చేపట్టినట్టు శివసేవకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటలిజెన్స్ అడిషనల్ ఎస్పీ

## గౌస్ బాబా పదవి విరమణ

**- పాల్గొన్న జగిత్యాల జోనల్ ఇంటలిజెన్స్ అధికారులు,సిబ్బంది**



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 31** అఇంటెలిజెన్స్ కరీంనగర్ రీజినల్ అధికారి,అడిషనల్ ఎస్పీ ఎండి గౌస్ బాబా పదవి విరమణ చేయగా పదవి విరమణ సందర్భంగా జరిగిన ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాల ఇంటెలిజెన్సీ విభాగం జగిత్యాల జోనల్ ఇన్స్పెక్టర్ బాణాల రాజేందర్, ఎస్సై వెంకన్న,జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ వావిలాల గంగాధర్, ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాస్,కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వర్లు,రియాజ్,ఫీల్డ్ అధికారులు రషీద్,రాము,శ్రీధర్ రావు, కొమురయ్య,హోంగార్డులు సంపత్,తిరుపతి లు పాల్గొని అడిషనల్ ఎస్పీ గౌస్ బాబాకు పుష్ప గుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం సిబ్బంది అడిషనల్ ఎస్పీ గౌస్ బాబా సేవలను కొనియాడారు.కాగా ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల,కరీంనగర్,పెద్దపెల్లి అధికారులు,సిబ్బంది,మిత్రులు శ్రేయోభిలాషులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# బీఈడీ అభ్యర్థుల పాదయాత్రను

## విజయవంతం చేయండి



**సూర్యాపేట జూలై 31 (తెలంగాణ పత్రిక)** సూర్యాపేట జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బీఈడీ అభ్యర్థులకు గత 27 సంవత్సరాల(స్కూల్ అసిస్టెంట్లకు డీఎస్సీలో 30% డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోట, 70% ప్రమోషన్లకు ఇవ్వడాన్ని) నుండి డీఎస్సీలో జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ, అలాగే ప్రభుత్వం సమగ్ర శిక్ష అభియాన్ అభ్యర్థులకు డీఎస్సీలో 10 శాతం వెయిటేజ్ను ఖండిస్తూ, నిరసన తెలియజేస్తూ, ఆగస్టు 3 నుండి 7 ఆగస్టు వరకు తెలంగాణ బిఈడి అభ్యర్థుల సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన మహా పాదయాత్ర శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం యాదగిరిగుట్ట నుండి ఎస్సీఈఆర్టీ (విద్యా కమిషన్) వరకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘం ఉపాధ్యక్షులు కోటగిరి కిరణ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సలవాది పాండు గారు, సూర్యాపేట జిల్లా బీఈడీ అభ్యర్థుల సంఘం అధ్యక్షులు మచ్చ సతీష్ కుమార్, సరస్వతి, హైమావతి, గుండెబోయిన వినయ్ కుమార్, గోడిశాల బిక్షపతి, ఉయ్యాల నర్సయ్య, తదితర గ్రంథాలయ బీఈడీ అభ్యర్థుల సమక్షంలో పిలుపునివ్వడం జరిగింది.

# వరి పంటలో కాళీ బాటలు

## తిపిస్తున్న అధికారిని. శ్రీలత.



**అక్కంపేట మండల్..31. తెలంగాణ పత్రిక.** వరి పంటలో కాలి బాటలు తీయడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల దూరం కాలిబాటలు తీయవలసి ఉంటుంది కన్నా కరుణాకర్ గారి పొలంలో స్వయంగా దిగి కాలిబాటలను తీపించడం జరిగింది మరియు వాటి ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు.వరి పంటలో కాళీ బాటల ప్రయోజనాలు - గాలి ప్రసరణ: కాళీ బాటలు తీయడం వల్ల వరి పంటకు గాలి ప్రసరణ మెరుగుపడుతుంది, ఇది మొక్కల ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది.- కలుపు నియంత్రణ: కాళీ బాటలు తీయడం వల్ల కలుపు మొక్కలను నియంత్రించవచ్చు, ఇది వరి పంట దిగుబడిని పెంచుతుంది.- పురుగుల నియంత్రణ: కాళీ బాటలు తీయడం వల్ల పురుగుల బెడదను తగ్గించవచ్చు, ఇది వరి పంటను రక్షిస్తుంది- ఈ లాభాలను రైతులకు వివరించి స్వయంగా తానే పొలంలో దిగి ఆలీ బాటలు తీపించడం జరిగింది..

# గంజాయి పట్టివేత

**వాంకిడి జూలై 31 (తెలంగాణ పత్రిక):**



363 జాతీయ రహదారి పై వాహనాల తనిఖీల్లో పోలీసులు రెండు కిలోల గంజాయిని పట్టు కున్నారు. ఎస్సై ప్రశాంత్ వివరాల ప్రకారం..వాంకిడి మండలం లోని ఉదయం ఇంధాని క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీల్లో ద్విచక్ర వాహనం పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా ,వారి వద్ద 2 కిలోల గంజాయిని పోలీసులు గుర్తించారు.అనంతరం వారివద్ద నుండి గంజాయిని చేసుకుని, ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించమని ఎస్సై ప్రశాంత్ తెలపారు.

# దమ్మన్నపేట మోడల్ స్కూల్ లో ఆన్ లైన్ తరగతులు

## ప్రారంభించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝ





**హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 31** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట, మండలంలోని దమ్మన్నపేట, గ్రామం లో తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను కేకే మహేందర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని వాడిని సద్వినియోగపరచుకొని ముందుకు సాగాలని తెలుపుతూ ఈ ఆన్ లైన్ తరగతుల కోసం వివరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కోమిరిశెట్టి విజయ, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం నరసయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమిరి శెట్టి తిరుపతి, బీసీ అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు తోపాటు మండలంలోని ప్రజా ప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ప్రణాళిక బద్ధంగా ఓదెల మల్లన్న

## ఆలయ అభివృద్ధికి కృషి





**- ఓదెల ఆలయానికి కొత్త పాలకవర్గాన్ని నియమించిన ప్రభుత్వం. నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు.**

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు .**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 31 ( తెలంగాణ పత్రిక )** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఓదెల మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి తాజాగా కొత్త పాలకవర్గాన్ని నియమించింది. పాలకవర్గ సభ్యులను ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య నూతన పాలకవర్గ సభ్యులు జంగం కొమురయ్య, కోదాటి మనోహర్రావు, జీలుక రవీందర్, కట్కూరి సమ్మిరెడ్డి, కొండ శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్, నాగపురి రవి గౌడ్ , చీకట్ల మొండయ్య, తీర్థాల రాజారం, వీరవేని రవి, ఉప్పుల శ్రావణ్ కుమార్, గంటా రమేష్, సామల యమునను ఘనంగా సన్మానించితదుపరి పాలకవర్గం సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ.పెద్దపల్లి జిల్లాకు ప్రసిద్ధి చెందిన ఓదెల మల్లన్న ఆలయం రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా నిలుస్తోందని చెప్పారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. పాలకవర్గ సభ్యులు సేవా భవంతో పనిచేస్తూ ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలక వర్గ సభ్యులతో పాటు ఓదెల, సుల్తానాబాద్ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్లు, కార్యకర్తలు, జిల్లా పద్మశాలి సేవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి భవన్ ని సందర్శించిన

## గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల




**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 31 ( తెలంగాణ పత్రిక )** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఈరోజు హైదరాబాద్ లోని చారిత్రాత్మకమైన రాష్ట్రపతి భవన్ ను సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా విద్యార్థులు రాష్ట్రపతి భవన్ చరిత్ర, నిర్మాణ శైలి, ఇందులో ఉన్న ముఖ్యమైన సదుపాయాల గురించి తెలుసుకున్నారు. అక్కడి గైడ్ల సహాయంతో వారికి ప్రాంగణంలోని ప్రధాన హాల్స్, సమావేశ మందిరాలు రాష్ట్రపతి అధికారిక కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాలపై పూర్తి అవగాహన కలుగజేయబడింది. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి అధికారిక నివాసాల్లో ఒకటైన ఈ భవన సముదాయం విద్యార్థుల్లో జాతీయ గౌరవాన్ని, ప్రజాస్వామ్య పరిరక్షణపై అవగాహనను పెంపొందించేందుకు ఒక అద్భుతమైన వేదికగా నిలిచిందన్నారు. ఈ సందర్శన విద్యార్థులకు ఒక స్ఫూర్తిదాయకమైన అనుభూతిని కలిగించిందని తెలిపారు. విద్యార్థుల్లో జాతీయతాభావన, చరిత్ర పట్ల గౌరవం, ప్రభుత్వ వ్యవస్థలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి ప్రయాణాలు ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్శన ఏర్పాట్లు చేయడంలో సహకరించిన అధికారులకు, రాష్ట్రపతి భవన్ సిబ్బందికి గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్శనలో కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, దీపిక, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణాలను

## పరిశీలించిన జీవన్ రెడ్డి



**సారంగాపూర్ మండలం (తెలంగాణ పత్రిక) జూలై 31** సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు భూమి పూజ చేస్తున్న స్థలాలను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల జమున రాజిరెడ్డి ,రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సొంతింటి కలను నిజం చేసిన ఎమ్మెల్యే సంజయ్

## కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులు



**మల్లాపూర్ జూలై 31 (తెలంగాణ పత్రిక)** మల్లాపూర్ మండలం లోని మొగిలిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ లబ్ధిదారులు గడ్డం రూప.వెంగాల మానస.చిట్యాల లావణ్య. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు మాట్లాడుతూ గ్రామానికి చెందిన అనేకమంది ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ అర్హుల జాబితాలో తమ పేర్లు రాలేవని పలువురు ఆవేదనతో మమ్మల్ని సంప్రదించగా ఇట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే అనేక కుటుంబాలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రోసిడింగులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు గా ఉండి రానివారు ఎవరైనా ఉంటే మమ్మల్ని సంప్రదిస్తే తప్పకుండా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం చేస్తామని మీకు కూడా ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అధికారంలో ఉన్న లేకున్నా ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందజేయడానికి కృషి చేస్తామన్నారు. స్థానిక బిఆర్ఎస్ నాయకులు దండవేణి వెంకటరెడ్డి మోకు ప్రవీణ్ రెడ్డి గాండ్ల బక్కన్న చెట్లపెల్లి ప్రకాష్ గౌడు ప్రభాకర్ రెడ్డి రవీందర్ కాషాన్న నర్షయ్య పాండు శ్రీనివాస్ గౌడు తదితరులు పాల్గొన్నారు.

# సెల్లర్ల పై మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు



**పెద్దపల్లి ప్రతినిధి జూలై 31 ( తెలంగాణ పత్రిక )** పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని ఇంతవరకు సెలవులకు ఎన్ని పర్మిషన్ ఇచ్చారు. పర్మిషన్ ఇయ్యకుండా ఎంతమంది నిర్మించుకున్నారు. ఇల్లీగల్గా నిర్మించిన సెల్లర్ల పై ఎలాంటి చర్యలు తీసుకున్నారు.వాటి యొక్క పూర్తి వివరాలు సమాచారం హక్కు చట్టం ద్వారా ఇవ్వాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ కు వోద్నాల తిరుపతి.పిర్యాదు చేశారు

# మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో



**మందమర్రి టౌన్ జులై 31 (తెలంగాణ పత్రిక)** బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, బాల్క సుమన్, ఆధ్వర్యంలో మంచిర్యాల మరియు ఆసిఫాబాద్ రెండు జిల్లాల బి ఆర్ ఎస్ వి జిల్లా స్థాయి విద్యార్థి సదస్సు నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం- బి ఆర్ ఎస్ వి, రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఐపీఎస్ అధికారి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఆసిఫాబాద్ ఎమ్మెల్సీ కోవా లక్ష్మి,మాజీ వాటర్ బోర్డు చైర్మెన్ వేముల ప్రకాశ్, మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, పాల్గొంటారుకావున బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థి విభాగం మరియు యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు,పార్టీ శ్రేణులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొనగలరు.

# పస్రా లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మిక తనిఖీ





## - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ఏటూరునాగారం(ములుగు) జులై31 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జ్వరంతో వచ్చిన ప్రతి వ్యక్తికి మలేరియా, డెంగ్యూ రక్తపరీక్షలను నిర్వహించి మెరుగైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పసర వైద్యాధికారిణి డాక్టర్ సుహానాను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ల్యాబ్ టెక్నీషియనుతో రూమును మలేరియా, డెంగ్యూ ఆర్డిటి పరీక్షలకు సరిపడా టెస్టు పరికరాలు , ల్యాబ్ రియేజెంట్ ఉన్నాయా అడిగి తెలుసుకుని లేనియెడలసమకూర్చుకోవాలని లాబ్ టెక్నీషియన్కు తెలిపారు.అనంతరం మందుల నిల్వల గదిని చూసి వర్షాకాలానికి సరిపడే మందులు అందుబాటులో ఉంచుకోవాలని వాటితో పాటు అత్యవసర మందులైన, పాముకాటు కుక్క కాటు వ్యాక్సిన్ లను నిల్వ ఉంచుకోవాలని ఫార్మసిస్టుకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పస్ర వైద్యాధికారిణి డాక్టర్ సుహానా, ఫార్మసిస్ట్ శారద, స్టాఫ్ నర్సులు సంధ్య, రమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, సిబ్బంది, పాల్గొన్నారు.

# కళాశాలలో విష సర్పాల విన్యాసాలు

- అరకొరగా ఆహార పదార్థాలు పంపిణీ
- ప్రతిక్షణం భయం భయంగా గడుపుతున్న విద్యార్థునులు!
- కళాశాల సమస్యలపై కనీస బాధ్యత లేని ప్రిన్సిపల్?
- కంటికి కానరాని కొత్త మెనూ! నేటికీ అర్ధాకలి?
- స్నానాల గదుల్లో కనిపించని విద్యుత్ దీపాలు






**అశ్వారావుపేట జూలై 31 తెలంగాణ పత్రిక)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు ప్రతి యాట కోట్ల రూపాయలు కేటాయించి కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ఉండేందుకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆయా శాఖకు సంబంధించిన అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రభుత్వ విద్యను పెరుగుపరిచే విధంగా ఉపాధ్యాయులు వ్యవహరించాలి అంటూ ప్రచారం చేసింది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు తమ ఇంటిని కూడా మరిచే విధంగా నాణ్యమైన విద్యను అందించాలంటూ ప్రిన్సిపాల్ లకు ఆదేశించింది. అయితే ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కే వంద ఉపాధ్యాయులు ఆదేశాలను భూస్థాపితం చేసినట్లు ఆరోపణలు భారీ స్థాయిలో వినిపిస్తున్నాయి అంతేకాకుండా కళాశాలలో ఉన్న సమస్యలను గాలికి వదిలేసి కేటాయించిన నిధులను సైతం మింగేస్తూ అంటి అంటున్నట్లుగా ముట్టి ముట్టినట్లుగా వ్యవహరిస్తున్నారు. విద్యాలయాల్లో కనీస సదుపాయాలు అందించడంలో కొంతమంది టీచర్లు పూర్తిస్థాయిలో విఫలం అవుతున్నట్లు తెలుస్తుంది. దీంతో విద్యార్థులను భయభ్రాంతులకు గురు కావటమే కాకుండా తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో పిల్లలకు భద్రత పై ఆందోళన చెందుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల పరిధిలో గల గుమ్మడిపల్లి గ్రామ సమీపంలోని ప్రభుత్వ ఏర్పాటు చేసిన గిరిజన డిగ్రీ కళాశాలలో సమస్యలు రోజు రోజుకీ వివాదాస్పదంగా మారుతున్నాయి. కళాశాల ప్రాంగణం నందు పారిశుద్ధ్య పనులు పూర్తిగా నిలిపివేయడంతో విష సర్పాలు సైతం కళాశాలలో విన్యాసాలు చేస్తున్నట్లు విద్యార్థునులు ఆందోళన చెందుతున్నారు. విద్యాలయ ప్రాంగణాల్లో సరైన లైటింగ్ సదుపాయాలు లేకపోవడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది తీసుకువచ్చిన కొత్త మెనూ ప్రకారం నాణ్యత మైన భోజనం సైతం ఏర్పాటు చేసే విధానంలో పూర్తిగా విఫలమవుతున్నారన్నది నగ్న సత్యం అంతేకాకుండా కొత్త మెనూ లో ప్రకటించినట్లు వారానికి ఒక్కరోజు ప్రభుత్వ నిబంధన ప్రకారం పిల్లలకు మాంసాహారాన్ని అందించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ గత నాలుగు నెలలుగా ఇటువంటి విధానం నికి విద్యార్థులు నోచుకోలేని పరిస్థితిలో ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం అంతేగాక వీరు స్నానాలు చేసే గదుల్లో కనీస లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయకపోవడం వలన చెప్పుకోలేని సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది. కళాశాలలో పరిశుభ్రత లేకపోవడం వలన ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు ఎదగడం వాటి వలన దోమలు వ్యాప్తి చెంది విపరీతంగా పెరిగి విద్యార్థునులు విష జ్వరాల బారిన పడుతున్నట్లు తల్లిదండ్రులు భయాందోళన గురవుతున్నారు. కళాశాల తనిఖీలకు వచ్చే జిల్లా స్థాయి అధికారులు ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కార్యాలయాలకె పరిమితం కావడం వలన విద్యార్థులకు నరక పాశంగా మారింది. సమస్య తెలియజేయాలి అంటే ప్రిన్సిపల్ అందుబాటులో ఉండకపోవటమే కాకుండా కళాశాల సమస్యలపై కనీస శ్రద్ధ సైతం చూపకపోవడం దీనికి ప్రధాన కారణం అంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. బాధ్యత కలిగిన ప్రిన్సిపల్ నెలకు రెండు రోజులు మాత్రమే కళాశాల ప్రాంగణంలో కనిపిస్తున్నట్లు మిగతా రోజుల్లో అందుబాటులో లేకుండా సుధీర ప్రాంతమైన సత్తుపల్లి లో తమ సొంత పనులను కొనసాగించుకుంటూ ఉండటం విద్యార్థులకు ఓ శాపంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం నిబంధన ప్రకారం కళాశాల సమీపంలోని అధ్యాపకులు నివాసాలుకు అనుకూలంగా ఉండాలని వర్కింగ్ టైం లో అన్నివేళలా పిల్లల యోగ క్షేమాలు చూసుకునే విధంగా విధులు నిర్వహించాలని అలాగే స్టడీ అవర్స్ కు అధ్యాపకులు కాకుండా ప్రిన్సిపాల్ సైతం విధులు నిర్వహించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ నెలకి కేవలం ఒకటి రెండు రోజులు మాత్రమే ప్రిన్సిపాల్ అందుబాటులో ఉంటున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గుమ్మడవెల్లి బాలికల డిగ్రీ కళాశాల నందు తగిన ఏర్పాట్లు కు చర్యలు చేపట్టాలని లేనియెడల విద్యా నిలయాన్ని వదిలి ఇళ్లకు తీసుకు వెళ్లేందుకు తల్లిదండ్రులు ఉంటున్నారని విద్యార్థి సంఘాలు తెలుపుతున్నాయి. ఇప్పటికైనా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కళాశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# మహిళలను కోటీశ్వరలను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం



## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
## మహిళా సంఘం ద్వారా పెట్రోల్ బంక్
## -ఏర్పాటు చేయడం సంతోషకరం
## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 31** మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు గురువారం రోజున ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, కేకే మహేందర్ రెడ్డి లతో కలిసి గంభీరావు పేట మండలం లింగన్న పేట గ్రామంలో శ్రీ షిర్డీ సాయిబాబా గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిపే 3వ పెట్రోల్ బంక్ ప్రారంభించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పేదల సంక్షేమం ఎజెండాగా ఇందిరమ్మ పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని అన్నారు.ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే ఇండియా ప్రపంచం కొనియాడేలా ఇందిరమ్మ పాలన చేసిందని గుర్తు చేశారు బ్యాంకుల జాతీయకరణం, గరిబీ హఠావో నినాదంతో ప్రత్యేక కార్యక్రమాలు, కూడు,గుడు,గుడ్డ అమలు, దళితులకు భూ పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తు చేశారు పేద ప్రజల మధ్యతరగతి ప్రజల మనోభావాలను గౌరవిస్తూ వారి అభ్యున్నతికి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు గత పాలకులు ప్రజల ప్రయోజనాలు పట్టించుకోలేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ హయాంలో నిర్మించిన శ్రీరాంసాగర్, మానేర్, నాగార్జున సాగర్, కడెం, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టులు నేటికి ప్రజలకు సేవలు అందిస్తున్నాయని అన్నారు. రైతును రాజు చేసేందుకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను ప్రారంభించామని అన్నారు మహిళలకు వడ్డీ లేని రుణాలు పథకం ప్రారంభించి రెండు సార్లు ఇప్పటికే చెల్లింపులు చేశామని అన్నారు గత పాలకులు వడ్డీ లేని రుణాల లబ్ది మహిళలకు ఎగొట్టిందని ఆయన విమర్శించారు. మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకెపి ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించడంతో పాటు లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు మహిళల ఆదాయం పెంచేందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ, మన జిల్లాలో ఒక పెట్రోల్ బంక్ దివ్యాంగుల ద్వారా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు మహిళా సంఘాల ద్వారా నడిపే పెట్రోల్ బంక్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా నారాయణ పేట జిల్లాలో మొదటి సారి ప్రారంభిఝచారని, అనంతరం సంగారెడ్డి జిల్లాలో పెట్రోల్ బంక్ ఏర్పాటైందని, రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిచే 3వ పెట్రోల్ బంక్ సిరిసిల్ల జిల్లాలో ప్రారంభించామని అన్నారు రాబోయే 3 నెలలో మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పెట్రోల్ బంక్ ద్వారా లక్షల రూపాయల ఆదాయం వస్తుందని ఆ నిధులను రివాల్వింగ్ ఫండ్ లో పెట్టి బాగా వినియోగించుకోవాలని అన్నారు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను త్వరగా పూర్తి చేయడంలో కృషి చేసిన అధికారులు, సిబ్బంది కు కలెక్టర్ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ ఆదికారి లక్ష్మీ రాజం మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ స్థానిక నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లాలో 3.51 లక్షల మందికి జ్వరం సర్వే నిర్వహించారు



**సంగారెడ్డి జూలై 31 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..** సంగారెడ్డి జిల్లాలో 3. 51, 481 మందికి జ్వరం సర్వే నిర్వహించినట్లు సంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగనిర్మాల గురువారం పేర్కొన్నారు. 98 శాతం జ్వరం సర్వే పూర్తయినట్లు ఆమె తెలిపారు. 7. 089 మందిని జ్వరం బాధ్యతలుగా గుర్తించినట్లు తెలిపారు. 43 మంది డెంగ్యూ 81 టైఫాయిడ్, 150 డయేరియా కేసులు నమోదైనట్లు వివరించారు. ప్రజలందరూ ఆరోగ్యం విషయంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సాధించాలని ఆమె సూచించారు. ప్రతి విలేజ్లో ఉన్నటువంటి నర్సులు గాని ఉన్నటువంటి సిబ్బంది గానీ లోకంలోనే ఉండి బాధ్యతలను అప్రమత్తం చేయాలని విలేలలో మలేరియా డెంగు వంటి జరాలు వచ్చినటువంటి బాధ్యతలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలందరూ కూడా భాగస్వామి గ్రామాల్లో పరిశుభ్రతను పాటిస్తే వ్యాధులు అనేటి సక్రమించకుండా ఉంటాయని ఆమె తెలిపారు. ప్రస్తుత ఉన్నటువంటి గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీని నీట్ గా ఉంచుకుంటే గ్రామాల్లో ఎటువంటి రోగాలు రాకుండా ఉంటాయని ఆమె తెలిపారు. ఇక మున్సిపల్ ఏరియాలో సంగారెడ్డి మాత్రం కచ్చితంగా పరిశుభ్రత పాటించాలని వ్యాధులపై ప్రత్యేకలేనట్లయితే డెంగు మలేరియా గానీ సీజనల్ వ్యాధులు వచ్చి ప్రమాదం ఉందని ఆమె తెలిపారు. వ్యాధుల గురించి అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

# విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి డిజిటల్ తరగతులు నిర్వహించాలి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు 31జూలై** సంగారెడ్డి జిల్లా విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి డిజిటల్ తరగతులు నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య విద్యార్థులకు డిజిటల్ క్లాసునుబోధించిన కలెక్టర్ కంది మండలకేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆకస్మికగా సందర్శించారు ఈ సందర్భముగా విద్యార్థులకు అందిస్తున్న విద్యా, ఆహారం తదితర అశాలపై కలెక్టర్ పరిశీలించారు . ప్రభుత్వ పాఠశాలలలో సకలసదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తరగతిలో విద్యార్థులతో కలిసి కూర్చుని ఉపాధ్యాయురాలు బోధించే విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, తాను కూడా విద్యార్థులకు డిజిటల్ తరగతిని బోధించారు. విద్యార్థుల మేధస్సును వెలికితీయడం కోసం డిజిటల్ పాఠాలు కీలకమని తెలిపారు. ఉపాధ్యాయులు ఈ దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్యం , విద్య , ఆహార నాణ్యతలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని , నూతన డైట్ మెనూ ప్రకారం ప్రతి ఒక్కరికి మంచి ఆహారాన్ని అందించాలని సూచించారు, ఆహార నాణ్యతను పరిశీలించారు . పాఠశాల ఆవరణలలో క్రమం తప్పకుండా సానిటేషన్ నిర్వహిస్తూ ఉండాలని,సూచించారు. పిల్లల యొక్క మేధస్సును వెలికి తీయడం కోసం డిజిటల్ క్లాసులు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ బడుల్లో గణనీయంగా విద్యార్థుల అడ్మిషన్లు, హాజరు శాతం పెరిగినందున అందుకు అనుగుణంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని పాఠశాలఉపాధ్యాయులను ఆదేశించారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్ Epaper.Telanganapatrika.in



# ఉచిత బస్సు సౌకర్యంతో నష్టపోతున్న ఆటో కార్మికులు

**తెలంగాణ పత్రిక, చందుర్తి మండలం, జులై 31(వంకాయల కార్తీక్ రిపోర్టర్)** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 420 స్కీమ్ లో భాగంగా ఆటో కార్మికులకు 12 వేల రూపాయలను అందిస్తామని చెప్పి మొండి చేయి చూపించిందని చందుర్తి ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షులు బత్తుల కమలాకర్ అన్నారు. గురువారం చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆటో కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు కమలాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి కనీసం 12 రూపాయలు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని



డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఆర్టీసీ ఉచిత బస్ సౌకర్యం వల్ల రాష్ట్రంలోని ఎనిమిది లక్షల మంది ఆటో కార్మికులకు ఆర్థికంగా నష్టం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి పథకం ప్రారంభం నుండి నేటి వరకు దాదాపుగా 50 మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వం కానీ, స్థానిక ఎమ్మెల్యేలు కానీ ఏ ఒక్కరు కూడా ఆటో కార్మికులను పరామర్శించకపోవడం బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఆటో కార్మికులకి సంవత్సరానికి రూ.12 వేల రూపాయల ఆర్థిక సహాయం కాకుండా రూ.15 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించడంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికి ఆటో సంక్షేమ బోర్డు గాని, ఆటో కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లాంటి సంక్షేమ పథకంలో ఆటో కార్మికులకు 10 శాతం ఇళ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. చనిపోయిన ఆటో కార్మికులకు ఐదు లక్షల ఎక్స్గ్రేషియాను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండలం ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువుల సమస్య రాకుండా చూడాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**తెలంగాణ పత్రిక కరీంనగర్ 31:**



రైతులకు ఎరువుల సమస్య రాకుండా అన్న చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి.. వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం డీఈవో భాగ్యలక్ష్మి, ఏడీఏలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ..ఎరువుల దుకాణాల్లో ధరల పట్టికను సూచించేలా బోర్డును ఏర్పాటు చేయించాలన్నారు.ఎరువులు నిల్వ చేసే గోదాములు శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలును తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. స్టాక్ నిల్వ వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. దుకాణాల్లో తప్పనిసరిగా టోల్ ఫ్రీ నెంబర్ రైతులకు కనిపించేలా ఏర్పాటు చేయించాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు పెంచాలి.. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెంచేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్ ఫాం సాగు చేస్తే కలిగే లాభాలు, ప్రభుత్వం అందించే రాయితీని రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు,

# నవంబర్ నాటికి టీబీ పరీక్ష నిర్వహణ లక్ష్యాలను పూర్తి చేయాలి

**బసంత్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 31 ( తెలంగాణ పత్రిక )** నవంబర్ నాటికి టీబీ పరీక్ష నిర్వహణ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షపాలకుర్తి మండలం బసంత్ నగర్ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు. పి.హెచ్.సి లో ఉన్న వార్డులు, ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, టీబీ వ్యాధి వచ్చే అవకాశం ఉన్న వల్న రేబుల్ (టీబి వ్యాధి సోకే అవకాశం ఉన్న) జనాభా ను గుర్తించి నవంబర్ లోపు వారి స్క్రినింగ్, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిర్వహణ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఎన్.సి.డి సర్వే ద్వారా గుర్తించిన మధుమేహం, బీపి వ్యాధిగ్రస్తులు మందులు సరిగ్గా వాడుతున్నారో లేదో రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. ల్యాబ్ లో పరీక్ష ఫలితాలు సకాలంలో అందించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం పెద్దపల్లి శాంతి నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్ ను కలెక్టర్‌లి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనం వండే కిచెన్



ఏరియా, తరగతి గదులను పరిశీలించారు. పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదల రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్య అధికారులు డాక్టర్ సరళి,



# భూస్వాములు,దేశ్ముఖ్ ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన కాసం

**నేడు కాసం కృష్ణమూర్తి 19వ వర్ధంతి సభను విజయవంతం చేద్దాం సిపిఐ(ఎం ) మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి.**




**దేవరుప్పుల, జులై 31 (తెలంగాణ పత్రిక)** భూస్వాములు,దేశ్ముఖ్‌లు గ్రామాల్లో పెత్తందారి తనంపై ఎదురు తిరిగి వారి గుండెల్లో రైళు పరిగెత్తించిన విరోచితపోరాట యోధుడు ,రాష్ట్రపతి అవార్డు గ్రహీత కాసం కృష్ణమూర్తి ఆయన స్వగ్రామం నీర్మాల గ్రామంలో 19వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని సిపిఐ (ఎం)పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశముఖ్‌ల విలాసాలకు అయ్యే ఖర్చు జనం నుండి బలవంతంగా వసూలు చేసేవారని,అదిచూసిన కృష్ణమూర్తి ఫ్యూడల్ రాచరిక పాలనకు,కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించి దళాలుగా ఏర్పాడి ఈ ప్రాంత భూస్వాముల,దేశ్ముఖ్ లను తరిమిన మహావీరుడు కాసం కృష్ణమూర్తి అన్నారు. మండల సిపిఐ(ఎం) కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమావేశంకు ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్ హజరు కానున్నారు .ఈ కార్యక్రమంను పార్టీ నాయకులు ,సానుభూతి పరులు ,ప్రజాసంఘాల పాల్గొని ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో పయ్యావుల బిక్షపతి ,గడ్డం యాదగిరి ,కున్సోత్ మాలు,రెడ్డిరాజుల నారాయణ ,జాటోతు శ్రీను నాయక్ ,గోడిశాల రాములు , కాసర్ల యాదిరెడ్డి,మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# రాష్ట్రస్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్ పోటీలకుఎంపిక

**పట్టణ సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ చేతుల మీదుగా ఘన సన్మానం.**

**మందమర్రి టౌన్ జులై 31 (తెలంగాణ పత్రిక )** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు పాల్గొని జిల్లా స్థాయి కి ఎంపికయ్యారు. ఈనెల 28 జూలై సోమవారం రోజున జిల్లాలోని లక్షక్ పేట్ పట్టణంలోని మాత్మ గాంధీ జ్యోతిబాపూలే పాఠశాల మైదాన ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా నుండి దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొనగా.. హెూరవోరిగా సాగిన, ఈ పోటీలలో మందమర్రి పట్టణానికి చెందిన హైదరాబాద్ కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ విద్యార్థులు వారి ప్రతిభను కనబరిచారు. అండర్ -16 జావెల్లింగ్ త్రో.లో దురిశెట్టి నిశాంత్ అదేవిధంగా




అండర్,14 లో,షహబాజ్ లు అత్యంత ప్రతిభ కనబరిచి, జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించి, జిల్లాకు అదేవిధంగా తమ పాఠశాలకు వన్నె తెచ్చారు. ఈ సందర్భం గా, ఈ ఇరువురి విద్యార్థులను మందమర్రి పట్టణ సీఐ శశిధర్ రెడ్డి ,ఎస్సై రాజశేఖర్లు సన్మానించారు. ఈ సందర్భంగా,వారు మాట్లాడుతూ.ఆటలలో ఎప్పుడూ. ముందుండాలని ,ఆటలతో గొప్ప,గొప్ప ఉద్యోగాలు సాధించవచ్చని,ఆటలతో సంఘంలో విలువలు పెరుగుతాయని, ఆగస్టు మాసంలో హనుమకొండలో నిర్వహించే రాష్ట్రస్థాయి, పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ,మందమర్రి పట్టణానికి గొప్ప పేరు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ..కోచ్ "రాం వేణును అభినందించారు. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రాం వేణు ,ప్రధానోపాధ్యాయులు గుణవతి ,సీనియర్ ఉపాధ్యాయులు మోకనపల్లి బద్రి, శ్రీజ, షరీనా, శివాని, సదానంద, కృష్ణ మోహన్, వెంకటస్వామి పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేశారు

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**భీమారం తెలంగాణ పత్రిక జూలై 31.** వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు,టి పి సి సి గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు, భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో భీమారం మండలంలోని గోవిందారం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.దువ్వస నర్సు 27000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తోకల నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు నల్లపు శేఖర్, సీనియర్ నాయకులు పుల్లూరి దేవయ్య, ప్యాట వెంకటేష్, బింగి స్వామి, తోట అనిల్, కుంట వెంకటేష్, లింగాల తిరుపతి, ప్యాట నరహరి , ఉరుమట్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు..

# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

**జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ఏటూరునాగారం(ములుగు)జులై31 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.గురువారం జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో లో చదువుతున్న పదవ తరగతి, క్లాసు రూమ్ లను పరిశీలించి విద్యార్థినిలతో తెలుగు, ఇంగ్లీష్ , హింది సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని, తెలుగు, ఇంగ్లీష్ పై పట్టు ఉండాలని, విద్యార్థుల తో తెలుగు చదివించారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం



జరిగిందని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పోటీ తత్వంలో ముందుకు వెళ్లాలని అన్నారు. మీరు మంచిగా చదువుకోని మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ



పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన, డిజిటల్ క్లాసు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. 3 వ తరగతి విద్యార్థిని డిజిటల్ స్క్రీన్ లో ఇంగ్లీష్ పదాలను చదువుతుండగా కలెక్టర్ వీక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# బడి నుంచి పొలం బాట.

**ుపొలంలో వరి నాట్లు వేస్తూ సందడి చేసిన చిన్నారులు**



**చిన్న శంకరంపేట జూలై 31 (తెలంగాణ పత్రిక )** చిన్నశంకరంపేట మండలం చందాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రైతే రాజు అని చాటి చెప్పేందుకు గ్రామంలోని పాఠశాల దగ్గర ఉన్న పొలం దగ్గరికి విద్యార్థులను తీసుకువెళ్లి యజమాని అనుమతి తీసుకుని పొలంలో విద్యార్థులచే వరి నాట్లు వేయించి వరి నాట్లపై అవగాహణ ను ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్ రెడ్డి కల్పించారు. వరి పండే విధానాన్ని విద్యార్థులకు వివరించడం జరిగింది. విద్యార్థులు మాకు వరి నాటు వేయవచ్చని ఆనందంతో గంతులు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెతుకు పరమేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు తోటవ్వ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# స్కూల్ బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకపోతే కఠిన చర్యలు

**- పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 31 ( తెలంగాణ పత్రిక )**

విద్యాసంస్థల బస్సుల్లో యాజమాన్యాలు విద్యార్థుల భద్రతను గాలికొదిలేస్తున్నాయి. ఫిట్‌నెస్‌లేని బస్సులు నడుపుతూ పిల్లలప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. పిల్లల రక్షణకు సంబంధించి చర్యలు చేపట్టడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఫిట్‌నెస్ తనిఖీ సమయాల్లో నిబంధనలు పాటిస్తున్నప్పటికీ, ఆ తరువాత పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి .ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ ఆధ్వర్యంలో గురువారం స్కూల్ బస్ లను తనిఖీ చేసి డ్రైవర్స్ కు అవగాహనా కల్పించారు. అనంతరం ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ. ముక్యంగా ప్రతి వ్యక్తి హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి ఐదు సంవత్సరాల అనుభవం ఉన్న వారినే డ్రైవర్లుగా ఉండాలని పిల్లలను తీసుకెళ్లే వెహికిల్స్ కు




తప్పనిసరిగా కండిషన్ లో ఉంచుకోవాలని,ఫిట్ నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఫైర్ సేఫ్టీ కిట్, ఫస్ట్ ఎయిడ్ కిట్ అన్ని తప్పనిసరిగా ఉండాలని స్కూలు బస్సులను నడిపే డ్రైవర్ తప్పకుండా యూనిఫామ్? వేసుకోవాలి. ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి అనుమతి పత్రాలు




లేకుండా బస్సులను నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలకు విద్యార్థులను తరలించే బస్ లలో పరిమితికి మించి విద్యార్థులను తరలించకూడదని, మద్యం సేవించి వాహనం నడపవద్దని అటువంటి వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

# అసెంబ్లీ స్పీకర్ ని కలిసిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్ ప్రతినిధి జులై 31(తెలంగాణ పత్రిక)**

జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు ఈ రోజు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు అభ్యర్థించి చర్చించడం జరిగింది



# చాపకింద నీరులా మైక్రో ఫైనాన్స్

**కల్లూరు జూలై 31 (తెలంగాణ పత్రిక)**
విస్తరించిన రుణ సంస్థలువీధిన పడుతున్న కుటుంబాలు కల్లూరు మున్సిపాలిటీ కేంద్రం ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ వేలాది మంది మహిళలు పనులకు వెళ్తుంటారు. పేద, దిగువ మధ్యతరగతి జనాభా గణనీయంగా ఉన్న ఈ ప్రాంతంపై కర్నాటక, తమిళనాడుకు చెందిన మైక్రో ఫైనాన్స్ సంస్థలు గురి పెట్టాయి. కొన్ని సంస్థలు ఇక్కడే కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని రుణాలు ఇస్తున్నాయి. ఒక కల్లూరు పట్టణంలోనే రూ.5 నుంచి రూ.7 కోట్లు పైగా మైక్రో ఫైనాన్స్ సంస్థలు అప్పులు ఇచ్చాయి. వీటి ప్రతినిధులు ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతంలో డబ్బువసూలు చేస్తూ బెదిరిస్తూ కనిపిస్తుంటారు. గ్రామాల్లో డబ్బులు అవసరమున్నవారిని గుర్తించి ఐదుగురు మహిళలను ఒక సంఘంగా ఏర్పాటు చేస్తున్నాయి. సంఘానికి రూ.50వేల నుంచి రూ.2లక్షల వరకు అప్పులు ఇస్తాయి. సంస్థ ప్రతినిధులు అడ్వాన్స్‌గా రూ.లక్షకు రూ.10వేల చొప్పున తీసుకుని ఆపై వారం వారం సంఘం రూ.10వేలు చెల్లించేవిధంగా ఒప్పందం కుదుర్చుకుంటారు. ఈ విధంగా పది వారాల పాటు రికవరీ ఏజెంట్లు ఇళ్ల వద్దకు వచ్చి డబ్బులు వసూలు చేసుకుని వెళ్తారు. గ్రూపులో ఏ ఒక్కరు వాయిదా ఆలస్యం చేసిన మిగిలిన వారిని బాధ్యులను చేసి వారినుంచి సొమ్ము వసూలు చేస్తారు. ఒకవారం వాయిదా ఆలస్యమైతే చక్రవడ్డీతో వసూలు చేస్తారు. పేదలే టార్గెట్ మైక్రో ఫైనాన్స్ సంస్థలు ప్రధానంగా పేదలను టార్గెట్ చేస్తున్నాయి. వారి నుంచి రేషన్ కార్డ్, ఓటరు ఐడీ, ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలను తీసుకుని రుణాలు ఇస్తున్నాయి. బ్యాంకుల్లో రుణాలు పొందాలంటే నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్, సిబిల్ స్కోర్, నెల వేతనం, ఐటీ రిటర్న్ ఇలా అనేక నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. లేదంటే బంగారం, ఆస్తులు వంటివి తనఖా పెట్టాలి. అయితే మైక్రో ఫైనాన్స్ సంస్థలు ఎలాంటి పూచీకత్తు లేకుండా కేవలం ధ్రువపత్రాలను తీసుకొని రుణాలు ఇస్తున్నాయి. దీంతో పేదలు వాటిని ఆశ్రయించి అధిక వడ్డీలకు బలవుతున్నారు. చిరు వ్యాపారులే లక్ష్యం కల్లూరు మున్సిపాలిటీ,గ్రామ పంచాయతీ కేంద్రాలలో టీ కొట్టు దుకాణాలు, కిరాణా దుకాణాలు, కూరగాయలు, చికెన్ సెంటర్ల నిర్వాహకులే లక్ష్యంగా ఈ సంస్థలు అధిక వడ్డీలకు రుణాలు ఇస్తాయి. వాటి ప్రతినిధులు రోజువారీ, లేక వారం వారం వాయిదాల పద్ధతిలో డబ్బులు వసూలు చేస్తారు. ఫైనాన్స్ సంస్థలు డబ్బు వసూలు కోసం నిరుద్యోగులైన యువకులను తక్కువ వేతనాలకే ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఈ యువకులు రికవరీ ఏజెంట్లుగా అప్పు తీసుకున్న వారి ఇళ్ల వద్దకు వెళ్లి వసూలు చేసుకుని సంస్థల్లో చెల్లిస్తుంటారు. అప్పులు చెల్లించడం ఏ మాత్రం ఆలస్యమైన ఈ రికవరీ ఏజెంట్లు చేసే అఘాయిత్యాలు అన్ని ఇన్నీకావు. అప్పు తీసుకున్న వారి ఇళ్ల వద్దకు వెళ్లి పరువు తీస్తారు. కొంతమంది వీరి ఆగడాలు భరించలేక గ్రామం వదిలి వెళ్లిన సంఘటనలున్నాయి.సత్తుపల్లి నియోజకవర్గ ఐదు కేంద్రాల్లో మైక్రోఫైనాన్స్ సంస్థలు సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ కేంద్రాలుగా ఈ మైక్రోసంస్థలు కార్యకలాపాల కొనసాగిస్తున్నాయి. కొందరు ప్రయివేటు వ్యక్తులు గ్రూపుగా ఏర్పడి అనధికారికంగా ఫైనాన్స్ సంస్థలు నడుపుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఏ మాత్రం పట్టించుకోకుండా అధిక వడ్డీలకు అప్పులిస్తూ ప్రజలను దోచుకుంటున్నారు. అప్పులు తీసుకున్న వారితో ప్రాంసరీనోటు, చెక్కులు రాయించుకుంటారు. కొన్ని సందర్భాల్లో ఆస్తుల ఒరిజనల్ పత్రాలను స్వాధీనం చేసుకుంటున్నారు. అప్పులు చెల్లించకపోతే వడ్డీలకు వడ్డీలు వేసి వారి ఆస్తులు తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు.దీనిపై పోలీస్ కమిషనర్ వారు స్పందించి మైక్రో ఫైనాన్స్ కంపెనీల ఆగడాలు మరియు గిరి గిరి వడ్డీ ఫైనాన్స్ వ్యాపారులు. గ్రామాలలో పది రూపాయలకు వడ్డీ పేరుతో లక్షలకు లక్షలు సామాన్య ప్రజలను దోచుకుంటున్న వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు పోలీస్ శాఖ వారిని కోరారు.







# పదవి విరమణ అందరికి ప్రకృతి సహజ సిద్ధమే

**టీజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్విర్**
**జహీరాబాద్ ప్రతినిధి జూలై 31 (తెలంగాణ పత్రిక)**




జహీరాబాద్ పట్టణంలో పీవీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఉద్యోగ విరమణ సన్మాన సభకు టీజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్విర్ సన్మాన సభకి హాజరై ప్రభుత్వ ఉద్యోగ విరమణ పొందిన పట్లొల్ల విష్ణువర్ధన్ రెడ్డి దంపతులకు శాలువకప్పి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వఉద్యోగం పొందడం ఒక ఎత్తయితే దానిని ప్రజలకు న్యాయం సేవ చేసుకుంటూ ఒడి దుడుకులకు తట్టుకుంటూ సర్వీసు పూర్తి చేయడం కూడా ప్రత్యేకమైనది అని తదనంతరం పదవి విరమణ కూడా అంతే ప్రకృతి సిద్ధమని అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు

# ఘనంగా గంగమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవం.





**రాయికల్ జూలై 31(తెలంగాణ పత్రిక):**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గురువారం రోజున పెద్దవాగు నది తీరాన గంగమ్మ కమిటీ ఆధ్వర్యంలో బ్రాహ్మణులు కృష్ణ ప్రసాద్ శర్మ, సంతోష్ గంగమ్మతల్లి మరియు పరమశివుని విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా జరిపారు . మహిళలు బెల్లపు అన్నం వండుకొని బోనం నెత్తిపై పెట్టుకుని జంబి గద్దె నుండి పురవీధుల గుండా డప్పు చప్పుళ్ల మధ్య, భక్తి పాటలతో పెద్దవాగు గంగమ్మ తల్లికి, మా పిల్లలు, మా కుటుంబాలు, చల్లగా చూడాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని మనసారా మొక్కుకొని నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ తల్లి కమిటీ సభ్యులు, గ్రామ సేవా సమితి కార్యవర్గ సభ్యులు, గంగపుత్ర సంఘ సభ్యులు, దాతలు డాక్టర్ కాటిపెల్లి నారాయణరెడ్డి, కొడిమ్యాల భూంరావు, సురభి భూం రావు, విగ్రహ దాతలు ఉట్నూరి రవి, మరిపెల్లి నారాయణ గౌడ్, చెన్నమనేని వంశీయులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, యువకులు, మహిళా సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగా ద్వారా విద్యార్థుల మేథాశక్తి పెరుగుతుంది.






**రాయికల్ జూలై 31(తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల మోడల్ స్కూల్ ను అంతర్జాతీయ యోగా శిక్షకుడు ఎస్. మాధవ రెడ్డి సందర్శించారు. పాఠశాల విద్యార్థులతో యోగా ప్రాధాన్యతపై చర్చించారు. యోగా అభ్యాసం ద్వారా విద్యార్థుల మేధస్సు, ఏకాగ్రత, ఆరోగ్యం మెరుగవుతాయని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు,సిబ్బంది ఈ యోగా కార్యక్రమంలో స్ఫూర్తిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. సంతోష్,గ్రంథాలయ దాత కాటిపెల్లి నారాయణ రెడ్డి,మాజీ ఎంపీపీ కాటిపెల్లి గంగారెడ్డి పాల్గొన్నారు.

# మిర్జాపల్లి లో పౌర హక్కుల దినోత్సవం

**చిన్నశంకరంపేట జులై 31 (తెలంగాణ పత్రిక)**
పౌర హక్కుల దినోత్సవం చిన్నశంకరంపేట మందడలం మిర్జాపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సివిల్ రైట్స్ డే నిర్వహించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు మాట్లాడుతూ, గ్రామాలలో ఐక్యమత్యంగా కలిసి ఉండాలని, కులమత బేధాలు సృష్టించి ఘర్షణ వాతావరణం లేకుండా చూడాలని, రెండు గ్లాసుల పద్ధతి విడనాడాలని, మనమందరం సమానమే అని సోదర భావంతో గ్రామంలో కలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు




# ప్రభుత్వ నిబంధన మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి

**..మున్సిపల్ కమిషనర్ మనోహర్**



**రాయికల్ జూలై 31(తెలంగాణ ప్రతిక):**ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని 1 వార్డులలో నిరుపేద కుటుంబానికి చెందిన మంద లావణ్య ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,అన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.వెంకటి,హౌసింగ్ ఎ.ఇ పి. తిరుమల,మున్సిపల్ సిబ్బంది రజాక్,గంగారెడ్డి, శేఖర్ ,వార్డు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ మొహమ్మద్ షాకీర్, సామల్ల లత, చింతకుంట సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్, ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మ కంటి నవీన్, కడకుంట్ల నరేష్, బాపురపు నర్సయ్య, మహమ్మద్ సాబీర్, పొన్నం శ్రీకాంత్ గౌడ్, బొద్దుల శివ కుమార్, కాటిపెల్లిరామ్ రెడ్డి ,గుమ్మడి సంతోష్, గోపాల్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి

**దేవరుప్పుల, జులై 31 (తెలంగాణ పత్రిక):**
మహిళా సాధికారతను లక్ష్యంగా తీసుకుని, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం తెలంగాణ రేవంత్ సర్కార్ ప్రారంభించిన 'ఇందిరా మహిళా శక్తి' పథకం అమలులో భాగంగా, జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వనిత మహిళా శక్తి క్యాంటీన్ ను పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ షేక్ రిజ్వానా బాషా కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ క్యాంటీన్‌ను జిల్లా మేఘన మహిళా సంఘం అధ్యక్షురాలు పులిపంపుల మమత గారు స్వీయ ప్రేరణతో, మహిళా సభ్యులతో కలిసి స్థాపించారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడానికి ఇది ఒక నూతన దిశగా మారబోతోందని కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరు వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో 'ఇందిరా మహిళా శక్తి' పథకం మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగించేందుకు గొప్ప అవకాశం. ఈ క్యాంటీన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల మహిళలు తక్కువ పెట్టుబడితో స్వయం ఉపాధిని సాధించగలుగుతారు. ఇదే తరహాలో ప్రతి మండల కేంద్రంలో ఈ క్యాంటీన్లు ఏర్పడాలని నా ఆకాంక్ష" అని చెప్పారు. మహిళల జీవితాల్లో మార్పు తీసుకురావాలంటే వాళ్లకు ఆర్థిక స్వతంత్రత అవసరం. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి కార్యక్రమాలు మహిళలలో ఆత్మవిశ్వాసం పెంచుతాయి. జిల్లా పరంగా ఇలాంటి మహిళా ఉపాధి కేంద్రాలను మరిన్ని స్థాపించే దిశగా కృషి చేస్తాం అని తెలిపారు..కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం క్యాంటీన్‌లో వడ్డించిన ఆరోగ్యవంతమైన ఆహారాన్ని ప్రతినిధులు, అధికారులు ఆస్వాదించారు. మొత్తంగా ఈ కార్యక్రమం మహిళల అభివృద్ధికి నాంది పలికేలా, స్ఫూర్తిదాయకంగా సాగింది.



# పారాక్వాట్ విక్రయంలో నిబంధనలు పాటించాల్సిందే

**దుష్పరిణామాలపై రైతులకు అవగాహన కల్పించాలి**
**వినియోగం తగ్గించేలా చర్యలు తీసుకోవాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**
**తెలంగాణ పత్రిక కరీంనగర్ జులై 31:**
పంటల్లో కలుపు నివారణకు ఉపయోగించే పారాక్వాట్ (గడ్డి మందు)ను విక్రయించే పెస్టిసైడ్ డీలర్లు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ ఆధ్వర్యంలో పెస్టిసైడ్ డీలర్లు, టీఎస్ ఎంసీఈసీ సభ్యులు, డీఏపీపీ సభ్యులు డాక్టర్ బండారి రాజ్ కుమార్, డీఏపీపీ సభ్యులు నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రాకేష్, వ్యవసాయ శాఖ అధికారులతో పారాక్వాట్ మందు దుష్పరిణామాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పారాక్వాట్ పిచికారీ సమయంలోనూ జాగ్రత్తలు తీసుకోకుంటే గాలి ద్వారా రైతుల ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు దెబ్బతిని ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందన్నారు. ఈ మందు మీద పడిన ప్రమాదమేనని అన్నారు. విక్రయించిన డీలర్ వద్ద తప్పనిసరిగా రైతుల వివరాలు ఉండాలని సూచించారు.రైతుల సంతకం, ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం, ఫోన్ నెంబర్ వివరాలు తీసుకోవాలన్నారు. ఈ మందు అమ్మేటప్పుడు రసీదుపై డీలర్ సంతకం, పంటలకే ఉపయోగిస్తానని రైతు సంతకం తీసుకోవాలన్నారు. అందరూ డీలర్లు తమ పరిధి ఏఈఓ, ఏవోల ఫోన్ నెంబర్లు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. ఏఈఓ అనుమతి లేకుండా ప్రమాదకరమైన ఈ మందును రైతుకు అమ్మవద్దని సూచించారు. వివరాలు సిద్ధం చేయాలి జిల్లా వ్యాప్తంగా గత సంవత్సర కాలంలో ఈ మందును మండలాల వారీగా ఎంతమంది రైతులు వినియోగించారో వివరాలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అవగాహన కల్పించాలి ఈ మందు తో కలిగే దుష్పరిణామాలపై రైతు వేదిక, రైతు నేస్తం కార్యక్రమాల్లో అన్నదాతలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. శానిటేషన్ పనులకు ఉపయోగించే ఈ మందును విక్రయించేటప్పుడు పట్టణాల్లో కమిషనర్, పంచాయితీల్లో కార్యదర్శి సంతకం తప్పనిసరిగా ఉండాలని డీలర్లను ఆదేశించారు. పారాక్వాట్ ను చాలా చోట్ల నిషేధించారని.. ఈ మందు పై విదేశాల్లో ఆంక్షలు కూడా విధించారని పేర్కొన్నారు. డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలో పంటలో కలుపు నివారణకు ఎక్కువగా ఈ గడ్డి మందును వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మందు పిచికారీ సమయంలో జాగ్రత్తలు తీసుకోకుంటే రైతుల ప్రాణాలకే ముప్పని పేర్కొన్నారు. ఈ గడ్డి మందుకు విరుగుడు లేదన్నారు. ఈ మందును ఇంట్లో స్టోర్ చేస్తే ప్రమాదకరమని.. చిన్నపిల్లలకు దూరం ఉంచాలని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతగా దీనిని అరికట్టేందుకు కృషి చేయాలని కోరారు. ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి విన్నవించినట్లు పేర్కొన్నారు. సాధ్యమైనంత వరకు దీనిని వినియోగించవద్దని..కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఏడీఏ లు శ్రీధర్, మహేష్, రాజేందర్, ప్రియదర్శిని, పెస్టిసైడ్ డీలర్ల అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం

**(తెలంగాణ పత్రిక)జులై31 గరిడేపల్లి:**
సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కాల్వపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం భాగంగా బడ్జెట్ ప్రణాళిక, బ్యాంకుల్లో ఉన్నట ువంటి బీమా పాలసీలు పిఎంజె జెబివై , పిఎంఎస్బివై, పీఎంజేడీవై , బ్యాంకు పథకాలు అయినటువంటి ఏపీవై, సుకన్య సమృద్ధి యోజన లాంటి పథకాల గురించి మరియు సైబర్ నేరాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకట నాగ ప్రసాద్, మరియు ఎస్బిఐ గరిడేపల్లి బ్రాంచ్ మేనేజర్ సయ్యద్ నబీ గారు, హుజూర్నగర్ సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ గోపి, శ్రావణ్ కుమార్, రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ గోపీనాథ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.






# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో కృష్ణయ్య



**ఊరుకొండ జూలై 31 (తెలంగాణ పత్రిక)** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో గురువారం రోజు ఊర్కొండపేట, గుండ్లగుంటతాండా, రెడ్యాతాండాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో కృష్ణయ్య పరిశీలించడం జరిగింది. బేస్మెంట్ లెవెల్ పనులు పూర్తి అయిన లబ్ధిదారులకు మొదటి విడత ఆర్థిక సహాయం కొరకు పంచాయతీ కార్యదర్శులు, అసిస్టెంట్ ఇంజనీర్ ద్వారా ఫోటో కాప్చర్ చేయించడం జరిగింది. ఈ గ్రామాల సందర్శనలో తరుణ్, అసిస్టెంట్ ఇంజనీర్ హౌజింగ్, లక్ష్మణ్ ఎంపీఓ, ఇబ్రహీం, సాయిరూప పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నినాదం


# మానవ మనుగడకు చెట్లు ఎంతో అవసరం

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** చెట్లు ప్రకృతి యొక్క అమూల్యమైన భాగమని , అవి మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడతాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి నగర్ డివిజన్ ఏ.పీ.హెచ్.బి కాలనీలోని జిహెచ్ఎంసీ పార్క్ 1 లో ఏ.పీ.హెచ్.బి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అటవీశాఖ వారు ఏర్పాటుచేసిన వన మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చెట్లను నాటారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భావితరాలకు స్వేచ్ఛా వాయువును అందించేంద ుకు ప్రతీ ఒక్కరూ చెట్లను నాటడమే కాకుండా, వాటిని పరిర క్షించాలన్నారు. ఆక్సిజన్ ఉత్పత్తి చేస్తూ చెట్ల ప్రక్రియ ఫోటోస ంతసిస్ ద్వారా కార్బన్ డై ఆక్సైడ్‌ను తీసుకొని మనుషులకు స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయన్నారు. మానవ మనుగడకు మొక్కలు ఎంతో కీలకమని అన్నారు.పర్యావరణ పరిరక్షణ చెట్లు వాయు కాలుష్యాన్ని తగ్గించి శు ద్ధి చేస్తాయన్నారు. చెట్లు నేల ధ్వంసం కాకుండా అరికట్టి వర్షాలు పడటానికి దోహదపడతా యన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డీసీ నర్సింహా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రఘువీర్ రెడ్డి, హార్టికల్చర్ యూబీడీ దివ్య, సీఐ నరసింహ రాజు, ఏ.పీ.హెచ్.బి కాలనీ వాసులు ఎర్వ సాయికిరణ్ (బంటి), భాష, జగన్, రత్తయ్య, రమణయ్య, సుధాకర్ రావు, వెంకట్ రెడ్డి, ఓం ప్రకాష్, స్థానిక నాయకులు ఎర్వ శంకరయ్య, సుధాకర్, ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, సతీష్ గట్టోజీ, తారక రాణి, ఈశ్వరి, బాలు నేత, కొండ శ్రీను, గౌస్, అల్లావుద్దీన్, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి:

**పదేళ్లుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరింది.**



**గొల్లపల్లి జూలై 31తెలంగాణ పత్రిక**

గొల్లపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఫంక్షన్ హాల్లో గురువారం రోజున నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొని గొల్లపల్లి మండలానికి మంజూరు అయిన 1658 కొత్త తెల్ల రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం 67 కళ్యాణ లక్ష్మీ చెక్కులను,18 లక్షల 41వేల రూపాయల 65 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహించాలని,అలానే రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీసేవాలో కానీ.. లేదంటే ప్రజా పాలనలో మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో దాదాపు 10 సంవత్సరాల తర్వాత.. కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డుల్లో కొత్త పేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. వాటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అందని కార్డులు ఇప్పుడు వారి చేతుల్లోకి రానుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారనీ,రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ దిశగా చేసిన మరో గొప్ప అడుగు అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్,డిఎస్ఓ జితేందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమసంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,తహసిల్దార్ కటకం వరంధన్ ,ఎంపీడీవో రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు కొక్కుల జలంధర్, రాపల్లి గంగన్న, జెల్లా అనిల్, రంగు శ్రీనివాస్ గౌడ్, నక్క గంగరాజం, రాజేశ్వర్ ,అధికారులు,ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ మండల కేంద్రంలో వరలక్ష్మి హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే

## ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి





**ముస్తాబాద్ జూలై 31(తెలంగాణ పత్రిక)**

ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన వరలక్ష్మి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు ప్రస్తావిస్తూ మాట్లాడారు.గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సంతలో పశువులను కొన్నట్లు ఇతర పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను తీసుకొని సీఎల్పీ నే విలీనం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు.మీ విధానాలు నచ్చక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల యొక్క అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచించే తత్వం చూసి రైసింగ్ నెంబర్ వన్ తెలంగాణ అనే గొప్ప సంకల్పాన్ని తీసుకొని ముందుకు వెళుతున్న ప్రజా ప్రభుత్వము ఆలోచనలు నచ్చి ఎమ్మెల్యేలు పార్టీలో చేరితే తప్పా అన్నారు.మేము ఆనాడే చెప్పాము ఈ అంశం స్పీకర్ పరిధిలో ఉంటుంది అని కానీ అవి ఏమీ వినకుండా నానా యాగి చేసి కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుంది ప్రతిపక్ష పార్టీ నేతల తీరు అన్నారు.సుప్రీంకోర్టు నిర్ణయంపై మా స్పీకర్ వారికి విధించిన గడువు లోగా నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాము, దీనిపై రాద్ధాంతం చేయకుండా మీ ప్రతిపక్ష పాత్రను సరిగా పోషించండి అన్నారు.ఆనాడు అధికారంలో ఉన్న నాడు ఆ నలుగురే మొత్తం నడిపించారు అధికారం పోయాక ఇప్పుడు ఇద్దరే నడిపిస్తున్నారు,మీరు ఎక్కడ అయినా చూడండి కేసీఆర్,కేటీఆర్ తప్ప ఎవరు కనిపించరు ఫోటోలలో ఫ్లెక్సీలలో మొన్న వరంగల్ సభలో కూడా ఆ ఇద్దరే మాట్లాడారు హరీష్ రావును కూడా పక్కకు నూకేస్తున్నారు,మీ ఇంట్లో గొడవను దోసుకున్న సొమ్ము పంపకాల్లో వచ్చిన గొడవలను దయచేసి మాకు మా తెలంగాణ ప్రజలకు అంటగట్టకండి అన్నారు.కవిత కు బీసీ ల పై అంత ప్రేమ ఉంటే కేసీర్ ముఖ్యమంత్రి గా ఉన్నపుడు ఎందుకు చేయమని ధర్నా చేయలేదు అయినా ఇప్పుడు డిల్లీ లో ఉంది ఆ ఆర్డినెన్సు వెళ్ళి డిల్లీ లో చేయండి ఇక్కడ కాదు మీ డ్రామా లు అన్నారు.ఇగ ఈ బీజేపీ వాళ్ళు ప్రతి దానికి మేమే ఇస్తున్నాం అంటూ అంటున్నారు ఇక్కడ ఇచ్చిన సన్న బియ్యం మీరు పాలిస్తున్న ఎన్ని రాష్ట్రాల్లో ఇస్తున్నారు? మీరే చెప్పాలి అన్నారు.200 కోట్ల ఉచిత ఆర్టీసీ ప్రయాణాలు జరిగాయి ఆనాడు మహిళలకు ఉచితం బస్సు ప్రయాణం ఇస్తే అడ్డగోలుగా వాగుతు మహిళలను కించపరిచారు.గత పది సంవత్సరాలలో నీళ్లు నియామకాలు నిధులు అన్ని మీ కుటుంబానికే పాయే, కానీ మన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నుండి ప్రజల సంక్షేమమే రాష్ట్ర అభివృదే లక్ష్యంగా పనిచేస్తూ మహిళలకు పెద్దపీట వేస్తున్నాము అన్నారు.అది ఓర్వలేకనే ఈ పస లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు.బిజెపి, బిఆర్ఎస్ మిత్ర బంధం ,కేటీఆర్ ప్రతీసారి ఢిల్లీ వెళ్ళినప్పుడు జరిపే చీకటి మంతనాలు మొన్న పక్క రాష్ట్రం ఎంపీ సీఎం రమేష్ మాటలతో బట్టబయలైంది తెలంగాణ ప్రజలు ఎప్పటికీ బీజేపీ, బీఆర్ఎస్ లను నమ్మే పరిస్థితుల్లో లేరు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్తాబాద్ మండల ప్రజలు, వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనత పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకులు శివకుమార్**



**కొత్తగూడెం ఆర్ సి జూలై 31 (తెలంగాణ పత్రిక )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలోని పట్టణ ప్రధాన కార్యదర్శులు గుంపుల మహేష్, కృష్ణారెడ్డి,పట్టణ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు ముఖ్యంగా ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడికి కొత్తగూడెం సింగరేణి ప్రభావితం ప్రాంతం అయినప్పటికీ ఇక్కడ యువతకి కేవలం సింగరేణిలో ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ సంబంధించిన ఉద్యోగ నియామ కాలే జరుగుతున్నావని ఈ ప్రాంతం ముఖ్యంగా గిరిజన ప్రాంతమైనప్పటికీ శాశ్వత ప్రాతిపదికన భారీ పరిశ్రమలు ఏర్పడడానికి అవకాశం ఉన్న సహజ వనరులు ఎక్కువగా ఉన్నప్పటికీ వాటిని ఉపయోగించుకోవడంలో గత ప్రభుత్వాలు విఫలయం అయ్యాయని కేంద్ర ప్రభుత్వం నుండిఉద్యోగ నియామ శాస్త్రీయ పరిశోధనలు చేసి ఈ ప్రాంతంలో భారీ పరిశ్రమలు నెలకొ ల్పాలని తద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా కొత్తగూడెం పట్టణ యువ నాయకుడు అధ్యక్షులు ఘనంగా సన్మానించారు కొత్తగూడెం ప్రాంత భూమి పుత్రులకు ఇవ్వాల్సిన అవశ్యకతను గురించి వివరించారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సానుకూలంగా స్పందించి త్వరలోనే సింగరేణి మరియు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి ఇక్కడి యువత కు అవకాశాలను కల్పిం చే విధంగా భారతీయ జనతా పార్టీ ఒత్తిడి తెస్తుందని అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ నాయకులు



**దేవరుప్పుల, జూలై 31 (తెలంగాణ పత్రిక):** మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి. ఉపేంద్ర, బాలరాజు కూతురు అర్చన కడవెండి గ్రామానికి చెందిన యాదమ్మ, పరుశరాములు కుమారుడు సందీప్ యాదవ్ వివాహం దేవరుప్పుల భార్గవి గార్డెన్స్ లో జరుగగా ఈ వివాహ వేడుక కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా. సుందర్ రాం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత.రవి, అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు మాజీ సర్పంచ్ ఇదునూరి. రమానరసింహా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తోట కూరి.దశరథ మాజీ ఎంపిటిసి తోటకూరి రేణుక కిష్టయ్య, సీనియర్ నాయకులు కారుపోతుల.భిక్షపతి, తీగల సత్తయ్య, శీల.తిరుమలేష్ యాదవ్, వంగ.అర్జున్, రామచంద్రు, కొండయ్య, చింత పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రంథాలయ చైర్మన్ ని కలిసి ఘనంగా సన్మానించిన

**భద్రాద్రి జిల్లా యాదవ సంఘం నాయకులు. మాగం సురేష్ యాదవ్**



**కొత్తగూడెం ఆర్ సి జూలై 31 (తెలంగాణ పత్రిక )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. చుంచుపల్లి మండల కేంద్రంలో. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ. నూతన చైర్మన్ ని ఘనంగా సన్మానించిన. బీసీ యువజన నాయకులు. యాదవ సంఘం ముద్దుబిడ్డ. కొత్తగూడెం నియోజకవర్గం లో ఏ సమస్య వచ్చినా. నేనున్నాను అనే భరోసా ఇచ్చిన నాయకుడు. మన మాగం సురేష్ యాదవ్. కాంగ్రెస్ పార్టీలో. మొక్కవోని దీక్షతో. డైనమిక్ లీడర్ రేణుక చౌదరి నాయకత్వంలో. ఆలు పెరిగిన పోరాటం చేసి. ప్రజా ప్రభుత్వ. అధికారులకు వచ్చాక. ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని. జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి ఇచ్చి. బీసీలకు. పెద్దపీఠ వేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి. హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ. ఫస్ట్ రెడ్డి వీరబాబు కి సెలవుతో సత్కరించిన. నాయకులు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు. బీసీ సంఘం నాయకులు మాకు నరేష్ యాదవ్. చేత కొండ యోజన నాయకులు. దెయ్యాల సాయి యాదవ్. పాల్గొని సన్మానించినారు.

# కాంగ్రెస్ నాయకులు మేదరమెట్ల భౌతిక కాయానికి కాంగ్రెస్ జెండా కప్పి నివాళులర్పించిన

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల,కాంగ్రెస్ శ్రేణులు**



**కొత్తగూడెం ఆర్ సి జూలై 31 (తెలంగాణ పత్రిక )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని సీతారాం పట్నం గ్రామం నందు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రైతు నాయకులు, రిటైర్డ్ కేటీపీస్,ఏడిఈ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి,సీతారాంపట్నంలోని ఆయన నివాసంలో ఉంచిన భౌతిక కాయానికి,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, తో పాటు కాంగ్రెస్ నాయకులు,మూడు రంగుల జెండాను, కప్పి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఆళ్ల మురళి, జాలే జానకి రెడ్డి, శ్రీనివాస రెడ్డి,లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణారావు, బాలు నాయక్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, నల్లమల సత్యం, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, బండి నాగరాజు, అలెక్స్, సకినాల రాము తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాల పంపిణి



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** మున్సిపల్ కార్మికుల సేవలు ప్రతి పట్టణం, నగరాల అభివృద్ధిలో అత్యంత కీలకమైనవిగా నిలుస్తాయని జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి బీజేపీ కార్పొరేటర్ కార్యాలయం లో జిహెచ్ఎంసి అందిస్తున్న వ్యక్తిగత రక్షణ పరికరాలను(పీపీఈ కిట్లను) కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల డివిజన్ పరిధి లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు వ్యక్తిగత పరికరాలను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల కృషి వల్లే డివిజన్లు పరిశుభ్రంగా ఉన్నాయన్నారు. పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం శ్రమిస్తారన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి, ఏ ఎమ్ హెచ్ ఓ కవిత, డివిజన్ కి సంబందించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు పారిశుద్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.